22-11Pg1exHMNWJQE.qxd:22-11Pg1exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1



మిస్ యూనివర్స్-2025 2లో

## మెక్సికో సుందరి ఫాతిమా బోష్

WWW.VAARTHA.COM epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
22-11-2025 శనివారం
సంపుటి: 31 సంచిక: 291
పేజీలు: 16 వెల: 6.50
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem




# మూడేళ్లలో 17లక్షల ఇళ్లు

### మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు

### వచ్చే ఉగాదికి 5లక్షల మందికి ఇళ్లు అందజేత

### లబ్ధిదారుల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

### టిడ్కో, గృహనిర్మాణ సమీక్షలో సిఎం చంద్రబాబు



శుక్రవారం టిడ్కో, గృహనిర్మాణశాఖపై అధికారులు, మంత్రి పార్థసారథితో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:** అందరకి ఇళ్లు (హౌసింగ్ ఫర్ ఆల్) అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చా మని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ హామీని నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 3 లక్ష లకుపైగా ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వ హిం చామన్నారు. ఇది ఇక్కడితో ఆగకూడదు, మరింత వేగంగా వెళ్లాలి.ఇప్పటినుంచే లక్ష్యాలు పెట్టుకుని హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని 2029 జనవరి నాటికి పూర్తి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారుగా 20 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాఅన్నారు. అందులో ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తై గృహప్రవేశాలు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో మూడేళ్లల్లో 17లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుక ఇప్పటికే 3 లక్ష లకుపైగా ఇళ్లను పూర్తి చేసి. సామూహిక గృహప్రవేశాలు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రానున్న మూడేళ్లలోనూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. రానున్న మూడేళ్ల కాలంలో 17 లక్షలకుపైగా ఇళ్లను నిర్మించేలా కార్యాచరణ చేపట్టాలని టిడ్కో, గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి లక్ష్యా నికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశాలు >>2

## సిఐ శంకరయ్య డిస్మిస్

### పోలీసు సర్వీసు నుంచి తొలగింపు

### వివేకా హత్యకేసులో శంకరయ్యపై ఆరోపణలు

**కర్నూలు, నవంబరు 21, ప్రభాతవార్త :** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు వి.ఆర్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐ జె.శంకర య్యను పోలీస్‌శాఖ సేవల నుంచి డిస్మిస్ చేస్తూ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం విడు దల చేసిన ప్రకటనలో జిల్లా ఎస్పీ ఈ చర్య ను అధికారికంగా ప్రకటించారు. పులివెం దుల పట్టణంలో వైయస్ వివేకా నంద రెడ్డి హత్య సమయంలో >>2



శుక్రవారం పోలవరం పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

## 'పోలవరం'ను పరిశీలించిన కేంద్ర బృందం

**పోలవరం, నవంబరు 21, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్ట్ ను శుక్రవారం కేంద్ర జల సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర జల సంఘం డిజైన్లు, పరిశోధన విభాగం ఎక్స ఫిషియో సభ్యుడు ఆదిత్య శర్మ, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్ ఎస్ఎస్ భక్షి లతో పాటు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం. రఘురాం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్ట్‌లో జరుగుతున్న పనులను వారు ఆసాంతం పరిశీలించారు. వారికి జలవనరుల శాఖ ఈ ఎన్ సి కె నరసింహామూర్తి, పోలవరం ఎస్ఈ కె రామచంద్రరావు, క్వాలిటీ కంట్రోల్ విభాగం సిఈ కె శేషుబాబు, డీఈలు కె బాలకృష్ణ, డి.శ్రీనివాస్, ప్రేంచంద్, ఎం ఈ ఐఎల్ జిఎం ఏ గంగాధర్, డిజీఎం మురళి తదితరులు పనులు జరుగుతున్న తీరును చూపించటంతోపాటు వివరాలు >>2

## వచ్చే విద్యాసంవత్సరం నుంచి 'కలలకు రెక్కలు'



### కళాశాలల్లో ఆత్మహత్యల నివారణకు ఐదుగురు సభ్యులతో కమిటీ

### అనుమతిలేని ప్రైవేటు జూ.కాలేజీలపై చర్యలు

### స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమీక్షలో మంత్రి లోకేష్

**అమరావతి, నవంబరు 21 ప్రభాతవార్త:** వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినులకు కలలకు రెక్కలు పథకాన్ని అమలుచేసేందుకు విధివిధానాలను సిద్ధం చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో కళాశాల విద్య, ఇంటర్మీడియట్, పాఠశాల విద్యాశాఖ, స్కిల్ డెవలప్ మెంట్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ శుక్రవారం 3గంటలకు పైగాసుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ స్వదేశంతోపాటు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలన్న ఆసక్తిగల విద్యార్థినులకు >>2



## నేడు పుట్టపర్తికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి



### రెండురోజులు అక్కడే సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**పుట్టపర్తి, నవంబరు 21, ప్రభాతవార్త:** భగవాన్ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలలో భాగంగా శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్ర పతి రాధాకృష్ణ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యశాఖ, ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి నారాలోకేష్‌లు పుట్టపర్తి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.అధికారులు అందించిన మేరకు వారి పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం 09:45 గంటలకు పుట్టపర్తి శ్రీసత్యసాయి విమానా శ్రయంకు చేరుకోనున్నారు. ఆయన ఉదయం 10:30 నుండి 10:40 గంటలకు విమానాశ్రయంలోనే వేచిఉండి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతంపలకి అటు పిమ్మట ఉదయం 11:00 గంటలకు శ్రీసత్యసాయి ప్రశాంతినిలయం చేరుకొని భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని ప్రత్యేకంగా దర్శించుకోని శతజయంతి ఉత్స వాల్లో పాల్గొంటారు. అనంతరం 12:10 గంటలకు రాష్ట్రపతితో కలసి సత్యసాయి విమానాశ్రయం చేరుకొని రాష్ట్రపతికి వీడ్కోలు పలకడం జరుగుతుందన్నారు. అనంతరం 12:30గంటల నుండి మధ్యాహ్నం 03:30గంటల వరకు విశ్రాంతి తీసుకొని 03:40 గంటలకు భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణకు స్వాగతంపలికి ప్రశాంతి నిలయంలో జరగనున్న >>2





బెట్టింగ్ నిర్వాహకుల నుంచి ప్రొద్దుటూరు పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ ఫోన్లు

# పరారీలో వున్న ఇద్దరు ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్ట్

## రూ. 10.56 కోట్ల నగదు, 3సెల్ ఫోన్‌లు, బ్యాగ్ స్వాధీనం

## బెంగళూరులో శిబి హాస్టల్ నడుపుతూ బెట్టింగ్‌కు పాల్పడుతున్న వైనం

**కడప, నంబరు 21 ప్రభాతవార్త:** పొద్దుటూరు పట్టణం యందు క్రికెట్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాల గురించి డిఎస్‌పి భావన ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమములో భాగంగా బెంగుళూరు కేంద్రముగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తు, ఆన్లైన్ ట్రేడింగ్ కొరకు తమకు కరెంట్ అకౌంట్లు కావాలని తెలిసిన వారిని నమ్మించి, వారి ద్వారా వివిధ బ్యాంక్ లలో కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించి, వారి బ్యాంకు ఎకౌంటు బుక్స్ తీసుకొని తద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ వుండి 5112025 వ తేదీన అరెస్ట్ కాబడిన ముఠాలోని 6 మంది సభ్యులు ఇచ్చిన నేర ఒప్పుదల మేరకు ముఠాలో కీలక సభ్యులైన ప్రొద్దుటూర్ మండలం లింగాపురం గ్రామానికి చెందిన ధనికల వీర శంకరయ్య వీర శంకర్ మరియు కాసినాయన మండలానికి చెందిన ప్రస్తుతం బెంగలూరు నందు ఉన్న అర్ల చంద్ర యాదవ్ అను వారిపై నిఘా ఉంచడమైనది. సదరు నిఘాలో భాగంగా ఈ రోజు అనగా 21.05.2025 వ తేదీ ముఠాలో కీలక సభ్యులైన ధనికల వీర శంకరయ్య వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ లను గీ. సదాశివయ్య, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ప్రొద్దుటూర్ II town U/G PS ప్రొద్దుటూరు టౌన్ నందు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఆర్జించిన రూ. 10,56,00000 నగదు, 3 సెల్ ఫోన్ లు, 1 Bag స్వాధీనం చేసుకోవడమైనది. విచారణలో బెంగుళూరునందు శిబి నడుపుతున్నధనికల వీర శంకరయ్య వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ లు అను వెబ్ సీట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ, సదరు వెబ్ సైట్ ద్వారా బెట్టింగ్ లావా దేవీలకొరకు బ్యాంక్ అకౌంట్లు అవసరం అయినందున తాము నిర్వహిస్తున్న అక్రమ బెట్టింగ్ వ్యవహారాన్ని ఈ కేసు నందు ఇంతకు ముందు అరెస్ట్ కాబడిన తమ అనుచరుల ద్వారా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించుకొని వారికి కమిషన్లు ఇస్తూ వారి ద్వారా విస్తృతముగా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తేలినది.ప్రస్తుతానికి బ్యాంకుల ద్వారా తెలిసిన సమాచారం మేరకు పై బెట్టింగ్ కు సంబంధించిన అనుమానాస్పద లావా దేవిలు జరిపిన అన్నీ అకౌంట్లను ఫ్రీజ్ చేయమని ఆయా బ్యాంకులను కోరడమైనది.పై క్రికెట్ బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలను గుర్తించి వారిని పట్టుకొని చట్టం ముందు నిలబెట్టుటలో ప్రతిభ కనపర్చిన గీ. సదాశివయ్య, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ప్రొద్దుటూర్ II టౌన్ గీ/బి శిలీ మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించి వారికి తగు రివార్డుల కొరకు సిఫార్సు చేయడం జరుగుతుంది.

**అరెస్టయిన వారి వివరాలు**

1. ధనికల వీర శంకరయ్య వీర శంకర్, లింగాపురం గ్రామం, ప్రొద్దుటూరు మండలం
2. అర్ల చంద్ర యాదవ్, నాయునిపల్లి గ్రామం, కాశీనాయన మండలం, శ్రీశ్రీ కడప జిల్లా, ప్రస్తుతం మున్నేకోలాల్, మార్తహళ్ళి, బెంగళూరు సిటీ, కర్ణాటక రాష్ట్రం.

## బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర నీటిలో

# ఒక్క టీఎంసీ కోల్పోయే పరిస్థితి తలెత్తకూడదు: మాజీ సీఎం జగన్

## అలా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి: సిఎం చంద్రబాబుకు జగన్ లేఖ

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** బచావత్ ట్రిబ్యునల్ ఏపీకి కేటాయించిన 512 టీఎంసీల నికర నీటిలో ఒక్క టీఎంసీ కోల్పోయే పరిస్థితి తలెత్తకూడదని మాజీ సీఎం.వైసీపీ నేత జగన్ వ్యాఖ్యానించారు. అలా జరిగితే టీడీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వైఎస్ జగన్ లేఖ రాశారు. కృష్ణా నదీజలాల పంపిణీపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. కృష్ణా నదీజలాల వివాదంపై ఏర్పాటైన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు ఏపీ ప్రజల హక్కులను కాపాడేలా ప్రభుత్వం వాదనలు వినిపించాలని కోరారు. కృష్ణా నదీజలాలకు సంబంధించి ఏపీ హక్కులను కాపాడటంలో టీడీపీ ఎప్పుడూ నిజాయతీగా వ్యవహరించలేదని వైఎస్ జగన్ విమర్శించారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వచ్చే విచారణలలో రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడేలా వాదనలు వినిపించాలని ఏపీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తెలంగాణ రాష్ట్రం తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల తరుఫున బలమైన వాదనలు వినిపించాల్సిన అవసరం ఉందని వైఎస్ జగన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థనను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అంగీకరిస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు తన తుది వాదనలను సమర్పించి, ఈ అన్యాయాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. మరోవైపు రాయలసీమ ప్రాజెక్టుల పట్ల టీడీపీ నిరక్ష య్ వైఖరి అనుసరిస్తోందని వైఎస్ జగన్ ఆరోపించారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు 1996లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మొదలయ్యాయని వైఎస్ జగన్ ఆరోపించారు. ఆ సమయంలో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నారని వైఎస్ జగన్ గుర్తు చేశారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపక్షపార్టీలు ఆందోళనలు చేసినా చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. అప్పటి టీడీపీ ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిజాయితీ లేకుండా వ్యవహరించడంతో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచడానికి కర్ణాటకకు అనుమతి ఇచ్చిందని వైఎస్ జగన్ ఆరోపించారు. అలాగే 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదీ మరోవైపు బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ప్రస్తుతం ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల నీరు కేటాయిస్తున్నారు. అయితే కృష్ణా నదీ పరివాహక ప్రాంతం తెలంగాణలో 70 శాతం ఉంటే, ఏపీలో 30 శాతం మాత్రమే ఉందని.. దాని ఆధారంగా నదీజలాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది. అయితే ఇప్పుడు ఉన్న నిష్పత్తినే కొనసాగించాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది.

# నేడు పుట్టపర్తికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి


>> భగవాన్ సత్యసాయి బాబా యూనివర్శిటీ 44వ స్నాతకోత్సవంలో పాల్గొంటున్నట్లు తెలియజేశారు. అనంతరం రాత్రికి ప్రశాంతి నిలయంలో విశ్రాంతి తీసుకొని ఆదివారం ఉదయం 09:00గంటలకు శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే భగవాన్ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవ వేడుకలలో పాల్గొంటారని, ఉత్సవాల అనంతరం ఉదయం 11:20 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని 11:30 గంటలకు తిరుగు ప్రయాణం కానున్నట్లు తెలియజేశారు. అంతకు మునుపు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల శాఖ మంత్రి నారాలోకేష్ శనివారం ఉదయం 08:15 గంటలకు ప్రత్యేక విమానంలో శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకోనున్నారు. ఆయన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ముఖ్యమంత్రులతో కలసి పై కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. నారా లోకేష్ 22వ తేదీ సాయంత్రం 06:20 గంటలకు కప్పల బండ వద్ద ఉన్న ఎపిఐఐసి లేఔట్ నందు బస చేయనున్నట్లు తెలియజేశారు.అనంరతం 23వ తేదిన ఉదయం 9:00 గంటలకు హిల్‌వ్యూ స్టేడియంలో జరిగే భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకల్లో పాల్గొంటారన్నారు.అనంతరం 11:40 గంటలకు పాలసముద్రం వద్దగల నాసిన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరిగే కార్యక్రమంలో 12:30 గంటల వరకు పాల్గొంటారని, అటు పిమ్మట అక్కడి నుండి బయలుదేరి 1:10 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని 1:50 గంటలకు ప్రత్యేకవిమానంలో తిరుగు ప్రయాణం కానున్నట్లు అధికారులు తెలియజేశారు.

# 'పోలవరం'ను పరిశీలించిన కేంద్ర బృందం

>> అందించారు.పోలవరం ప్రాజెక్ట్‌వ్యూ పాయింట్ నుంచి మొత్తం పనుల వివరాలను కేంద్ర బృందానికి జలవనరుల శాఖ, కాంట్రాక్టు సంస్థ ఎంఈ ఐ ఎల్ ప్రతినిధులు వివరించారు. ఆ తరువాత వారు మోడల్ డ్యామ్ పరిశీలించారు. అక్కడ ప్రతి విభాగం గురించి అధికారులుతెలిపారు.స్పిల్‌వే చేరుకున్న కేంద్ర బృందం మొత్తం పరిశీలించింది. స్పిల్ వే, గేట్లు, గేట్లను ఆపరేట్ చేసే సిలిండర్లు, పవర్ ప్యాక్స్ మొదలైన వాటి పనితీరు గురించి వారు తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అప్ స్ట్రీమ్ కాఫర్ డాం, గ్యాప్1, డయాఫ్రమ్‌వాల్, జల విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించారు.ప్రతి ఒక్క దగ్గర అధికా రులను అడిగి పనులవివరాలు తెలుసుకున్నారు.

# మిస్ యూనివర్స్-2025 మెక్సికో సుందరి ఫాతిమా బోష్

**న్యూమెక్సికోసిటీ, నవంబరు 21:** మిస్ యూనివర్స్ 2025 పోటీల్లో మెక్సికోకు చెందిన ఫాతిమా బోష్ విశ్వసుందరి కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. థాయ్‌లాండ్‌లో అట్టహాసంగా జరిగిన 74వ మిస్ యూనివర్స్ ఫైనల్స్‌లో ఆమె విజేతగా నిలిచారు. గతేడాది విశ్వసుందరి, డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా క్జార్ థెల్విగ్.. ఫాతిమాకు కిరీటాన్ని అలంకరించారు. పోటీల ఆరంభం నుంచే ఫేవరెట్‌గా ఉన్న ఫాతిమా తన అందం, ప్రతిభతో న్యాయనిర్ణేతలను మెప్పించారు. 25 ఏళ్ల ఫాతిమా బోష్‌కు స్వదేశంలో, అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది. ఈ ఏడాది సెప్టెంబరులో ఆమె మిస్ యూనివర్స్ మెక్సికో 2025గా ఎంపికై, విశ్వవేదికపై తన దేశానికి ప్రాతినిధ్యం వహించారు. అయితే, ఈ పోటీలకు ముందు జరిగిన ఒక సంఘటన ఆమెను వార్తల్లో నిలిపింది.


శుక్రవారం రాష్ట్రపతి ముర్ముకు తిరుమల ప్రసాదాన్ని అందజేస్తున్న అర్చకులు

# ప్రోటోకాల్ పక్కనపెట్టి..కారుదిగి భక్తులకు చాక్లెట్లు పంపిణీ

## తిరుమలలో రాష్ట్రపతి ముర్మ్ముకు ప్రశంసలు

**తిరుమల,నవంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆమె భారతదేశ ప్రథమపౌరురాలు. పూర్తిస్థాయి భద్రత నడుమ తిరుమల పర్యటన సాగినా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం కారులో ప్రోటోకాల్‌నడుమ ప్రయాణించింది. ఆలయం వెలుపల కొంత ముందుకు వచ్చిన రాష్ట్రపతి కాన్వాయ్‌లోని కారు రాంభగీచా బస్టాండ్ వైపు కదులుతున్న సమయంలో కారు ఆపించి వెంటనే ఆమె క్రిందకు దిగారు. వెనుక ఉన్న భద్రత సిబ్బంది పరుగులు తీసుకుంటూ ఏం జరిగిందో అర్థంకాక నడవడంతో భక్తులు నిలిచి ఉండటాన్ని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గమనించారు. వెంటనే కారు దిగి భక్తుల వద్దకు నడచుకుంటూ వెళ్ళారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరచాలనం చేశారు. ఆ తరువాత చాక్లెట్లు పంచారు. రాష్ట్రపతి స్వయంగా కారుదిగి భక్తులతో మాట్లాడటంపై ప్రశంసలు అందుకున్నారు.

# 1నుంచి శీతాకాల పార్లమెంటు

## 19 దాకా సమావేశాలు



**న్యూఢిల్లీ, నవంబరు 21:** డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలు సజావుగా జరిగేలా ఏకాభిప్రాయం సాధించడానికి, సజావుగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం నవంబరు 30న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంట్ సెంట్రల్ హాలులో నవంబరు 30న ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల పార్లమెంటరీ పార్టీ నేతలను ఆహ్వానిస్తూ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు లేఖలు రాశారు. శీతాకాల సమావేశాలకు ముందు అన్ని వైపుల నుండి ఆందోళనలను పరిష్కరించడానికి, సహకారం కోరడానికి ఈ సమావేశాన్ని అవకాశంగా ఉపయోగించుకోవాలని మోడీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1 నుండి 19 వరకు జరగనున్నాయి. అంటే 15 రోజులపాటు సమావేశాలు కొనసాగనున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గతంలో కంటే ఈసారి చాలా తక్కువ రోజులుంటాయి. 'నిర్మాణాత్మక, అర్థవంతమైన సమావేశాల కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోందని, అటువంటి సమావేశం మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబిస్తుంది' అని కేంద్ర మంత్రి రిజిజు అభిప్రాయపడ్డారు. అయితే, ప్రభుత్వ తీరును ముఖ్యంగా శీతాకాల సమావేశాల షెడ్యూల్, వ్యవధిని కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ తప్పుపట్టారు. 15రోజులు మాత్రమే సభ నిర్వహించడమేంటి? ప్రజా సమస్యలపై చర్చలకు అవకాశం ఉంటుందా? బిల్లులు ఆమోదించాల్సిన అవసరం లేదా? అంటూ జైరాం రమేష్ ట్వీట్ చేశారు.

# సిఎస్ విజయానంద్ సర్వీసు పొడిగింపు

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎస్ విజయానంద్ సర్వీసు 3 నెలల పాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరుతో ముగియనున్న సీఎస్ విజయానంద్ సర్వీసు. 2026 ఫిబ్రవరివరకు సీఎస్‌గా కొనసాగనున్న విజయానంద్. అనంతరం స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పించనున్న సీఎం చంద్రబాబు. 2026మే నెలతో ముగియనున్న సాయిప్రసాద్ పదవీకాలం.ఆ తర్వాత కూడా సీఎస్‌గా సాయిప్రసాద్‌ను కొనసాగించనున్న ప్రభుత్వం. ఇరువురు అధికారులకు ప్రభుత్వ పెద్దల నుంచి అందిన సమాచారం.

# కుప్పకూలిన తేజస్: దుబాయ్ ఎయిర్‌షోలో ప్రమాదం, పైలట్ మృతి

**దుబాయి, నవంబరు 21:** దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా విమానం ఒక్కసారిగా కూలి పోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తునమంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళన వాతావరణం నెలకొంది. ఈ ప్రమాదంలో పైలట్ మృతిచెందినట్లు అధికారులు ధృవీకరిం చారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈయుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్‌లిమిటెడ్ తయారు చేసింది. ఎయిర్ షోలో విన్యాసాలు చేస్తున్న సమయంలో తేజస్ ఫ్లైట్ ఒక్కసారిగా కుప్పకూలడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో విమానాశ్రయం అంతటా దట్టమైన పొగలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందినట్టు భారత వాయుసేన ధృవీకరించింది.

## వారం - వర్జ్యం

22-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
విదియ సా.5.10
జ్యేష్ఠ సా.4.45, అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ.6.22-8.08
దు.ఉ.6.16-7.49
శుభసమయం: ఉ.5.30-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు ఆలస్యంగా పూర్తి చేస్తారు. నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. వాహన సౌఖ్యం కలదు.

**వృషభం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. సన్నిహితుల ప్రోత్సాహం ఆశించిన స్థాయిలో లభించదు.

**మిథునం:** ప్రత్యర్థుల విషయంలో జాగ్రత్తతో మెలగడం చెప్పదగిన విషయం. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** ఎద్దుమంటే తెద్దమనే వారి వలన ఇబ్బందులేర్పడతాయి. పరిస్థితులుల అనుకూలంగా ఉన్నట్లుగా మీరు భావిస్తారు.

**సింహం:** శత్రువర్గాన్ని ఓ కంట కనిపెట్టి ఉంటారు. వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే ఏ చిన్నపాటి అంశాన్ని కూడా నిర్లక్ష్యం చేయరు.

**కన్య :** చర్చలు, మంతనాలు, కుటుంబ వ్యవహారాలతో క్షణం తీరక లేకుండా కాలం సమానంగా పరుగులు పెడతారు.

**తుల :** మనస్సు విశ్రాంతి కోరుకున్నా ... పరిస్థితుల సహకరించవు. కొత్త విషయాలు తెలుసుకుంటారు. వాహన సౌలభ్యం ఉంది.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు. మీ ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. ధనలాభం వుంటుంది.

**ధనుస్సు:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు. గృహ నిర్మాణాలు చేపడతారు. వృత్తి వ్యాపారాలలో అనుకూలంగా వుంటుంది.

**కుంభం:** నూతన విద్యావకాశాలు లాభిస్తాయి. ఖర్చులు అధికంగా ఉంటాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం. వస్త్రలాభం కలుగుతుంది.

**మీనం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలను అందుకుంటారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్

# సిఐ శంకరయ్య డిస్మిస్

>> శంకరయ్య అక్కడ ఇన్‌స్పెక్టర్ గా పని చేశారు. అప్పటి వివాదాల్లో ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అదే క్రమంగా ఇటీవల చంద్రబాబు నాయుడుకు సైతం శంకరయ్య లీగల్ నోటీసులు పంపించి సంచలనం సృష్టించారు. ఈ విషయాల నేపథ్యంలో ఆయనను కర్నూలు జిల్లా వేకెన్సీ రిజర్వులో ఉంచారు. తాజాగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ విచారించి తీసుకున్న నిర్ణయాల మేరకు ఆయనపై చర్యలు తీసుకున్నారు. క్రమశిక్షణ పరమైన కారణాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు.

# మూడేళ్లలో 17లక్షల ఇళ్లు

>> చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టిడ్కో, గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇక మిగిలిన 17 లక్షల ఇళ్లు వచ్చే మూడేళ్లల్లో పూర్తవ్వాలి. ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం చేపట్టాలి. వచ్చే ఉగాది నాటికి 5లక్షల ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. హౌసింగ్ ఫర్ ఆల్ అనే కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి ఉద్యోగులు అందరూ బాధ్యతగా తీసుకోవాలి. త్వరలో టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులందరితోనూ సమీక్ష చేస్తాను అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్రజల తృప్తి చెందితేనే నాకు సంతృప్తి:** ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీ హౌసింగ్ ఫర్ ఆల్. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు. జాప్యం చేయకూడదు. ప్రస్తుతం గుర్తించిన లబ్దిదారులే కాకుండా ఇంకా అర్హులైన వారిని గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చేందుకు సర్వే చేస్తున్నాం. ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలి. అర్హులైన లబ్దిదారుల జాబితా సిద్ధం చేయాలి. ఇలా రూపొందించిన జాబితాను గ్రామాల వారీగా ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. గృహ నిర్మాణాల్లో భాగంగా ఎవరైనా స్థలం కావాలని అడిగితే స్థలంఇవ్వండి. అలాగే తమకు స్థలాలు ఉన్నాయని లబ్దిదారులు చెబితే వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి అప్డేట్ ఆన్ లైన్లో ఉండేలా చూడాలి. ఇకఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించే విధంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా చూడాలి.పీఎంఏవై 1.0హౌసింగ్ స్కీములోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీటీజీ వంటి సామాజిక వర్గాలకు అదనంగా చెల్లిపులు జరుపుతున్నాం. ఇప్పుడు ముస్లిం మైనార్టీలకూ అదనంగా రూ.50 వేలు చెల్లిస్తాం. దీని కోసం 18 వేల ముస్లిం మైనార్టీల లబ్దిదారులకు రూ.90 కోట్లు అవసరమవుతాయి. మనం ఆయా వర్గాలకు చేకూరుస్తోన్న అదనపు సాయాన్ని వారికి వివరించాలి" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**నరేగా తరహాలో..** గత ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగా 2014- 2019 మధ్య చేపట్టిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించిన కొందరు లబ్దిదారులకు బిల్లులు రాకుండా చేసింది. దీనివల్ల రూ.920కోట్ల మేర బిల్లులు పెండింగులో పడ్డాయి.ఈ బిల్లులను మళ్లీ రప్పించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపండి. ఆ బిల్లుల్ని గత ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకుందో వివరించండి. 2014-19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు సంబంధించిన బిల్లులను గత ప్రభుత్వం ఇదే తరహాలో ఆపేసింది.అయితే ఆ బిల్లులను మళ్లీ స్ట్రీమ్ లైనులో పెట్టి బిల్లుల వచ్చేలా చేశాం.అదే తరహాలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించి పెండింగుబిల్లులను రప్పించేలాకృషిచేయండి అని ముఖ్యమంత్రి అధికా రులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో 2014-19 మధ్య 8 లక్షల గృహాలు, 2019-24 మధ్య 5.80లక్షల ఇళ్లను నాటి ప్రభుత్వం నిర్మించినట్టు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వచ్చే విద్యాసంవత్సరం నుంచి 'కలలకు రెక్కలు'

>> కలలకు రెక్కలు పథకం కింద సాయం అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రానికి చెందిన 27,112 మంది విద్యార్థినులు విదేశాల్లో విద్యనభసిస్తున్నారని, స్వదేశంలో 88,196మంది ఉన్నత చదువులు చదువుతున్నట్లు అధికారులు చెప్పారు. విదేశీ విద్య పథకం ఏవిధంగా అమలు చేయాలన్న విషయంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై మంత్రి లోకేష్ ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణ మార్గాలను సూచించేందుకు శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమిస్తున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు రెసిడెన్షియల్ కళాశాలల్లో సౌకర్యాల మెరుగు, విద్యార్థులపై వత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనుమతులు లేకుండా నడిచే ప్రైవేటు కళాశాలలపై చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిచ్చి ఐఐటి, ఎన్ ఐటి వంటి ప్రతిష్టాత్మక సంస్థల సీట్లు సాధించేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో విదేశీ యూనివర్సిటీలు, ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు అనుమతించే విషయమై మంత్రి అధికారులతో చర్చించారు. ఇటీవల మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా వివిధ యూనివర్సిటీల ప్రతినిధులతో జరిపిన చర్చల పురోగతిపై సమీక్షి ంచారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలతో కొలాబరేషన్‌కు ఆస్ట్రేలియాకు చెందిన వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, జేమ్స్ కుక్ యూనివర్సిటీ, న్యూ క్యాజిల్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్నేషనల్ డిగ్రీలపై దృష్టి సారించాలని మంత్రి లోకేష్ సూచించారు. విశాఖలో ఎడ్యుసిటీ ఏర్పాటు, వరల్డ్ క్లాస్ ఏవియేషన్ యూనివర్సిటీ, అమెరికన్ రైడర్‌తరహాలో అంతర్జాతీయస్థాయి ఫ్లయింగ్ స్కూలు, ఎంఆర్ఓ, పైలట్ గ్రౌండ్ హ్యాండిల్, కస్టమర్ సర్వీసులను ఏర్పాటుపై దృష్టిసారిం చాలని, 50శాతం గ్లోబల్ వర్క్ ఫోర్స్ విశాఖనుంచే సిద్ధం కావాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు మనోభీష్టమని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 26 డిప్లొమో కోర్సుల కరిక్యులమ్ లో మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. గుజరాత్‌కు చెందిన నామ్ టెక్ సంస్థ రాష్ట్రంలో 3 హబ్స్ (విశాఖ పట్నం, అనంతపురం, చిత్తూరు) పరిధిలో 13 స్పోక్స్‌లను అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలను భారీ పరిశ్రమలతో అనుసంధానిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే సమీప ఐటిఐలతో బ్లూస్టార్, అమర్ రాజా, లారస్ ల్యాబ్, డిక్సన్, హెచ్ పిసిఎల్ లతో టై అప్ చేశామని అన్నారు. పిఎం కౌశల్ వికాస్ యోజన కింద 21, 540మందికి షార్ట్ టెర్మ్ ట్రైనింగ్ అందించడానికి కేంద్రం నుంచి అనుమతి లభించిందని తెలిపారు. రాష్ట్రంలోని డిగ్రీ, పిజి, యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో 485 ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేశామని అన్నారు. పాఠశాల విద్యపై మంత్రి లోకేష్ సమీక్షి స్తూ... విలు వలతో కూడిన విద్యపై ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుగారి సమక్షంలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈనెల 26వతేదీన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ (మాక్ అసెంబ్లీ)ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అన్నారు. ఆ సందర్భంగానే బాలల భారత రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరిస్తారని తెలిపారు. ఇందులో రాష్ట్రంలోని అన్ని నియోజ కవర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ స్కూల్ అసిస్టెంట్ టీచర్లను మార్చిలో సింగపూర్ పంపించి, అక్కడి బోధనా పద్ధతులపై అధ్యయనం చేయాలని కోరారు. ఆ తర్వాత వేసవిలో పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్ ల్యాండ్ పంపించాలని అన్నారు. దేశంలోనే తొలిసారిగా యు డైస్ తో ఎస్ఎస్ సి నామినల్ రోల్స్ ను విజయవంతంగా అనుసంధానించినట్లు చెప్పారు. నామినల్ రోల్స్ వివరాలు సరిగా ఉన్నాయో, లేదో మరోసారి పరిశీలించాలని సూచించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ ఎన్ బేస్ లైన్ సర్వే ఈనెల 24నుంచి డిసెంబర్ 7వరకు ఉంటుందని చెప్పారు. డిసెంబర్ 5న మెగా పిటిఎంను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారు. టెట్ కు సంబంధించి ఈనెల 23తో గడువు ముగుస్తుందని, ఇప్పటివరకు 1,94,014 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్షకు సంబంధించి కేసు పురోగతిపై ఆరాతీశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో ప్రమాణాల మెరుగుదల, ఫలితాల సాధనే తమ ఏకైక లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్త, ఇంటర్మీడిట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్‌మెంట్ సిఇఓ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హీరాగోల్డ్ నౌహీరా షేక్‌కు ఇడి షాక్

## ఆస్తుల వేలం ద్వారా వచ్చిన రూ.19 కోట్ల నగదు బాధితులకు అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్21:** హీరా గోల్డ్ నౌహీరా షేక్‌కు ఈడీ అధికారులు షాక్ ఇచ్చారు. ఆమెకు సంబంధించిన ఆస్తులను వేలం వేశారు అధికారులు. ఆస్తుల వేలం ద్వారా వచ్చిన రూ.19 కోట్ల పై చిలుకు నగదుని బాధితులకు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలోనే హీరా గోల్డ్ ఆస్తుల వేలం ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రకటించారు. అటాచ్ చేసిన ఆస్తులను అమ్మకానికి పెడుతున్నట్లు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా రూ.5,900 కోట్లు వసూలు చేసి నౌహీరా షేక్ బిచాన ఎత్తివేశారు. ఆమెపై దేశవ్యాప్తంగా 52కు పైగా కేసులు నమోదు చేశారు. ఈడీ వేలంలో నౌహీరా షేక్ ఆస్తి రూ.19.64 కోట్లను వేలంపాట ద్వారా వచ్చే మొత్తాన్ని మోసపోయిన బాధితులకు తిరిగి వినియోగించనున్నట్లు సమాచారం. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైదరాబాద్ జోనల్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. కాగా, నౌహీరా షేక్ కేసులో కీలక పురోగతి నమోదైంది. ఆమెకు సంబంధించిన ఒక స్థిరాస్తిని రూ.19.64 కోట్లకు విజయవంతంగా వేలం వేశారు ఈడీ అధికారులు. నవంబరు 21, 2025న ఆ ఆస్తి రిజిస్ట్రేషన్‌ను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పూర్తి చేశారు. ఈ ఆస్తిని ఇడి 16-08-2019న తాత్కాలిక అటాచ్‌మెంట్ ఆర్డర్ ద్వారా స్వాధీనం చేసు కుంది. నౌహీరా షేక్ రూ.5,978 కోట్ల మోసం చేసినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. నౌహీరా షేక్, ఇతరులపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళతో సహా పలు రాష్ట్రాల్లోని పోలీసు అధికారులు కేసులు నమోదు చేసి.. అనేక ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (శిలీలితి - 2002) కింద దర్యాప్తు చేపట్టింది.

పోలీసుల దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం.. నౌహీరా షేక్, ఇతరులు ప్రజలను ఓ పథకం ప్రకారం నమ్మించి రూ.5,978 కోట్లకు పైగా పెట్టుబడులు సేకరించారు. సంవత్సరానికి 36శాతం కంటే ఎక్కువ లాభం ఇస్తామని బాధితులకు హామీఇచ్చారు. కానీ బాధితులకు మూలధనంకూడా తిరిగి ఇవ్వకుండా భారీ మోసంచేశారు. రూ.428 కోట్ల విలువైన ఆస్తులు ఇప్పటికే అటాచ్ చేసింది. నిందితురాలు నౌహీరా షేక్‌ను పోలీసులు విచారిస్తున్నారు.

22-11Pg3exHMNWJQECT.qxd:22-11Pg3exHMNWJQECT.qxd 1/1/02 6:54 AM Page 1



## బాల్యవివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు

### పాఠశాల డైరెక్టరేట్ ఆదేశాలు

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** బాల్య వివాహాల నివారణకు క్షేత్రస్థాయి అధికారులకు పాఠశాల డైరెక్టరేట్ పలు సూచనలు జారీ చేసింది. బాల్య వివాహాలు నివారించడాన్ని చట్టబద్దమైన,కీలక భాధ్యతగా భావించాలని ఆదేశించింది. జిల్లా విద్యాధికారులు వెంటనే బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రచారం నిర్వహరించాలని పేర్కొంది. జిల్లా, మండల విద్యాధికారులు నిర్దేశిత సమయంలో కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. డీఈఓలు ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు,ఎంఈఓలు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని సూచించింది.

## రాష్ట్ర వైద్య సేవల నియామకం బోర్టుకు స్వయం ప్రతిపత్తి

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఏపీఎంఎస్ఆర్బ)కు ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి హోదా కల్పించింది.

రాష్ట్ర ప్రభుత్వ బిజినెస్ రూల్స్ 2028 రెండో షెడ్యూలును సవరిస్తూ అటానమస్ ఆర్గనేజేషన్ జాబితాలో ఏపీ వైద్యసేవల నియామక బోర్డును చేర్చింది.

దీంతో వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో ఏపీపీఎస్సీ పరిధిలో లేని రాష్ట్ర, జోనల్,జిల్లా స్థాయి పోస్టుల భర్తీని వేగవంతం చేసే వీలుంటుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.



సత్యసాయి ప్రపంచ సదస్సులో మాట్లాడుతున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్



మహాసమాధి వద్దపుష్పాంజలి ఘటిస్తున్న ఒడిశా గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు

## సత్యసాయి సందేశాన్ని నాతో తీసుకు వెళ్తున్నా : మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్

### నిస్వార్థసేవకు ప్రతి రూపం సత్యసాయి - ఒడిశా గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు

### ముగిసిన సత్యసాయి ప్రపంచ సదస్సు - హాజరైన 45 దేశాల ప్రతినిధులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా ప్రపంచానికి అందించిన శాశ్వత సందేశం "అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు (లవ్ ఆల్- సర్వ్ఆల్) ను తనతో తీసుకెళుతున్నానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వ్యాఖ్యానించారు. "వ్యక్తిని లయపరచడం - ప్రపంచ శాంతి కోసం మార్గాలు" అనే అంశంపై సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా ప్రశాంతినిలయంలో 11వ శ్రీసత్యసాయి ప్రపంచ సదస్సు రెండవ రోజైన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆధ్యాత్మిక స్ఫూర్తితో వైదిక మంత్రాలతో ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రెండు రోజుల ప్రపంచ సదస్సులో 45 దేశాల నుండి 2500 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ, తన కుటుంబం అనేక దశాబ్దాలుగా స్వామివారి భక్తులు అని, పుట్టపర్తిలో ప్రతి చోటా స్వామి ప్రేమ, దివ్యసాన్నిధ్యం వెలిసిపోతుందన్నారు. ఒడిశా గవర్నర్ డా. కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ, భగవాన్‌ను మానవతా దీప్తి, నిస్వార్థ సేవకు ప్రతిరూపం అని వర్ణించారు. బాబా త్రివిధ సేవా యజ్ఞాలు, శుద్ధజల ప్రాజెక్టులు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, విలువల ఆధారిత విద్యా వ్యవస్థ,ఇవన్నీ ప్రపంచానికి ఆదర్శ నమూనాన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకలుగా ప్రకటించడాన్ని ఆయన అభినందించారు. స్వామి బోధించిన ఏకత్వం, ప్రేమ, సేవనే మనం ఆచరించడం ఆయనకు అత్యుత్తమ నైవేద్యమన్నారు. మిస్ సరీతా అయ్యర్ మాట్లాడుతూ, దైవ మహిమను, దైవ కరుణను నిజంగా గుర్తించిన క్షణమే భక్తి పుడుతుందని ఆమె పేర్కొన్నారు. గజేంద్ర మోక్షం ప్రసంగంలోని అంతర్లీనార్థాన్ని వివరిస్తూ పూర్ణ సమర్పణ, నిర్మలమైన శరణాగతి ఉన్నచోట భగవంతుడు ఎలా వెంటనే ప్రత్యక్షమై రక్షిస్తాడో అద్భుతంగా వివరించారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ డాక్టర్ వీ. మోహన్ సందేశాలలో పుట్టపర్తి మాత్రమే భగవాన్ వారి యొక్క జన్మభూమి అని, వారు ఇక్కడి నుంచే అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల పుట్టపర్తి కర్మభూమి గా కూడా ఎప్పటికీ విలసిల్లుతుందని చెప్పారు. భగవాన్ వారు సూచించిన సేవా మార్గం లో ప్రతిఒక్కరూ ఈ సందర్భంగా పునరంకితం కావాలని, అదే ప్రతి ఒక్కరూ స్వామి వారికి ఇవ్వగలిగిన పుట్టినరోజు గిఫ్ట్ గా అభివర్ణించారు. శ్రీసత్యసాయి సేవా సంస్థల అఖిలభారత అధ్యక్షులు నిమిష్ పాండ్యా మాట్లాడుతూ, ప్రశాంతినిలయం కు రావడం వల్ల, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు ద్వారా సేవలో పాల్గొనడం వల్ల ప్రతిఒక్కరూ మార్పు చెంది తమ జీవితాల్ని ఉన్నతంగా తీర్చి దిద్దుకోవడానికి దోహద పడుతుందని తెలియచేశారు. మహారాష్ట్ర మాజీముఖ్యమంత్రి, రాజ్యసభసభ్యుడు అశోక్ చవాన్ మాట్లాడుతూ, తానూ ఎన్నో ఏళ్ళుగా తన పదవికి సంబంధం లేకుండా, కేవలం భక్తుడిగా మాత్రమే పుట్టపర్తిని సందర్శిస్తూ వచ్చానని తెలిపారు. ఒకసారి అకస్మాత్తుగా వచ్చిన సందర్శన తనలో మరింత వినమ్రతను, భక్తిని పెంచిందని భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు.


# రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు : సిఎం చంద్రబాబు

### ఫార్మర్‌యాప్‌తో రైతుకు చేరువగా సాంకేతికత

**విజయవాడ, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఆన్ లైన్ లో పాల్గొన్నారు, వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ నెల 24 నుంచి 29 తేదీ వరకూ అలాగే డిసెంబరు 3 తేదీన నిర్వహించనున్న రైతన్నా మీ కోసం కార్యక్రమంలో తానూ పాల్గొంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్ ఎస్ కే పరిధిలోని ప్రతీ రైతు ఇంటికీ ముఖ్యమంత్రి లేఖను అందించటంతో పాటు నిర్దేశించిన పంచ సూత్రాలను కూడా వివరించి చెప్పాలని సీఎం పేర్కొన్నారు.

వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ లో అత్యుత్తమ సాగు విధానాలు పాటించేలా చైతన్యం కలిగించాలని నిర్దేశించారు. నీటి భద్రత లో భాగంగా భూగర్భజలాలు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వల వివరాలతో పాటు సమర్థ నీటి నిర్వహణ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్ లో భాగంగా వాణిజ్య, అంతర ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి సేద్యం గురించి చెప్పాలన్నారు.

అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, శాటిలైట్ టెక్నాలజీ లాంటి అంశాలు ఉండాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో భాగంగా వాల్యూ అడిషన్, ఎఫ్ పీఓలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రొడెక్ట పర్ఫెక్షన్, ప్యాకింగ్ లాంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధరలు, పీఎం కిసాన్, ఇన్ పుట్ సబ్సీడీ, రైతు బజార్లు మార్కెటింగ్ వివరాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ తయారు చేసిన ఫార్మర్ యాప్ ను ప్రతీ రైతుకూ చేరువ చేయాలని సీఎం సూచించారు. యాప్ ద్వారా వ్యవసాయ భూమి, పంట సాగు వివరాలు, వాతావరణ సలహాలు, తెగుళ్లకు సంబంధించిన హెచ్చరికలు, మార్కెట్ ధరలు, భూసార పరీక్షలు,



మార్కెట్ ఇంటెలిజెన్స్ లాంటి వివరాలను అందించాలన్నారు. రియల్ టైమ్ లో సమాచారం అందితేనే రైతులకు ప్రయోజనం ఉంటుందని సీఎం అన్నారు. క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, అక్వా కల్చర్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో మంచి సేవలు అందిస్తున్నారని సీఎం కొనియాడారు. రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని రైతుల వద్దకు తీసుకెళ్లటంలో వారంతా ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు.

అరటి ధర పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అనంతపురం,

కడప, నంద్యాల జిల్లాల్లో 40 వేల హెక్టార్లలో అరటి సాగు అయ్యిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో ఉత్పత్తి గణనీయంగా పెరగటం, వర్షాల కారణంగా ఎగుమతి వెరైటీ దెబ్బతినటంతో ధరలు పడిపోయాయని తెలిపారు.

## ఆయేషా మీరా హత్య కేసుపై సిబిఐ కోర్టులో విచారణ

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** అయేషా మీరా కేసుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని కోరుతూ ఆమె తల్లిదండ్రులు సీబీఐ కోర్టులో దాఖలు పిటిషన్ చేసిన పై విచారణ జరిగింది.ఆయేషా మీరా తల్లిదండ్రులకు సీబిఐ ఆమె హత్యకు సంబంధించి సమర్పించిన నివేదికపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.అయితే సీబీఐ విచారణ నివేదిక తమకు ఇవ్వకుండా ఎలా అభ్యంతరాలు తెలిపుతామని అయేషా మీరా తల్లిదండ్రులు ప్రశ్నిస్తూ కోర్టులో పిటిషన్ వేసారు.అయితే ఇప్పటికే కేసుకు సంబంధించి అందించాల్సిన వివరాలు అందించామని సీబీఐ తరఫు న్యాయవాదులు.కోర్టుకు తెలిపారు.అయితే తమ విచారణ సమగ్ర వివరణ కావాలని అయేషా మీరా తల్లిదండ్రులు కోర్టును అభ్యర్థించారు. తదుపరి విచారణ డిసెంబర్ 19కి వాయిదా వేసినట్లు సీబీఐ కోర్టు వెల్లడించింది.

దాదాపు 19 ఏళ్ళ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం దుర్గా హాస్టల్ అయేషా మీరా హత్య,అత్యాచారం జరిగాయి.ఈ కేసులో నందిగామ అనాసాగరానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు,ప్రస్తుతం డ్రైవరుగాను, పాస్టరుగాను చేస్తున్న పిడదల సత్యంబాబును పోలీసులు నిందితునిగా గుర్తించారు. కోర్టు అతన్ని దోషిగా నిర్ధారించి యావజ్జీవ ఖైదును శిక్షగా విధించింది.

## రాష్ట్రంలో టెన్త్ పరీక్షల టైం టేబుల్ విడుదల

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టెన్త్ పరీక్షలను మార్చి 16నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో 10వ తరగతి పరీక్షల టైమ్ టేబుల్‌ను ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసింది. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరగనున్నాయి. 16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న గణితం, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘికశాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న ఓఎస్ఎస్‌సీ సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు నిర్వహించనున్నారు.టైంటెబుల్ విడుదలైన నేపథ్యంలో ఒక ప్రణాళికలో ఆయా పాఠ్యంశాలను అధ్యయనం చేస్తూ పరీక్షలుకు సిద్ధం కావాల్సి ఉంటుంది.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆశీస్సులందుకున్న రాష్ట్రపతి ముర్ము

### - ఆలయం వెలుపల ఆత్మీయంగా భక్తుల్ని పలకరింపు

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారంఉదయం దర్శించుకున్నారు. దేవదేవుని దివ్యాశీస్సులతో మనసు ఆనందదాయకమని అనుభూతి చెందారు. శుక్రవారం ఉదయం పద్మావతి విశ్రాంతి గృహం నుండి ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతి ముర్ము, కుటుంబ సభ్యులకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,



టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అర్చకులు మహాద్వారం వద్ద ఆలయ మర్యాదలతో ఇస్తికఫాలత్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన ఆమె ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్‌నాయుడు, ఇఒ సింఘాల్ శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు.2026 నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలండర్‌లు, డైరీలను బహుకరించారు. ఆలయంలోపల తదేకం ఆధ్యాత్మికతభావంతోనే గడిపారు. ఉదయం ఆలయంలోపలకు చేరుకునే ముందు గంటనుండి భక్తులను, ఆలయ పరిసరాల్లో ఎవరినీ అనుమతించలేదు,పూర్తిస్థాయి భద్రత నడుమ రాష్ట్రపతి పర్యటనసాగింది. అంతకుముందు తొలుత ఆలయసాంప్రధాయాన్ని పాటిస్తూ వరాహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెవెంట టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, జానకిదేవి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ ఉన్నారు.

## దేవేరి పద్మావతి లక్ష్మీకాసుల హారం ఊరేగింపు

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దేవేరి పద్మావతి అమ్మవారు వెలసిన తిరుచానూరులో జరుగుతున్న కార్తీక బ్రహ్మోత్సవాల్లో గజవాహనం,గరుడసేవరోజు అలంకరించేందుకు లక్ష్మీకాసుల హారాన్ని ఊరేగింపుగా తిరుమల నుండి పంపారు. శుక్రవారం ఉదయం ఈ లక్ష్మీకాసుల హారం శోభాయాత్ర తిరుమల



ఆలయం నుండి సాగింది. శ్రీవారి ఆభరణాలలో లక్ష్మీకాసుల హారం అత్యంత ప్రధానమైంది. ప్రతినెలా పౌర్ణమి గరుడసేవ సందర్భంగా ఈ హారాన్ని మయలప్పస్వామికి అలంకరిస్తారు. సాక్షాత్తు మూలవిరాట్టు శ్రీవేంకటేశ్వరస్వామి ధరించే ఈ హారాన్ని గజ,గరుడవాహనసేవల్లో పద్మావతిఅమ్మవారికి అలంకరించడం ఆనవాయితీ. అంతకుముందు ఉదయం ఆలయంలో స్వామివారి చెంత ఉంచి పూజలు నిర్వహించారు. స్వామివారి కాసులహారాన్ని అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తలపై పెట్టుకుని ఊరేగింపుగా తిరూచానూరుకు చేర్చారు. ఈకార్యక్రమంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ అర్చకులు పాల్గోన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధికి భద్రత, భరోసా ప్రభుత్వ లక్ష్యం

### -అమలుకు సిద్ధంగా 100 రోజుల ప్రణాళిక - కోస్టల్ రీజైలెన్స్ పథకం ద్వారా ఉప్పాడ తీర ప్రాంతంలో ప్రత్యేక రక్షణ చర్యలు : డిసిఎం పవన్

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకారుల జీవనోపాధికి భద్రత, భరోసా కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదర, సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ లో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మన మత్స్యకారుల సందర్శనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తీరాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల జీవనోపాధికి భద్రత,



భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. కాకినాడ జిల్లా మత్స్యకార సోదరులకు ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల ప్రణాళికను అమలు చేసేందుకు రోడ్ మ్యాప్ తుది దశకు చేరింది. తీర ప్రాంతంలో అంతరించిపోతున్న మత్స్య సంపదను పెంపొందించే చర్యలతోపాటు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల కల్పనపైనా దృష్టి సారించాం. విశాఖ సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, మత్స్య శాఖ సూచనల మేరకు రూపొందించిన ప్రత్యేక ప్రణాళికలను అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ కోస్టల్ రీజైలెన్స్ పథకం ద్వారా ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు రూ.2 కోట్లతో ప్రత్యేక చర్యలు చేపట్టబోతున్నాం. 100 రోజుల ప్రణాళిక అమలులో భాగంగా మత్స్య సంపద పెంపొందించడం, వేట నైపుణ్యాన్ని పెంచడం, ప్రత్యేక రీఫ్ ల ఏర్పాటు, ప్రత్యామ్నయ ఆదాయ వనరుల సృష్టి తదితర అంశాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించనున్నాం. మన మత్స్యకారులను తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు తీసుకువెళ్లి అక్కడ విజయవంతమైన కృత్రిమ రీఫ్ కల్చర్, కోస్టల్ టూరిజం యూనిట్ల సందర్శనకు ఏర్పాట్లు చేస్తున్నాం.

## కొత్త టీచర్లకు సెలవులు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మెగా డీఎస్సీ ద్వారా రిక్రూట్ అయిన కొత్త టీచర్లకు సెలవులను మంజూరు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 3న వీరు విధుల్లో చేరగా డిసెంబర్ వరకు వర్తించే ప్రపోర్షనేట్ సెలవులను వెల్లడించింది. నాలుగు సీఎల్స్( (క్యాజువల్ లీవ్), 1 ఓహెచ్ (ఆప్షనల్ హాలిడే), 2 ఎస్‌పీసీఎల్((స్పెషల్ క్యాజువల్ లీవ్), మహిళలు అదనంగా ఒక స్పెషల్ సీఎల్ వినియోగించుకోవచ్చని తెలిపింది. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది ఎంపికయ్యారు.వారంతా గత నెల నుంచి విధులకు హాజరవుతున్నారు.



వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

## ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టు దేశానికే ఓ దిక్సూచి

### -2026 ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి వచ్చేలా కార్యాచరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబర్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిన చేపడుతున్నా... పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షి ంచారు. ఈ సమీక్షలో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్శల్ హెల్త్ స్కీంపై అధికారులతో సమీక్షి ంచారు. పీపీపీ కింద తొలి విడతలో చేపట్టనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియ ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో భాగంగా నాలుగు దశలు దాటామని..వచ్చే నెలాఖరు నాటికి టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పీపీపీ విధానంలో చేపడుతున్న వైద్య కళాశాలల ద్వారా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందే ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని సీఎం అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు అంతిమంగా మొత్తం సమాజానికి ఈ మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 50 ఎకరాలు కేటాయించాం. ఈ 50 ఎకరాల్లో 25 ఎకరాలు మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలి. మిగిలిన 25 ఎకరాల్లో నర్సింగ్, పారామెడికల్, డెంటల్ లాంటి ఆయుర్వేద, వెల్ నెస్ సెంటర్, యోగా కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి ఇంటిగ్రేట్ చేయాలి. ఆస్పత్రుల్లో 70 శాతం మేర పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తున్నాం. అలాగే వైద్య సేవలు కూడా ఉచితంగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ మోడళ్లల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులు ఉన్నాయి.

## దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక మత్స్యకారులే : సిఎం చంద్రబాబు

### - ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:**ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు అన్ని కలిపి బ్లూ ఎకానమీలో దేశంలోనే ఏపీని ముందు నిలిపాయని గుర్తు చేశారు. రాష్ట్ర జీఎస్‌డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని, దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడించారు. వేట నిషేధ సమయంలో"మత్స్యకారుల సేవల్లో పథకం కింద 1 లక్ష 29 వేల 178 మందికి 20 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయంగా రూ.259 కోట్లు అందించామన్నారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించామని తెలిపారు. గంగపుత్రుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యకారులు-ఆక్వా ఫార్మర్లు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అన్నారు. మత్స్య ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతికత ప్రోత్సాహం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత, నీలి విప్లవం సాధించే మార్గం అంతర్జాతీయ పోటీకి ఆక్వా రంగాన్ని సిద్ధం చేసే ప్రణాళికలు వేస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు, ఆక్వా ఫార్మర్లకు ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆక్వారంగం బలోపేతానికి 1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఆక్వారంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామని మాట ఇస్తున్నానని అన్నారు. మత్స్యకారులకు ప్రపంచ మత్స్య కార దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోం దన్నారు. వేట నిషేధ సమయంలో భృతిని రూ.20 వేలకు పెంచామన్నారు. మత్స్య సంపద అగ్రపథాన నిలుపుతామన్నారు.


**100% నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాలను నిల్వచేయడానికి మరియు విక్రయించడానికి నోటీసు**

వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తేదీ 24 అక్టోబరు 2015న జారీచేసిన ఉత్తర్వు నం. 2900 (ఇ) మరియు ఆ తరువాత చేసిన సవరణ ప్రకారం, పారాదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్ (పిపిఎల్) ఈ క్రింద పేర్కొనబడిన 100% నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిల్వ మరియు విక్రయంని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించబోతోందనే విషయం ప్రజానీకానికి తెలియజేయడానికి మేము సంతోషిస్తున్నాము.

| | గ్రేడ్‌లు | 1 | 2 |
|---|---|---|---|
| | స్పెసిఫికేషన్/కంపోజిషన్ | ఎన్‌పికె 19:19:19 | ఎన్‌పికె 13:40:13 |
| 1 | బరువు పరంగా తేమ శాతం, గరిష్టంగా | 0.5 | 0.5 |
| 2 | బరువు పరంగా మొత్తం నత్రజని, కనీసం | 19.0 | 13.0 |
| 3 | బరువు పరంగా నీటిలో కరిగిపోయే భాస్వరం ($P_2O_5$గా), కనీసం | 19.0 | 40.0 |
| 4 | బరువు పరంగా నీటిలో కరిగిపోయే పొటాషియం ($K_2O$గా), కనీసం | 19.0 | 13.0 |
| 5 | పొడిదనం ఆధారంగా బరువు పరంగా సోడియం (Naclగా) శాతం, కనీసం | 0.5 | 0.5 |
| 6 | బరువు పరంగా నీటిలో కరిగిపోని పదార్థం, గరిష్టంగా | 0.5 | 0.5 |
| 7 | పొడిదనం ఆధారంగా బరువు పరంగా మొత్తం క్లోరైడ్ (Clగా), గరిష్టంగా | 1.5 | 1.5 |
| 8 | బరువు పరంగా లీడ్ (Pbగా) శాతం, గరిష్టంగా | 0.003 | 0.003 |
| 9 | బరువు పరంగా క్యాడ్మియం (Cdగా), గరిష్టంగా | 0.0025 | 0.0025 |
| 10 | బరువు పరంగా ఆర్సెనిక్ (Asగా) శాతం, గరిష్టంగా | 0.01 | 0.01 |

Paradeep Phosphates

పారాదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్ (పిపిఎల్)

రిజిస్టర్డు కార్యాలయం: 5వ అంతస్తు, బయన్ భవన్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మార్గ్, భువనేశ్వర్- 751 001, ఇండియా



మహిళాభక్తులకు గాజులు పంచుతున్న దృశ్యం

# దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్షధారణ

### - మహిళా భక్తులకు గాజుల పంపిణీ

ఇంద్రకీలాద్రి, నవంబరు 21 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో భవానీ దీక్షధారణలు శుక్రవారం ప్రారంభమైనాయి, ఇఒ వికె శీనా నాయక్ ఈ సందర్భంగా మాలధారణకు వచ్చిన భక్తులతో ముచ్చటించారు. ఈనెల 25 వరకు శ్రీభవానీ దీక్షలకు మాలధారణలు కొనసాగుతాయన్నారు. దుర్గమ్మవారి మహిళా భక్తులకు శుక్రవారం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ పాల్గొని గాజుల పంపిణీ ప్రారంభించారు. దుర్గమ్మ ఆలయంలో నలుగురు సెక్యూరిటీ సిబ్బంది వ్యక్తిగత విభేధాలతో ఆలయానికి చెడ్డపేరు తెస్తున్నారని వారిని విధుల నుండి తొలగించాలని ఇఒ ఆఫీసర్లకు ఆదేశాలిచ్చారు.

ఇఒ వికె శీనా నాయక్ శుక్రవారం ఘాట్‌రోడ్డు వద్ద ఆకస్మిక తనిఖీ చేశారు. వాహన నియంత్రణ, భక్తుల రద్దీని బట్టి నియంత్రించాలని ఆదేశాలిచ్చారు. ఓం టర్నింగ్ వద్ద వున్న విజయ కూల్‌డ్రింక్ షాప్, క్లోక్‌రూంలను వేరోచోటుకు తరలించాలని ఆదేశాలిచ్చారు. ద్విచక్రవాహనాల పార్కింగ్ క్రమబద్ధీకరణకు మార్కింగ్ చేయాలన్నారు. వివిఐపి ల కార్లు కోసం ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. ఓం టర్నింగ్ వద్ద విఐపిల ఫిల్టరింగ్‌కోసం కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేయాలని, 40 మంది భక్తులు కూర్చునేందుకు వీలుగా రిసెప్షన్ వద్ద ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



అధికారులకు ఆదేశాలిస్తున్న ఇఒ

## కార్మికుల సంక్షేమానికి ప్రధాని మోడీ కృషి

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల సంక్షేమానికి ప్రధాని నరేంద్రమోడీ చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కొనియాడారు. కార్మికుల సంక్షేమాన్ని మరింత బలపరుస్తూ 29 పాత కార్మిక చట్టాల స్థానంలో 4శ్రమ స్మృతులు శుక్రవారం నుండి అమలులోకి వచ్చాయని ఆయన శుక్రవారం ఒక్రపకటనలో తెలిపారు. కార్మికులకు సమయానికి కనీస వేతనం గ్యారెంటి, యువతకు నియామక పత్రం గ్యారెంటి, మహిళలకు సమాన వేతనం ఇస్తూ వారికి తగిన గౌరవం దక్కేలా మోడి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా 40కోట్ల మంది శ్రామికులకు సామాజిక భద్రత కల్పిస్తూ మోడి చారిత్రక నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు.

# కల్తీ నెయ్యి బాగోతం!

- ‘సిట్’కే అంతుజిక్కని పరస్పర విరుద్ధ వాంగ్మూలాలు
- ‘బోర్డు’నే సర్వస్వం: మాజీ ఇఒ ధర్మారెడ్డి
- అధికారులే నిర్ణయిస్తారన్న మాజీ ఛైర్మన్ వైవి

తిరుపతి, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా, వినియోగించారనే ఆరోపణల కేసు విచారణలో సిబిఐ సిట్ అధికారులకు దిమ్మతిరిగే సమాధానాలు రావడం ఆశ్చర్యంకలిగిస్తోంది. గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వ ఆధ్వర్యంలోని వైసిపి బోర్డు పెద్దలు, అధికారులు కలసి నెయ్యిటెండర్ల కేటాయింపుల నుండి పాల్గొన్న నిర్వాహకులు, కాంట్రాక్టర్లు మొత్తం అక్రమాలకు అవినీతికి పాల్పడ్డారనేది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలతో 2024లో



రాష్ట్రంలో ఏర్పాటైన టిడిపి కూటమి ప్రభుత్వం కల్తీనెయ్యి సరఫరాలో కీలక పాత్రధారులు, సూత్రధారుల వ్యవహారం నిగ్గుతేల్చేందుకు సిద్దమైంది. ఈ కేసును తొలుతరాష్ట్ర పోలీసు శాఖ లోని ఐజి స్థాయి అధికారి నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటుచేసింది. అయితే ఆ సిట్ రాజకీయకోణంలో పనిచేస్తుందని మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దాంతో రాష్ట్రపోలీస్ సిట్‌ను రద్దుచేసి ఆ స్థానంలో గత ఏడాది నవంబర్/డిసెంబర్‌లో సిబిఐ అధికారులు, రాష్ట్రస్థాయి ఐజి హోదా అధికారులతో సిట్‌ను నియమించింది. ఈ సిట్ అధికారుల బృందం వరుసగా 2020వ సంవత్సరం నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరాకు టెండర్లలో పాల్గొన్న డెయిరీల యాజమాన్యం, నిర్వాహకులు, కాంట్రాక్టర్లు, ఆ తరువాత నెయ్యిని ఎక్కడ నుండి సరఫరా చేశారు, ఎన్ని డెయిరీలు ఎంత మొత్తంలో అనే కీలక సమాచారం సేకరించింది. సిట్ అధికారులు దర్యాప్తులో విస్తుబోయే విషయాలు వెలుగు చూశాయి. తిరుపతి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లోని పాత ఎస్వీబిసి కార్యాలయం కేంద్రంగా సిట్ బృందం నిమగ్నమై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించింది. లడ్డూల తయారీ లో వినియోగిస్తున్న నెయ్యిలో పలు నూనెలు కల్తీచేసి సరఫరా చేశారనేది తేల్చారు. కల్తీనెయ్యిని పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కు పంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై నివేదికలు తయారుచేశారు. ఆ నివేదికల ఆధారంగా తమిళనాడు ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరాదారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరా ఖండ్ రూర్కే బోలేబాబా డైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వ వినయ్‌కాంత్ చావ్దాలతో బాటు మరో 20మంది వరకు నిందితులను అరెస్టుచేసింది. అంతేగాక ఇటీవల కల్తీరసాయనాలు సరఫరా చేసి ప్రధాన కాంట్రాక్టర్ అజయ్ కుమార్, మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి పాత పిఎ చిన్న అప్పన్నను అరెస్ట్ చేసింది. వీరందరి నుండి రాబట్టిన రిమాండ్ రిపోర్టు ఆధారంగా పదిరోజుల క్రిందట సిట్ అధికారులు టిటిడిలో కీలకంగా వ్యవహరించిన మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని రెండురోజులు పాటు పూర్తిస్థాయిలో విచారణ చేసింది. ఆయన టిటిడిలో అధికారుల పాత్ర నామమాత్రమేనని, టిటిడి పాలకమండలి సర్వస్వం...కీలకమని సిట్‌కు సమాచారం ఇచ్చారు. బోర్డు తీసుకున్న నిర్ణయాలను అమలుచేయడం అధికా రుల బాధ్యత అని కూడా సిట్‌కు వెల్లడించినట్లు తెలిసింది. దీంతో ధర్మారెడ్డిని విచారణచేసి రాబట్టిన సమాచారం మేరకు గురువారం హైదరాబాద్‌లోని సుబ్బారెడ్డి ఇంటకెళ్ళిన సిట్ అధికారుల బృందం దాదాపు ఆరుగంటలపైగా విచారణ చేపట్టింది. టిటిడిలో అధికారులు చేసిన సూచనలు, విష యాలకు బోర్డు కేవలం నామమాత్రపు ఆమోదం తెలిపి తదుపరి పూర్తిస్థాయి పర్యవేక్షణ, పరిశీలన బాధ్యతలు అధికారులదేనని సిట్‌కు తెలియజేసినట్లు తెలిసింది. దేవుని చెంత సేవకులుగా, నిజాయితీగా టిటిడి ఆదాయాన్ని కాపాడటంలో బోర్డు పాలన ఉంటుందేగానీ ఆదాయం దుర్వినియోగం చేసే పనులు చేపట్టదనే విషయాలు వెల్లడించారనేది ఇప్పుడు సిట్ అధికారులకు అందిన సమాచారం. ఇప్పుడు సిట్ అధికారులు తదుపరి ఎలాంటి చర్యలకు ఉపక్రమించనున్నారో.. రానున్న రోజుల్లో ఎవరినీ మళ్ళీ విచారణకు పిలుస్తారనేది మాత్రం సంచలనమే. కల్తీనెయ్యి సరఫరాలో మరీ ఇలా ఇద్దరు కీలక వ్యక్తులు పరస్పరం విరుద్ధ సమాధానాలు ఇవ్వడం మాత్రం సిట్‌ను విస్తుగొలిపిస్తోంది. చిన్న అప్పన్న 2018 తరువాత తనకు సంబంధంలేదని, అతనిని తాను కలవలేదని కూడా సుబ్బారెడ్డి చెప్పడం విశేషం. మరీ కల్తీనెయ్యి తతంగం మొత్తం ఎవరి నేతృత్వంలో సాగిందనేది, కల్తీనెయ్యికి సూత్రధారులు ఎవర నేది తేల్చాల్సిన కీలక అంశం. టిటిడి మాజీ అధికారి, అప్పటి కొనుగోళ్ళ కమి టీ, పోటు అధికారులపై చర్యలకు సిట్ ముందుకు వెళ్ళనుందనేది తెలుస్తోంది.

# రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించి న్యాయ చేస్తాం

### పురపాలక శాఖ మంత్రి నారాయణ



విజయవాడ, నవంబరు 21 పభాతవార్త ప్రతినిధి: రైతులకు ఏ సమస్య ఉన్న సీఆర్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటాం. లంక భూములకు ఎన్జీటీ అనుమతులు ఇవ్వాలి. ఒకరిద్దరు రైతులు తమ కోరుకున్న చోటే ఫ్లాట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఏ ఒక్కరికి ప్లాట్లు కేటాయించే అవకాశం లేదు.రైతులకు ఇచ్చిన హామీలన్నీ 100 పూర్తి చేస్తామని మరోసారి స్పష్టం చేశారు మంత్రి నారాయణ. రైతులతో ఎవరు అవహేళనగా మాట్లాడలేదని, రైతులకు ఏ సమస్య ఉన్న రాజధాని లోని సి ఆర్ డి ఏ కార్యాలయంలో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని మంత్రి నారాయణ తెలిపారు.. ఈరోజు ఉదయం రాజధాని గ్రామాలైన వెంకటపాలెం, ఉద్దండరాయునిపాలెం గ్రామాలలో పర్యటించి అమరావతిలో సిటీస్ ప్రాజెక్ట్ ద్వారా చేపట్టిన ఈ హెల్త్ సెంటర్స్, అంగన్వాడీ కేంద్రాల, స్కూల్ ను పరిశీలించారు.. నిర్మాణం జరుగుతున్నా 15 అంగన్వాడీ భవనాలు, 14 పీహెచ్సీ భవనాలు, 14 స్కూల్, ఒక మల్టీ పర్పస్ స్మశాన వాటిక నిర్మాణం, మౌలిక సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.. వీటి ద్వారా రాజధాని గ్రామాలలో నాణ్యమైన విద్య వైద్య సదుపాయాలు కలగనున్నాయి. వీలైనంత త్వరగా మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గ్రామ కంతాలు, జరీబు భూములు జరీబు, లంక భూములు సమస్యలపై ప్రతిరోజు అధికారులతో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. లంక భూములకు ఎన్జీటీ అనుమతులు ఇవ్వడం లేదని, ఒకరిద్దరు రైతులు తమకు కోరుకున్న చోటా ఫ్లాట్స్ కావాలని డిమాండ్ చేస్తున్నారని, నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడ రిటర్న్ బుల్ ఫ్లాట్స్ ఇచ్చే అవకాశం లేదనిలేదని మంత్రి నారాయణ తెలియజేశారు. రాజధాని రైతులకు ఇచ్చిన ప్లాట్‌లలో మౌలిక సదుపాయిల పనులు వేగంగా జరుగుతున్నాయని, రాజధానిలో మొత్తం 29,421 మంది రైతులకు 61,433 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇంకా కేవలం 2,270 మంది రైతులకు 7,988 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, ప్రతిరోజు 30 నుంచి 40 రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని వివరించారు. గత 21 రోజుల్లో 231 మందికి 443 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేసామని తెలిపారు. మొత్తం30,635 మంది రైతులలో 29,644 మందికి ప్లాట్లు కేటాయింపు పూర్తయిందని తెలిపారు. ఇంకా 991 మంది రైతులకు మాత్రమే ప్లాట్లు కేటాయించాల్సి ఉందని వివరించారు. కోర్టు కేసులు, కుటుంబ తగాదాలు కారణంగా ప్లాట్ల కేటాయింపు, పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఒకరిద్దరు రైతులు అనవసరంగా సోషల్ మీడియాలో రకరకాల పోస్ట్ పెడుతున్నారని, రైతుల ఎవరికీ అన్యాయం జరగదని రైతులకు ఏ సమస్య ఉన్న పరిష్కారం చూపిస్తామని మూడు సంవత్సరాల రాజధాని పూర్తి చేసి తీరుతామని మరోసారి మంత్రి నారాయణ స్పష్టం చేశారు.



## గురుకుల విద్యార్థి చికిత్సకు రూ.10 లక్షల సాయం

### సిఎంకు కృతజ్ఞతలు చెప్పిన మంత్రి డోలా

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి చికిత్స కోసం సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.10 లక్షలు ఆర్థిక సాయం ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కొల్లివలస డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి బోనెల చరణ్ గత కొద్ది రోజులుగా జీబీ సిండ్రోమ్ బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మంత్రి డా. స్వామి అధికారులతో మాట్లాడి మొదట విద్యార్థిని విశాఖ కేజీహెచ్‌లో చేర్పించారు, అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖలోని మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయిస్తున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి వైద్యానికి అవసరమైన రూ.10 లక్షలు సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా మంత్రి శుక్రవారం మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..... పేదింటి విద్యార్థి ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు. పేద విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారనేదానికి ఇదే నిదర్శనం. ఇప్పటి వరకు అనారోగ్యానికి గురైన సుమారు 37 మంది అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేక చొరవతో ఉచిత వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడినట్టు మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి తెలిపారు.

# రైతుల ధాన్యం విక్రయాలకు వాట్సప్ సేవలు

- 7337359375 నంబరుకు హాయ్ అని పంపాలి
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్



విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: రైతులు ధాన్యం విక్రయించేందుకు వాట్సప్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరులో ధాన్యం రైతులతో మాట్లాడిన తర్వాత గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. 7337359375 నంబరుతో సేవలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ధాన్యం అమ్మదల్చిన రైతులు వాట్సప్ నెంబరుకు హాయ్ అనే మెసేజ్ పంపగానే ఏఐ ద్వారా ప్రత్యేక వాయిస్‌తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని చెప్పారు. రైతు తన ఆథార్ నంబరు నమోదు చేశాక పేరును ధృవీకరించాలి. తర్వాత ధాన్యం అమ్మదల్చిన తేదీకి మూడు ఆప్షన్లు ఇస్తుంది. ఏదో ఒక తేదీని సమయాని్న నిర్ణయించుకోవాలి. తర్వాత ధాన్యం రకం నమోదు చేశాక ఎన్ని బస్తాలు అమ్ముతారో నమోదు చేయాలి. తర్వాత ఓ మెసేజ్ ద్వారా రైతులకు ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు కూపన్ కోడ్ వస్తుంది. దీంతో రైతు తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్ళి సులభంగా ధాన్యాన్ని అమ్మవచ్చని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ఈ ఏడాది 51 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి మనోహార్ చెపా ్పరు. చిర్రావూరులో రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించాక...రైతుల వద్ద ఉన్న ధాన్యం నాణ్యతను చూశారు. 4వేల రైతు సేవాకేంద్రాలతో పాటు 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు రూ.680 కోట్ల విలువైన ధాన్యం కొన్నామని, కొన్న రోజే రైతుల ఖాతాలకు నగదు జమచేసినట్లు చెప్పారు. తేమ శాతం పేరిట మిల్లర్లు ఇబ్బందులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి బాదరబందీ లేకుండా అమ్ముకోవచ్చు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్ తో రైతు సులభంగా స్లాట్ బుక్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్థమయ్యే రీతిలో ఇవ్వడం విశేషం. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటలకు గంటలు రైతులు వేచి ఉండటం... ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా అని కొనుగోలు కేంద్రాల వద్ద బతిమిలాడుకోవడం వంటి విషయాలకు చెక్ పెడుతూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుంటూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానం తరహాలో ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ చేస్తోంది మా కూటమి ప్రభుత్వం. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం. వారి ఇబ్బందులను గ్రహించి సాంకేతికత వినియోగించి ధాన్యం కొనుగోలు సరళతరం చేశాము. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ కింద ఈ సేవలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.





క్రీడాకారులతో చెస్ ఆడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

## అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి

### - రాష్ట్ర యువజన, క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విజయవాడ (గన్నవరం), నవంబరు 21 ప్రభాతవార్త: చదరంగంలో మన రాష్ట్రక్రీడాకారులను అంతర్జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కోచ్‌లపై ఉందని రాష్ట్ర యువజన క్రీడల శాఖ మం త్రి మండిపల్లి రాంప్రసాద్ అన్నారు. ఇకోరేన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బిలో 1800 ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్-25 శనివారం నుండి రెండురోజులపాటు విజయవాడలోని మెరీస్టెల్లా కళాశాలలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నారు. శుక్రవారం మంత్రి టోర్నమెంట్ ముందస్తు ఏర్పాట్లు పరిశీలించి క్రీడాకారులతో ముచ్చటించారు. ఈసందర్భంగా మం త్రి మాట్లాడుతూ ఇటువంటి టోర్నమెంట్‌లు నిర్వహించటం ద్వారా క్రీడాకారుల ప్రతిభ మెరుగు పడుతుందన్నారు. చెస్ క్రీడాకారులు టోర్నమెంట్‌లలో ఎక్కువగా పాల్గొనాలని సూచించారు. చదరంగం క్రీడాకారులకు ప్రభుత్వం తగు ప్రోత్సాహాన్నిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. మం త్రి మండిపల్లి రాంప్రసాద్ కొద్దిసేపు చదరంగం ఆడి క్రీడాకారులను ఉత్సాహపరచారు.





## ఓట్ చోర్‌పై కాంగ్రెస్ నిరసన

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త: “ఓట్ చోర్.. గద్దె చోడ్“ భాగంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు లుక్కరాజు రామారావు ఆధ్వర్యంలో విజయవాడలోని ఈసి కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముట్టడించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లెనిన్ ప్రస్థాన్, కార్యదర్శి మమతా నాగిరెడ్డి ఎఐసిసి పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు లుక్కరాజు రామారావు మాట్లాడుతూ అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ బిజెపి చేస్తున్న ఓట్లు చోరీ అంశాన్ని రాష్ట్ర ప్రజానీకానికి, ముఖ్యంగా యువతకు తెలియజేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దేశంలో ఫెడరల్ వ్యవస్థను కాపాడటం కోసం యువత నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పీటర్ జోసెఫ్, తిరుపతి నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బి.వెంకటేష్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ పార్టీ పలు జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో ఎపి టాప్

- ఉగ్రవాదులు, తీవ్రవాదుల అణిచివేతలో దేశంలోనే ప్రథమ స్థానం
- డిజిపి హారీష్‌కుమార్ గుప్తా వెల్లడి



విజయవాడ, నవంబర్ 21,ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వృత్తిపరంగా అన్నిరంగాలలోనూ నేర నిరోధక విభాగంలో, అరాచకశక్తుల పీచమణచడంలో, ఉగ్రవాదులు, తీవ్రవాదుల అణిచివేతలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని డీజీపీ హారీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థ నిఘా విభాగంలో ఎప్పటినుంచో దేశంలోనే అగ్రగామిగా కొనసాగుతూ అనేక రాష్ట్రాలకు ఈ విషయంలో మార్గదర్శకంగా ఉన్న విషయం జగద్విదితమే. అయితే కొన్ని, సామాజిక మాధ్యమాల్లో రాజకీయ దురుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ పోలీసుల గొప్పదనాన్ని, సాధించిన ఘనతను శ్లాఘించలేక కుట్రపూరితమైన ఉద్దేశంతో... తప్పుడు కథనాలను ప్రచారం చేస్తూ... పోలీస్ ఫోర్స్ యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని, ప్రజలలో భయము, అభద్రతా, అపనమ్మకం కలిగించాలనే రాజకీయపరంగా కొందరికి లబ్ధిపొందాలనే చెడు ఉద్దేశంతో తప్పుడు కథనాలను వండి వార్చుతున్నాయి. కొత్తగా వచ్చిన చట్టాలు అమలులో ఏపీ పోలీస్ శాఖ అన్ని విభాగాలలో ముందంజలో ఉంది. ఈ కొత్త చట్టాల అమలు విషయంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, హెం మంత్రి ఎప్పటికప్పుడూ సమీక్షి స్తూ మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. కానీ జాతీయ నేర విభాగ సంస్థలో సాంకేతికపరమైన సమస్యలతో మనం అందించిన సమాచారాన్ని వారు అప్డేట్ చేయకపోవడం వలన అది ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఈ విభాగంలో వెనుకబడి ఉన్నదనే అసత్య ప్రచారం చేస్తున్నారు. ఈ విషయం పోలీస్ శాఖ దృష్టికి రాగానే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కొన్ని పత్రికలు, సోషల్ మీడియా విభాగాలు సాంకేతికపరమైన లోపాలతో సమాచారం అప్డేట్ చేయకపోవడాన్ని పోలీస్ శాఖ యొక్క వైఫల్యంగా అభివర్ణిస్తూ... సరిగా పనిచేయడం లేదని ప్రచారం చేస్తూ వారి వారి దురుద్దేశాలను బైట పెట్టకుంటూ ప్రజలలో పోలీసులపై ఉన్న నమ్మకాన్ని, గుర్తింపును దెబ్బతీయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తూ... ఈ తప్పుడు కథనాలను ప్రచారం చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ యొక్క స్థానం ఎందుకు కింద ఉన్నదో అని విచారణ చేయకుండా... పోలీస్ శాఖ నుంచి వివరణ కోరకుండా దురుద్దేశపూర్వకంగా ఈ తప్పుడు ప్రచారాలను చేయడాన్ని పోలీస్ శాఖ తీవ్రంగా ఖండిస్తూ ఈ ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ కొత్త చట్టాల అమలులో ఏపీ పోలీస్ శాఖ ఎప్పుడూ ముందంజలోనే ఉంది. ఇందుమూలంగా సామాన్య ప్రజలు, విజ్ఞులు, విజ్ఞానవంతులు, మేధావులు ఇటువంటి తప్పుడు ప్రచారాన్ని ఖండించి పోలీస్ శాఖకు ఎప్పటివలనే వాళ్ల సహాయ, సహకారాలు అందిస్తూ.. ప్రజలకు మరింత సేవ చేయడానికి సహకరించవలసిందిగా ఏపీ పోలీస్ అభ్యర్థిస్తుంది. భవిష్యత్తులో కూడా పోలీస్ శాఖ దేశంలోనే మొట్ట మొదటి స్థానంలో కొనసాగేటట్టు సహకరించాలని అన్నివర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. పోలీస్ శాఖ పై దురుద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టప్రకారం చర్యలుంటాయని, అటువంటి పనులు భవిష్యత్తులో చేయవద్దని వారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాము. ఇటువంటి తప్పుడు ప్రచారాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించటం జరిగింది.

## ఎన్‌టిఆర్ జిల్లాలో గన్నవరం విలీనం చేయాలి

### - ప్రభుత్వానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ విజ్ఞప్తి



గన్నవరం, నవంబరు 21 ప్రభాతవార్త: కృష్ణాజిల్లాలో ఉన్న గన్నవరం నియోజకవర్గాన్ని పరిపాలనా సౌలభ్యం, ప్రజల కోరిక మేరకు ఎన్‌టిఆర్ జిల్లాలో విలీనం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వానికి మరోమారు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు జిల్లాల పునర్విభజన కోసం ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీకి శుక్రవారం గన్నవరం ఎమే ్మల్యే వెంకట్రావ్ తన తుది నిర్ణయాన్ని తెలియచేసారు. భౌగోళికంగా చూస్తే గన్నవరం నియోజకవర్గం ఎన్‌టిఆర్ జిల్లా కేంద్రమైన విజయవాడకు సమీపంలో ఉందని, మచిలీపట్నం దూరంగా ఉండటంతో పాటు, ఈప్రాంత వాసులకు రవాణా పరంగానూ మచిలీపట్నం కన్నా విజయవాడ అనుకూలంగా ఉంటుందన్నారు. గన్నవరం నియోజకవర్గాన్ని కృష్ణాలో ఉంచాలా, ఎన్‌టిఆర్‌లో కలపాలా అనే అంశంపై తాను ప్రత్యేకంగా ఓబృందంతో నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా మెజార్టీ ప్రజలు ఎన్‌టిఆర్ జిల్లాలోనే విలీనం చేయాలని కోరారని, వారి కోరిక ప్రకారం తాను ఈనిర్ణయం తీసుకున్నట్లు యార్లగడ్డ తెలిపారు. గన్నవరాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో విలీనం చేయాల్సిందేనని మంత్రుల కమిటీని డిమాండ్ చేసారు. ఎన్‌టిఆర్ స్వగ్రామమైన నందమూరు కృష్ణాజిల్లాలో ఉండటంతో కృష్ణా జిల్లాను ఎన్‌టిఆర్ జిల్లాగానూ, కృష్ణాబ్యారెజ్ ఉన్నందున ఎన్‌టిఆర్‌జిల్లాను కృష్ణాజిల్లాగానూ పేర్లుమార్పు చేయాలని కమిటికీ యార్లగడ్డ సూచించారు.



## బ్రిటన్ వలస విధానాల్లో
# భారీ మార్పులు!

**పర్మనెంట్ రెసిడెన్సీకి 20యేళ్లకు పైగానే వెయిటింగ్**

**లండన్, నవంబరు 21:** బ్రిటన్ ప్రభుత్వం గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా తమ వలస విధానంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నిబంధనల ప్రకారం, చట్టబద్ధమైన వలసదారులు సైతం దేశంలో శాశ్వతంగా స్థిరపడటానికి (సెటిల్‌మెంట్) దరఖాస్తు చేసుకోవాలంటే 20 ఏళ్ల వరకు వేచి ఉండాల్సి రావచ్చు. దేశానికి, ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే వారికి, నిబంధనలు పాటించే వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ సంస్కరణలు చేపట్టినట్లు హోం సెక్రటరీ షబానా మహమూద్ స్పష్టం చేశారు. ప్రతిపాదిత కొత్త విధానం ప్రకారం, వివిధ రంగాల వారికి వేర్వేరు కాలపరిమితులుంటాయి. నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్‌ఎస్)లో పనిచేసే డాక్టర్లు, నర్సులు 5 ఏళ్లకే సెటిల్‌మెంట్‌కు అర్హత సాధిస్తారు. అత్యధికంగా సంపాదించేవారు, పారిశ్రామికవేత్తలు కేవలం 3 సంవత్సరాల్లోనే స్థిరపడేందుకు అవకాశం ఉంటుంది. అయితే, తక్కువ వేతనం ఉన్న కార్మికులు 15 ఏళ్లు, ప్రభుత్వ ప్రయోజనాలు (బెనిఫిట్స్) పొందే వలసదారులు 20 ఏళ్లు వేచి ఉండాలి. అక్రమ వలసదారులు, వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉన్నవారు స్థిరపడాలంటే 30 ఏళ్లు ఆగాల్సి ఉంటుంది. ఈ మార్పులు 2021 నుంచి యూకేకి వచ్చిన దాదాపు 20 లక్షల మంది వలసదారులపై ప్రభావం చూపనున్నాయి. వీరిలో అత్యధిక నైపుణ్యం కలిగిన వలసదారులుగా ఉన్న భారతీయుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. అయితే, ఇప్పటికే సెటిల్డ్ స్టేటస్ పొందిన వారికి ఈ నిబంధనలు వర్తించవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త ప్రణాళికలపై 12 వారాల పాటు ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. మరో కీలక మార్పు ఏంటంటే, వలసదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సామాజిక గృహ వసతి వంటివి సెటిల్‌మెంట్ పొందిన వెంటనే కాకుండా, బ్రిటిష్ పౌరసత్వం పొందాకే లభిస్తాయి. "బ్రిటన్‌లో స్థిరపడటం అనేది హక్కు కాదు, అదొక అదృష్టం. దాన్ని సంపాదించుకోవాలని హోం సెక్రటరీ షబానా మహమూద్ వ్యాఖ్యానించారు. ఈ సంస్కరణలు యూకే సెటిల్‌మెంట్ విధానాన్ని ఐరోపాలోనే అత్యంత కఠినమైనదిగా మార్చనున్నాయి.

# తక్షణమే 'సర్' నిలిపేయండి

- ఎన్నికల సంఘానికి మమతాబెనర్జీ లేఖ - ఘాటుగా జవాబిచ్చిన అమిత్ షా
- 'సర్'కు వ్యతిరేకంగా పిటిషన్లు - విచారణకు సుప్రీంకోర్టు అంగీకారం - ఇసికి త్రిసభ్య ధర్మాసనం నోటీసులు



**న్యూఢిల్లీ, నవంబరు 21:** పశ్చిమబెంగాల్‌లో తక్షణమే 'సర్'ను నిలిపేయాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘం(సిఇసి)కు ముఖ్యమంత్రి మమతాబెనర్జీ లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆ లేఖలో ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ చేపట్టారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే కొందరు ఉద్యోగులు ఆస్పత్రి పాలయ్యారు. ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. అందుకు దారితీసిన పరిస్థితులు, కారణాలు వివరిస్తూ సిఇసి జ్ఞానేశ్ కుమార్‌కు మూడు పేజీల లేఖ రాశారు. ఎస్ఐఆర్‌ను తక్షణమే నిలిపేయాలని కోరారు. క్రమంగా దేశంలోకి వస్తున్న చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షించే ప్రయత్నం చేస్తున్నా యని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. చొరబాటు దారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటు దారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఈ మేరకు అమిత్ షా శుక్రవారం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. అయితే ఆయన నేరుగా మమతా బెనర్జీ పేరును ప్రస్తావించలేదు. ఇసికి మమత లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఆ తర్వాత బిఎస్ఎఫ్ డైమండ్ జూబ్లీ వేడుకల్లోనూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇదే అంశాన్ని పునరుద్ఘాటించారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కేరళ సహా ఇతర రాష్ట్రాల్లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించ డానికి సుప్రీంకోర్టు శుక్రవారం అంగీకరించింది. కేరళ ప్రభుత్వంతోపాటు పలువురు రాజకీయ నేతలు వేర్వేరు కారణాలతో వివిధ రాష్ట్రాల్లో చేపట్టనున్న ఎస్ఐఆర్‌ను సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. వీటిని విచారించ డానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. అంతేకాదు దీనిపై వివరణ ఇవ్వాలని ఎన్నికల కమిషన్‌కు త్రిసభ్య ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. కేరళలో ఎస్ఐఆర్ చేపట్టడాన్ని సవాల్ చేసిన పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగాల్సి ఉందని, అందువల్ల ఎస్ఐఆర్ అత్యవసర విచారణ అవసరమన్నారు. దీనితో కేరళలో ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై నవంబర్ 26న విచారణ చేస్తామని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అలాగే ఇతర రాష్ట్రాల్లో ఇదే అంశంపై దాఖలైన పిటిషన్లను డిసెంబర్ మొదటి లేదా రెండో వారంలో విచారణ చేస్తా మని స్పష్టం చేసింది. వాస్తవానికి దేశవ్యాప్తంగా ఎస్ ఐఆర్ నిర్వహించాలని ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ఇప్పటికే విచారణ చేస్తోంది. ఇక నవంబర్ 11న, తమిళనాడు, బంగాల్‌లో ఎస్ఐఆర్ నిర్వహణను సవాల్ చేస్తూ డిఎంకె, సిపిఎం, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పిటిషన్లపై సుప్రీంకోర్టు,

## గవర్నర్లకు గడువు విధించేలా
# రాజ్యాంగంలో సవరణలు తేవాలి

**అంతవరకు పోరాడుతూనే ఉంటాం: తమిళ సిఎం స్టాలిన్**

**చెన్నై, నవంబర్ 21:** శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం ఏప్రిల్ 8 నాటి తీర్పును ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సిజెఐకి లేఖ రాశారు.

# ఐదేళ్లూ సిద్దరామయ్యే సిఎం

## స్పష్టం చేసిన డి సిఎం శివకుమార్

## కర్ణాటక రాజకీయ సంక్షోభానికి తెర



**బెంగళూరు, నవంబర్ 21:** కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వం మార్పు ప్రచారానికి ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా అయిదేళ్లు సిద్ధరామయ్యే కొనసాగుతారని డిప్యూటీ సిఎం డికె శివకుమార్ స్పష్టం చేశారు. తామంతా ఆయనకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ పోస్ట్‌తో క్లారిటీ ఇచ్చారు. మొత్తం 140 మంది శాసనసభ్యులు నా ఎమ్మెల్యేలే. గ్రూపులు కట్టడం నా రక్తంలోనే లేదు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సిఎం నిర్ణయించారు. మంత్రి కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఈ క్రమంలోనే ఢిల్లీలోని హైకమాండ్‌తో వారు సమావేశం అవడం సాధారణమే. అది వారి హక్కు కూడా. అధిష్ఠానం వద్దకు వెళ్లవద్దని మేం వారిని ఆపలేం కదా! అయిదేళ్లు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిఎం చెప్పారు. ఆయనకు మేమంతా అభినందనలు తెలియజేస్తున్నాం. ఆయనతో కలిసి పనిచేస్తాం. సిఎం అయినా, నేనైనా పదే పదే చెప్పేది ఒక్కటే హైకమాండ్ ఆదేశాలకు మేం కట్టుబడి ఉంటాం అని డికె శివకుమార్ తన పోస్టులో రాసుకొచ్చారు. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. గురువారంతో సిద్ధరామయ్య నేతృత్వంలోని సర్కార్‌కు రెండున్నరేళ్లు నిండాయి. దీంతో రాజకీయం వేడెక్కింది. సిద్ధరామయ్య, డికె శివకుమార్ మద్దతుదారులు ఒక్కొక్కరుగా ఢిల్లీలకి వెళ్లడంతో ఈ ప్రచారం మరింత జోరందుకుంది. సిఎంగా శివకుమార్‌కు పగ్గాలు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు హైకమాండ్‌ను అభ్యర్థించినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే అధికార పంపిణీ అంశాన్ని మొదటి నుంచి తోసిపుచ్చుతున్న సిద్ధరామయ్య అయిదేళ్లు తానే సిఎంగా ఉంటానని పలుమార్లు బహిరంగంగానే చెప్పారు. ఎమ్మెల్యేల్లో అత్యధికుల మద్దతు తనకు ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఢిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలతో వేర్వేరుగా సమావేశమై మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. క్యాబినెట్‌లో మార్పులు చేస్తే అసంతృప్తులను బుజ్జగించవచ్చని సిఎం భావించారు.

# 23 యేళ్లనాటి మర్డర్ మిస్టరీ ఛేదించిన ఢిల్లీ పోలీస్!




**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఢిల్లీలో దాదాపు 23 ఏళ్ల క్రితం సంచలనం సృష్టించిన జంట హత్యల కేసు మిస్టరీని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఛేదించారు. ఒక మహిళ, ఆమె రెండేళ్ల కుమార్తెను అత్యంత కిరాతకంగా హత్య చేసి దశాబ్దాలుగా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు శుక్రవారం వెల్లడించారు. నిందితుల్లో ఒకరు 23 ఏళ్లుగా పరారీలో ఉండగా, మరొకరు ఇదే కేసులో శిక్ష పడి 18 ఏళ్ల క్రితం పెరోల్‌పై విడుదలై తప్పించుకు తిరుగుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితులను బీహార్ శివ్‌హార్ జిల్లాకు చెందిన అమలేష్ కుమార్, సుశీల్ కుమార్‌గా గుర్తించారు. 2002 జనవరి 28న సరితా విహార్‌లోని మదన్‌పూర్ ఖాదర్‌లో ఈ దారుణం జరిగింది. అనిల్ కుమార్ అనే వ్యక్తి ఇంటికి తిరిగి వచ్చేసరికి, అతని భార్య అనిత (22), రెండేళ్ల కుమార్తె మేఘ వంటగదిలో కత్తిపోట్లతో రక్తపు మడుగులో పడి ఉన్నారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టగా, టైలరింగ్ వ్యాపారంలో పోటీనే ఈ హత్యలకు కారణమని తేలింది. బాధితురాలి భర్త అనిల్ కుమార్‌కు వ్యాపారం బాగా జరగడంతో అసూయ చెందిన నిందితులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ కేసులో సుశీల్ కుమార్‌కు ట్రయల్ కోర్టు మరణశిక్ష విధించగా, ఢిల్లీ హైకోర్టు దానిని యావజ్జీవ శిక్షగా మార్చింది. అయితే 2007లో పెరోల్‌పై బయటకు వచ్చిన సుశీల్ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. టెక్నికల్ అనాలిసిస్, గ్రౌండ్ ఇంటెలిజెన్స్ సాయంతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. హత్య జరిగినప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్న అమలేష్ కుమార్‌ను గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో గుర్తించారు. అక్కడ అతను మారుపేరుతో కూలీగా పనిచేస్తున్నాడు. మరో నిందితుడు సుశీల్ కుమార్‌ను ఇండో నేపాల్ సరిహద్దులోని లాల్‌గఢ్ గ్రామంలో అదుపులోకి తీసుకున్నారు.

ఇద్దరు నిందితులు తమ నేరాన్ని అంగీకరించారని, వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశామని డీసీపీ పంకజ్ కుమార్ తెలిపారు. ఎంతకాలం దాక్కున్నా చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఈ అరెస్టు నిరూపిస్తోందని పోలీసులు వెల్లడించారు.

# రాజీనామా తర్వాత తొలిసారి ప్రజల్లో కనిపించిన మాజీ ఉపరాష్ట్రపతి

**ఆర్ఎస్ఎస్ రచయిత పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న ధన్‌ఖడ్**



**భోపాల్,నవంబరు 21:** ఉపరాష్ట్రపతిగా రాజీనామాచేసిన తర్వాతరాజ్యసభ మాజీ ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖర్ మొట్టమొదటిసారి ప్రజాబాహుళ్యంలో కనిపించారు. ఆరోగ్యకారణాల రీత్యా తాను తప్పుకుంటున్నట్లు ప్రకటించిన ధన్‌ఖర్ శుక్రవారం భోపాల్‌లో దర్శనమిచ్చారు. అందులోనూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సమావేశంలో ఆయన కనిపించారు. 74 ఏళ్ల సుప్రీం న్యాయవాది గత జులై 21వ తేదీ వైద్యసలహామేరకు దిగిపోతున్నట్లు తెలిపారు. అంతకుముందు ఇదే ఏడాది గుండెపోటు కూడా రావడంతో ఆయన ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామాచేసారు. కాగా తాజాగా ఆయన ఆర్ఎస్ఎస్ ప్రతినిధి డాక్టర్ మన్‌మోహన్ వైద్య "మనం మన విశ్వం" పేరిట రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించే సభలో పాల్గొన్నారు. కుశభవ్ థాక్రే కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యాక్రమం జరిగింది. సంఘ్ సిద్ధాంతకర్తలు, మేధావులు, బిజెపి ఆర్ఎస్ఎస్ మద్దతుదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రాజీనామా తర్వాత మొట్టమొదటిసారి తన పుస్తకావిష్కరణకు విచ్చేసిన ధన్‌ఖర్‌కు రచయిత వైద్య ధన్యవాదాల చెపుతూ కార్యకర్తలకు ఇది స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. పాశ్చాత్య ధోరణులమధ్యకొట్టుమిట్టాడుతున్న నేటి తరుణంలో భారత సంస్కృతి సంప్రదాయాలను చాటి చెపుతుందని ధన్‌ఖర్ అన్నారు.

## సంక్షిప్తంగా..

### కాప్ సదస్సులో అగ్నిప్రమాదం - 21 మందికి గాయాలు

**బ్రసిలా, నవంబరు 21:** బ్రెజిల్‌లోని బెలెమ్‌లో నిర్వహిస్తున్న కాప్-30 సదస్సులో అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 21 మంది గాయపడ్డారు. మైక్రోవేవ్‌లో మంటలు రేగడంతో ప్రమాదం సంభవించిందని అగ్నిమాపక అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వాతావరణ సంక్షోభవం పరిష్కారానికి అంతర్జాతీయ ప్రయత్నాల బలోపేతానికి ఒప్పందం కుదుర్చుకోవడంపై చర్చలు జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. గురువారం సదస్సుకు సంబంధించిన సమావేశాలతోపాటు సంప్రదింపులు, వివిధ దేశాలు నెలకొల్పిన పెవిలియన్లు, మీడియా సెంటర్ వంటి కీలక ప్రదేశాలు ఉన్న 'బ్లూ జోన్'లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 21 మంది గాయపడగా.. సదస్సుకు హాజరైన వేలాది మంది ప్రాణభయంతో పరుగులు తీశారు.

ఈ క్రమంలో అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి.. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

### మంటల్లో నుంచి ఎగిరిపడిన విమాన ఇంజిన్!



**వాషింగ్టన్, నవంబరు 21:** అమెరికాలోని కెంటకీలో ఇటీవల ఘోర విమాన ప్రమాదం జరిగింది. కార్గో విమానం కూలి 14 మంది దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన కీలక విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. విమానం నుంచి ఇంజిన్ విడిపోవడంతోనే ప్రమాదం జరిగినట్లు దర్యాప్తు బృందం నిర్ధారించింది. మంటల్లో నుంచి విమానం ఇంజిన్ ఎగిరిపడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. టేకాఫ్ అవుతుండగా విమానానికి ఎడమవైపున ఉన్న రెక్క భాగంలోని ఇంజిన్ విడిపోవడం మొదలుపెట్టిందని దర్యాప్తు బృందం నిర్ధారించింది. కాసేపటికే ఆ ఇంజిన్ విమానం నుంచి ఊడి ఎగిరిపడింది. విమానం మండుతూ ఊడి పడుతున్న దృశ్యాలు సిసిటివిలో రికార్డయ్యాయి. వాటిని దర్యాప్తు బృందం విడుదల చేసింది. ప్రమాద సమయంలో విమానం కేవలం భూమికి 30 అడుగుల ఎత్తులోనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

### పంజాబ్‌ప్రావిన్స్‌లో బాయిలర్‌పేలుడు -15 మంది మృతి, ఏడుగురికి గాయాలు

**కరాచి, నవంబరు 21:** పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో గల ఒక జిగురు తయారీ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనలో దాదాపు 15 మంది కార్మికులు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఈ దుర్ఘటన లాహోర్ నుంచి 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫైసలాబాద్ జిల్లాలో శుక్రవారం ఉదయం సంభవించింది.ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాల కింద మరికొంతమంది ఉండి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

ఈ ఘటన జరిగిన వెంటనే ఫ్యాక్టరీ యజమాని పరారీ కాగా, మేనేజర్‌ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### ఢిల్లీ కాలుష్యంపై క్రికెటర్ జాంటిరోడ్స్ ఆందోళన!



**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఢిల్లీ వాయు కాలుష్యంపై దక్షిణాఫ్రికా క్రికెటర్ జాంటీ రోడ్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం తన కుటుంబంతో గోవాలో నివసిస్తున్న రోడ్స్, ఢిల్లీకి రాగానే గాలిలో నాణ్యత ఎంత దారుణంగా ఉందో వెంటనే అర్థమైందని అన్నాడు. ఈ కాలుష్య వాతావరణంలో పిల్లలను బయటకు వెళ్లి ఆడుకోమని ప్రోత్సహించడం ఎలా సాధ్యమని ఆవేదన చెందాడు. ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రోడ్స్ ఈ కీలక వ్యాఖ్యలు చేశాడు. మేము గోవాలో సముద్రం పక్కన నివసిస్తాం. అక్కడ పరిశ్రమలు తక్కువ, గాలి ఎప్పుడూ స్వచ్ఛంగా ఉంటుంది. కానీ ఢిల్లీకి రాగానే ఆ తేడా స్పష్టంగా తెలిసిందని రోడ్స్ వివరించాడు. క్రీడలను ప్రోత్సహిస్తూ పిల్లలను బయట ఆడుకోమని చెప్పే తాను, ఢిల్లీ పరిస్థితులు చూసి అయోమయానికి గురయ్యానని తెలిపాడు.



# అమలులోకి కొత్త లేబర్‌కోడ్స్!

> **40 కోట్లమంది కార్మికులకు లబ్ది**
> **కేంద్ర కార్మిక మంత్రిమన్సుక్ మాండవీయ**

**న్యూఢిల్లీ, నవంబరు 21:** కార్మికశాఖపరిధిలో అమలవుతున్న 29 చట్టాలస్థానంలో కేంద్రప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకువచ్చింది. కొత్త లేబర్‌కోడ్‌లప్రకారం మహిళలు రాత్రి షిఫ్టుల్లోకూడా ఏ రంగంలో అయినా పనిచేసుకోవచ్చు. పనికి తగిన వేతనం, సమాన పని, సమాన వేతనం అనేవి ఇపుడు చట్టంగా అమలులోకి వచానచయి. 40 ఏళ్లకుపైబడిన ఉద్యోగులకు తరచూ వైద్యపరీక్షలునిర్వహించాలని కూడా నిబంధనలు విధించారు. సంఘటిత, అసంఘటితరంగాల్లోని అందరు కార్మికులకు నియామక ఉత్తర్వులు అనేవి తప్పనిసరిచేసింది. కనీస వేతన హామీ, సామాజికభద్రత ప్రతి ఒక్క ఉద్యోగికి ఉండాలని నిర్ణయించింది. గిగ్,ప్లాట్‌ఫామ్ వర్కర్లకు కూడా సమానపని సమానవేతనాలు ఉంటాయని నిర్దేశించింది. ఇప్పటికే రాత్రిషిఫ్టుల్లో మహిళల విధినిర్వహణ అనేది 20 రాష్ట్రాలు అమలుచేస్తుండటం విశేషం. దేశవ్యాప్తంగా కార్మికులు అందరికీ కార్మిక రాజ్యభీమా (ఇఎస్ఐసి) వర్తింపచేయాలనినిర్ణయించింది. పదిమందికంటే తక్కువ కాని ఉద్యోగులున్న సంస్థలన్ని కూడా విధిగా ఇఎస్ఐ అమలుచేయాలి. ప్రమాదకర విభాగాల్లోపనిచేస్తున్నవారికయితే మరింత భద్రతాపూర్వక బీమా కల్పించాలనినిర్ణయించింది. కొన్ని నిర్దేశిత రంగాలకు మాత్రమే ఇఎస్ఐసి కవరేజి ఉండేది. పదిమంది ఉద్యోగులకంటేతక్కువ ఉన్నవారిని సహజంగానే మినహాయించింది. కార్మిక మంత్రి మన్సుక్ మాండవీయ మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి కొత్త కార్మికచట్టాలు హుందాతనాన్ని పెంచుతాయని అన్నారు. 40 కోట్లమంది కార్మికులకు సామాజికభద్రత పెరుగుతుందని, గ్రాట్యుటీ సదుపాయం స్పష్టమైన ఉద్యోగులకు ఏడాది జరిగిన తర్వాతనే లభిస్తుంది. ఐటి ఉద్యోగులకు ఏడో తేదీలోపే వేతనాలు చెల్లించాలి. మహిళా ఉద్యోగుల కుటుంబంలో అత్తమామలకు చోటు. దీనివల్ల డిపెండెంట్‌కవరేజి పెరుగుతుంది. గిగ్‌వర్‌కక, ప్లాట్‌ఫామ్‌వర్క్, అగ్రిగేటర్స్‌కు చట్టంలో తొలిసారి నిర్వచనం. అగ్రిగేటర్లు వార్షిక టర్నోవర్‌లో 1నుంచి 2శాతం సామాజికభద్రతకు నిధులు కేటాయించాలి. ఆదార్ అనుసంధానిత యుఎఎన్ ద్వారా ఈ ప్రయోజనాలు అందించాలి.యుఎఎన్‌సాయంతో పోర్టబుల్‌చేసుకునే వెసులుబాటు కల్పించింది.



## గాజాలో ఏడు కిలోమీటర్ల నిడివికలిగిన సొరంగం

**25 మీటర్లలోతున 80 అధునాతన గదులతో నిర్మాణం**

**గాజాసిటీ, నవంబరు 21:** ఇజ్రాయెల్ రక్షణరంగ దళాలు గాజాస్ట్రిప్‌లో భారీ ఎత్తున నిర్మించుకున్న హమాస్ సొరంగాన్ని గుర్తించారు. ఇజ్రాయెల్ లెఫ్టినెంట్ హదర్ గోల్డిన్ మృతదేహం బయటపడిన చోట ఈ టన్నెల్ ఉన్నట్లు గుర్తించారు. గాజాపై ముప్పేట దాడిలో గోల్డిన్ మృతిచెందారు. రఫా పరిసరాల్లోనే ఈ అతిపెద్దభారీ టన్నెల్ ఉందని, ఈ సొరంగం హమాస్ కమాండర్లు ఆయుధ సామగ్రి భద్రపరుచుకోవడం, దాడులకు ప్రణాళికలు చేయడం, సుదీర్ఘకాలం బసచేసేందుకు వినియోగించే వారని తేలింది. ఏడు కిలోమీటర్ల పొడవున ఉన్న ఈ సొరంగంలో 80 గదులున్నాయి. 25 మీటర్ల లోతున ఏర్పాటుచేసిన ఈసొరంగం అత్యంత సురక్షితంగా ఉందని ఇజ్రాయెల్ దళాలు గుర్తించాయి. ఇజ్రాయెల్‌కు చెందిన షాయేటెట్13 నావల్ కమాండో యూనిట్, ఎలైట్ యాహలోమ్ కంబాట్ ఇంజనీరింగ్ యూనిట్లు సంయుక్తంగా జరిపిన సోదాల్లో ఈ సొరంగం బయటపడింది. ముహమ్మద్ సిన్వర్‌తోపాటే చనిపోయిన మహమ్మద్ షబానాలు కూడా ఇక్కడే ఉన్నట్లు ఆనవాళ్లులభించాయి.

## ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలు.. వాటిలో భారత్ సంస్థలు సైతం!

**వాషింగ్టన్, నవంబరు 21:** ఇరాన్ నుంచి చమురును ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు సరఫరా కాకుండా అడ్డుకునేందుకు అమరికా చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఆ దేశంలోని పలు కంపెనీలు, వ్యక్తులపై తాజాగా ఆంక్షలు విధించింది. ఇందులో భారత్‌కు చెందిన కంపెనీలతోపాటు కొందరు వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి. టెహ్రాన్ సైనిక కార్యకలాపాలపై ఆర్థిక ఒత్తిడి తెచ్చే ప్రయత్నాల్లో భాగంగా ఈ ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇజ్రాయెల్‌తో జరిగిన 12 రోజుల యుద్ధంలో ఓటమి నేపథ్యంలో టెహ్రాన్ సైనిక దళాలకు నిధులు సమకూర్చేందుకు ఈ చమురు ద్వారా వచ్చే ఆదాయం కీలకంగా మారిందని ట్రెజరీ పేర్కొంది. 'ఇరాన్ అణ్వాయుధాల అభివృద్ధికి, ఉగ్రవాద ప్రాక్సీలకు మద్దతు ఇచ్చేందుకు నిధులు అందకుండా చేసేందుకు ట్రెజరీ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మొత్తం 17 సంస్థలు, వ్యక్తులపై ఆంక్షలు విధించింది. ఆ దేశంపై ఆర్థిక ఒత్తిడి తెచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది' అని ట్రెజరీ శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. యుఎస్ విధించిన ఆంక్షల్లో భారత్ కేంద్రంగా పనిచేస్తున్న టిఆర్6 పెట్రో కంపెనీ కూడా ఉంది. ఈ సంస్థ 2024-25 మధ్య బహుళ కంపెనీల నుంచి 8 మిలియన్ డాలర్ల చమురును దిగుమతి చేసుకుందనే ఆరోపణలు ఉన్నాయి.

22-11pg6exHMNWJQE.qxd:22-11pg6exHMNWJQE.qxd 1/1/02 5:58 AM Page 1





# కరవు రహిత రాష్ట్రమే చంద్రబాబు లక్ష్యం

● కృష్ణా జలాలు తెచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు ● కుప్పానికి పరిశ్రమల రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ● మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి ● ఉపాధి పొందడం కాదు.. ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి ● 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి

కుప్పం, నవంబరు 21 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌ను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కృష్ణా జలాలు తీసుకొచ్చి కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారని అన్నారు. మహిళలకు ఆర్థిక భద్రత అవసరమని, స్వయం ఉపాధి ద్వారా వారికి మరింత ఆదాయం లభిస్తుందని అన్నారు. 3వ రోజు కుప్పం నియకవర్గం పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు.

### మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత

నడింపల్లి గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి ముందుగా గంగమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. వారితో కలిసి కోలాటం ఆడారు. ఆపై వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... "మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో చంద్రబాబు డ్వాక్రా స్థాపించారు. నేడు డ్వాక్రా మహిళలు బ్యాంకుల నుంచి వేల కోట్ల రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తూ పారిశ్రామికవేత్తల స్థాయికి ఎదిగారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు. మన వల్ల ఏమీ కాదు అనే భావన నుంచి ముందు బయటకు రావాలి. ఎదురుదెబ్బలు తగులుతుంటాయి. వాటి నుంచి నేర్చుకుని ముందుకు నడవాలి. మహిళల్లో ప్రతిభను వెలికితీసి వారికి సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ చేస్తున్న కృషి అభినందనీయం. రమాదేవి ఆమె టీం సభ్యులంతా ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామివేత్తలుగా తీర్చిదిద్దారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా మహిళల ఆర్థిక ప్రగతికి పాటుపడుతున్నాం. వారి స్వయం ఉపాధికి చేయూత అందిస్తున్నాం. టైలరింగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్‌లో శిక్షణ ఇస్తున్నాం. నడింపల్లిలో 198 మందికి పింఛను అందుతోంది. టిడ్కో కింద 62 గృహాలు, రూ.1.30 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. తల్లికి వందనం పథకం కింద 155 మంది లబ్ధి పొందుతున్నారు. 147 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం అందింది" అని నారా భువనేశ్వరి వివరించారు.

### దేశంలో ఏపీ నెంబర్ వన్‌గా నిలవాలి

"రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశారు. చంద్రబాబు దూరదృష్టితో కుప్పానికి నీటి కష్టాలు తీరాయి. కుప్పంలో ప్రతి గ్రామం పచ్చగా ఉండాలన్నదే ఆయన కోరిక. ఇటీవల కుప్పానికి 7 పరిశ్రమలు వచ్చాయి. త్వరలో మరో 8 సంస్థలు రాబోతున్నాయి. గత ఐదేళ్లలో ప్రజలు భయం గుప్పిట్లో బ్రతికారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గంజాయిపై ఉక్కుపాదం మోపారు. మహిళల రక్షణ కల్పించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మేము ఎంత చేసినా కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేము. నేను నిజం గెలవాలి యాత్ర చేసినప్పుడు టీడీపీ కార్యకర్తలు, కుప్పం ప్రజల ఎంతో సహకరించారు. అలాగే...2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు తరపున నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు మీరు నాపై చూపిన అభిమానాన్ని మర్చిపోలేను" అని భువనేశ్వరి పేర్కొన్నారు.

### కృష్ణమ్మకు జలహారతి

తుమ్మిసి పెద్దచెరువు దగ్గర జలహారతి కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అంతకు ముందు శాంతిపురం నుంచి తుమ్మిసి వరకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణికులతో ముచ్చటించారు. భువనేశ్వరి ఆర్టీసీ బస్సు ఎక్కగానే ఆధార్ తప్పనిసరి అని మహిళా కండక్టర్ చెప్పింది. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నావని మహిళా కండక్టర్‌ను భువనేశ్వరి అభినందించారు. ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, నారా భువనమ్మ కుప్పం ప్రజలపై చూపుతున్న అభిమానాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. అంతకుముందు నారా భువనేశ్వరి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి మహిళలతో ముచ్చటించారు. నడింపల్లిగ్రామంలో మహిళలతో సరదాగా కోలాటం ఆడారు. నారా భువనేశ్వరికి గ్రామాల్లో మహిళలు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, టిడిపి మండల అధ్యక్షులు ఉదయ్‌కుమార్, వెంకటరమణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ స్టేడియం ఇక క్రీడావసరాలకే

## అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో మైదానం అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు

విజయవావ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా ఉన్నత ప్రమాణాలతో కొత్త క్రీడా ప్రాంగణం ఏర్పాటుతోపాటు పాత వాటిని ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా విజయవాడ నడిబొడ్డుననున్న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు సంకల్పించింది. 2028 చివరి నాటికి దీన్ని ఆధునీకరించి, 2029లో అంతర్జాతీయ క్రీడలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్), విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్(విఎంసి) సంయుక్తంగా ఈ స్టేడియం అభివృద్ధి, నిర్వహణ చేపటనున్నాయి. పనులకు రూ.53 కోట్లు అంచనా వేయగా, రూ.30 కోట్లతో మొదటి విడత పనులు ప్రారంభిచనున్నారు. ఈ నెలాఖరు కల్లా అధికారులు డీపీఆర్‌ను ప్రభుత్వానికి అందించనున్నారు. స్టేడియంలో ఇకపై ప్రభుత్వ, ప్రైవేటు క్రీడేతర కార్యక్రమాలు ఉండవని అధికార వర్గాలు వెల్లడించాయి. స్టేడియంలో ఇప్పుడున్న కొన్ని నిర్మాణాలను ఆధునీకరించి, మరికొన్ని భవనాలు నిర్మించి అదనపు కోర్టులు, వసతులు అందుబాటులోకి తేవాలని ప్రతిపాదనలున్నాయి. ఇప్పుడున్న శాప్ ప్రధాన కార్యాలయాన్ని తొలగిస్తారు. ఆ స్థలంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ హాల్, బాక్సింగ్ ప్రాక్టీస్ ఎరీనా, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కమర్షియల్ హాల్‌ను నిర్మిస్తారు. స్టేడియంలో సాధనకు 3 సింథటిక్ ఔట్‌డోర్ టెన్నిస్ కోర్టులు ఉన్నాయి. అదనంగా రెండేసి చొప్పున టెన్నిస్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ ఔట్‌డోర్ కోర్టుల నిర్మాణం, ప్రాక్టీస్ కోసం క్రికెట్ నెట్ ఏర్పాటు, స్థలాభావం దృష్ట్యా అవసరం లేనప్పుడు పక్కన పెట్టే గ్యాలరీలు, ప్రధాన స్టేడియం మధ్యలో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ మధ్య ఫుట్‌బాల్ ఫీల్డ్, గ్యాలరీలకు అనుసంధానంగా ఓ వైపు భవనం నిర్మాణం, మొదటి అంతస్థులో మరో సింథటిక్ వార్మప్ ట్రాక్. గ్యాలరీ లకు నేరుగా ప్రధాన స్టేడియం చేరుకునేలా మార్గం ఏర్పాటు చేస్తారు. క్రీడా క్యాంపులకు వీలుగా గ్రౌండ్‌ఫ్లోర్‌లో కిచెన్, డార్మెంటరీ, వసతి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ప్రధాన స్టేడియం గ్యాలరీల కింద ఉన్న గదుల ఆధునీకరిస్తారు.



# జనవరి 4న తెనాలిలో ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్

## మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా

గుంటూరు, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ జనవరి 4న గుంటూరు జిల్లా తెనాలిలో భారీ స్థాయిలో జరుగుతుందని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ (మా ఏపీ) వ్యవస్థాపకులు, సినీ దర్శకుడు దిలీప్ రాజా చెప్పారు. గుంటూరులో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా ఎపి నిర్వహిస్తున్న ఈపోటీల్లో ఆంధ్రప్రదేశ్‌లో నివాసముంటున్న వ్యక్తులకు మాత్రమే పాల్గొనే అర్హత ఉందన్నారు. ఒక్క రూపాయి కూడా ప్రవేశ రుసుం చెల్లించవలసిన అవసరం లేదన్నారు. 15 నిమిషాల నిడివి మించకుండా, ఏ మతాన్ని, కులాన్ని, రాజకీయ పార్టీలను విమర్శించకుండా షార్ట్ ఫిల్మ్‌లను ప్రతిభగల ఆంధ్రులు రూపొందించాలన్నారు. సమాజంపై విషం చిమ్ముతున్న వ్యవస్థలపై గాని, దేశ భద్రత పతిష్టతపై గాని, సృజనాత్మకతతో తమకిష్టమైన కథాంశాలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ దర్శక, నిర్మాతలకు ఉందని నిర్వాహకుడు దిలీప్ రాజా స్పష్టం చేశారు. సూపర్‌స్టార్ కృష్ణ స్మారక ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, మహానటి సావిత్రి స్మారక ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, కొంగర జగ్గయ్య స్మారక తృతీయ బహుమతిగా 20 వేల రూపాయల నగదు, పర్మనెంట్ షీల్డ్, ప్రశంసా పత్రం విజేతలకు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. గుమ్మడి, జమునల పేరుతో కన్సోలేషన్ బహుమతులు అందిస్తామని చెప్పారు. వ్యక్తిగత బహుమతులను గోవిందరాజుల సుబ్బారావు, కాంచనమాల, సభారంజని, ఏవీయస్, వల్లూరి వెంకట్రామయ్య చౌదరి, కన్నెగంటి నాసరయ్య, ఆకుల వెంకయ్య, చక్రపాణి, బొల్లిముంత శివరామ కృష్ణ, మోదుకూరి జాన్సన్ పేరిట విజేతలకు బహుమతులు అందిస్తామని కో కన్వీనర్, సినీదర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. ఎంట్రీలను డిసెంబరు 20లోగా "మా ఏపి "కార్యాలయం, ఆలపాటి నగర్, సుల్తానాబాద్, తెనాలి 522202, గుంటూరు జిల్లా చిరునామాకు పూర్తి చేసిన ఎంట్రీ ఫారంతో షార్ట్ ఫిల్మ్‌ను పెన్‌డ్రైవ్‌లో పంపవలసిందిగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నివాసం ఉంటున్న ఆధార్ కార్డు నఖలును జతపర్చవలసిందిగా శ్రీనివాస్ యాదవ్ వివరించారు. పూర్తి వివరాల కోసంపై చిరునామాలో సంప్రదించవచ్చున్నారు. సమావేశంలో నటుడు మిలటరీ ప్రసాద్, మేకప్ ఉమన్ శిరీష, మోటూరి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దండి

● బ్యాంకు రుణాలు సకాలంలో అందేలా చూడండి ● సెర్ప్ పనితీరుపై సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్




సచివాలయం, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని, వారికి అవసరమైన బ్యాంకు రుణాలను సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం విజయవాడ సెర్ప్ కేంద్ర కార్యాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి శ్రీనివాస్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్‌ల ఏర్పాటుపై అధికారులతో మంత్రి చర్చించారు. రైతుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు వాసన్ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలపై సమీక్షించారు. 202526 ఆర్థిక సంవత్సరంలో లక్ష మంది స్వయం సహాయక సంఘ సభ్యులను మహిళా వ్యవస్థాపకులుగా, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం, కొత్త సంస్థల ఏర్పాటుపై అధికారులతో మంత్రి చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.578.08 కోట్లతో, 39 వేల 371 మంది మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు వ్యాపార సేవా, పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయగా, మిగిలిన లక్ష్యాలను వచ్చే ఏడాది మార్చి లోగా సాధించాలని అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు.

బ్యాంకుల ద్వారా ఈ ఆర్థిక ఏడాదిలో ఇప్పటి వరకు రూ.16,846 కోట్ల రుణాలు ఇవ్వగా, మార్చి 2026లోగా రూ.32 వేల 322 కోట్ల రుణాలు స్వయం సహాయక సంఘాలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెర్ప్ ద్వారా 520 ఎఫ్పీవో (రైతు ఉత్పత్తిదారుల సంఘాలు)లు ఏర్పాటు చేయగా, హైఫర్ ఇంటర్నేషనల్, వాసన్, కాల్గుడి, బ్రెడ్స్ సంస్థల సహకారంతో రైతు ఉత్పత్తి సంస్థలు బలోపేతం చేసి, రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అందించి, రైతులు పండించిన పంటలను, ఎఫ్పీఓ ద్వారా సేకరించి, పంటలను ప్రాసెస్ చేసి, బహిరంగ మార్కెట్ లో విక్రయించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదాయం పెంచే విధంగా పనిచేయాలని సూచించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఈ ఆర్థిక ఏడాదిలో 175 కోట్ల సామాజిక పెట్టుబడి నిధి రుణాలను స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగుపరుచుటకై మంజూరు చేయడం జరిగిందని, సామాజిక పెట్టుబడి నిధి రుణాలు మంజూరు మరియు తిరిగి చెల్లింపు సహా అన్ని వివరాలను ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా చేపట్టినందుకు అధికారులను మంత్రి అభినందించారు. స్వయం సహాయక సంఘ మహిళలను వ్యవస్థాపకులుగా తయారు చేయడానికై, ఐఐఎం విశాఖపట్నంను ఇన్క్యుబేషన్ సెంటర్‌గా భారత ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో, 150 మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు, శాఖా పరంగా అవసరమైన చర్యలను చేపట్టాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ, డిప్యూటి సీఈఓ శ్రీరాముల నాయుడు, స్త్రీనిధి ఎండీ హరిప్రసాద్ తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కొత్తగా 15 న్యూట్రిషన్ కేంద్రాలు

## గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో 11 ఏర్పాటు: మంత్రి సత్యకుమార్

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని ముఖ్యమైన 15 ప్రభుత్వాసుపత్రుల్లో న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్స్ (ఎన్.ఆర్.సి.లు) త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఐదేళ్లలోపు వయస్సు కలిగిన చిన్నారులకు సేవలందుతాయి. ఈ 15లో 11 గిరిజన ప్రాంతాల్లో వస్తాయని పేర్కొన్నారు. వీటన్నిటిలో కలిపి 115 పడకలు చిన్నారులకు అందుబాటులోకి రానున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో 21 ఎన్ఆర్సీలు ఉండగా... వీటిల్లో 340 పడకలు ఉన్నాయని తెలిపారు. ఆశా, ఎ.ఎన్.ఎం.ల నుంచి అందే సమాచారంతో పీహెచ్సీ వైద్యులు పరిక్షలు చేసిన అనంతరం సదరు చిన్నారులను సమీపంలోని ఎన్ఆర్సీలకు పంపుతారు. ఈ కేంద్రాల్లో చిన్నారులు ఎత్తుకు తగ్గ బరువు ఉన్నారా? లేదా అని పరిశీలించి ట్రీట్మెంట్ ఇస్తారు. ఈ కేంద్రాల్లోనే ఉండే న్యూట్రిషన్ కౌన్సిలర్లు చిన్నారులకు ఎలాంటి ఆహారం (ఫీడింగ్) ఇవ్వాలన్న దానిపై చేసిన సిఫారసులు అనుసరించి సిబ్బంది సమకూరుస్తారు. ఇలా 2 వారాలపాటు వైద్యంతోపాటు సమాంతరంగా పౌష్టికాహారం (ప్రొటీన్ రిచ్ ఫుడ్) చిన్నారులకు అందిస్తారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు ఏరియా ఆసుపత్రి, ముంచింగిపట్టు, చింతపల్లి సీహెచ్‌సీల్లో వచ్చే ఈ సెంటర్లలో 10 చొప్పున పడకలు ఉంటాయి. అనకాపల్లి జిల్లా అసుపత్రి, బాపట్ల, పల్నాడు ఏరియా ఆసుపత్రులు, పల్నాడు జిల్లా నరసరావుపేట ఏరియా ఆసుపత్రి, నంద్యాల జిల్లా నంద్యాల బోధనాసుపత్రి, సున్నిపెంట ఏరియా ఆసుపత్రిలో వచ్చే ఈ కేంద్రాల్లో 10 చొప్పున పడకలు ఉంటాయి. ఈ పడకల కోసం ప్రతి ఆసుపత్రిలో ప్రత్యేకంగా వార్డులు ఏర్పడతాయి. పార్వతీపురం జిల్లా సాలూరు, పాలకొండ ఏరియా ఆసుపత్రులు, భద్రగిరి, కురుపాం, చిన్నమరంగి సీహెచ్‌సీల్లో, అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల ఏరియా ఆసుపత్రి, రామవరం సీహెచ్సీల్లో ఉన్న పడకలకు అదనంగా ఐదు చొప్పున ఈ సెంటర్ల కింద రానున్నాయి. 13 బోధనాసుపత్రుల్లో 20 చొప్పున, 8 జిల్లా, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పది చొప్పున పడకలు ఉన్నాయి. వీటి ద్వారా చిన్నారులు ప్రయోజనం పొందుతున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఈ కేంద్రాల కార్యకలాపాలు కొనసాగుతాయి.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య



విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని ప్రాంతంలో రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటులో చట్టం చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న మూడు రాజధానుల కేసులు, ఆర్5 జోన్ కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. రిటనబుల్ ప్లాట్ల సమస్యలను తక్షణమే పరిష్కరించి, హద్దు రాళ్లను వేయాలన్నారు. ప్రైవేటు సంస్థలకు కేటాయించిన స్థలాల్లో పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. రాజధాని రైతులకు వార్షిక కౌలు బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. రాజధాని కోసం ఎంపిక చేసిన 29 గ్రామాల అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని, గత పదేళ్లుగా ఎన్నికలు జరగకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. సిఆర్‌డిఎ అధికారుల నిరక్ష్య ధోరణి, ప్రభుత్వం చూపుతున్న సాగదీత వైఖరి రైతులను తీవ్ర నష్టానికి గురిచేస్తోందన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు కుట్ర



విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్రంతో కుమ్మక్కై విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి విడదల రజిని ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు సిఎం చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, ఉరి బిగించే పని చేస్తున్నారని విమర్శించారు. సిఐఐ సదస్సులో వైట్ ఎలిఫెంట్ వ్యాఖ్యల వెనుక అర్థం అదేనని పేర్కొన్నారు. ప్రైవేటీకరణకు అనుకూలమని చంద్రబాబు సంకేతాలు ఇస్తున్నారని వివరించారు. జగన్ వల్లే గత ఐదేళ్లు ప్లాంటు ప్రైవేటీకరణ ఆగిందని పేర్కొన్నారు. తాము ప్రైవేటీకరణకు వ్యతిరేకమన్నారు. ఇదే విషయాన్ని కేంద్రానికి, ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రూపంలో ఇచ్చామని చెప్పారు. ప్లాంటును కాపాడే మార్గాలను సూచిస్తూ మోడీకి లేఖ కూడా రాశామన్నారు. టిడిపి సపోర్టుతో కేంద్రంలో ఎన్‌డిఎ ఉన్నా.. స్టీల్ ప్లాంటును కనీసం కాపాడే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. ప్లాంటుపై ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ప్లాంటును ప్రైవేటీకరించబోమని ప్రధాని మోడీతో ప్రకటన చేయించాలని రజిని డిమాండ్ చేశారు. రెడ్‌బుక్ పైశాచికత్వానికి వెంకటరెడ్డి అరెస్టు పరాకాష్ట అని మాజీ మంత్రి అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని సిఎం చంద్రబాబు ప్రజల గొంతు నొక్కుతున్నారని విమర్శించారు.

# 'సత్యసాయి'కి ఉరవకొండతో విడదీయరాని బంధం!

● బాబా ధ్యానం చేసిన రాతిగుండుకు మందిరం నిర్మించి పూజలు ● కరిబసవస్వామి పాఠశాలలో 8వ తరగతి చదివిన బాబా ● 14వ యేట ఉరవకొండలో సత్యసాయిగా అవతార ప్రకటన ● సత్యసాయి శత జయంత్యుత్సవం సందర్భంగా 'వార్త' ప్రత్యేక కథనం



సత్యసాయి తన 14వ యేట అవతార ప్రకటన నాటి చిత్రం

ఉరవకొండ, నవంబరు 21 ప్రభాతవార్త: ప్రపంచ దేశాలకు ప్రేమ తత్వాలను చాటుతూ అనేక సేవా కార్యక్రమాల ద్వారా దైవంగా కొలువబడిన భగవాన్ సత్య సాయిబాబాకు ఉరవకొండతో విడదీయరాని బంధం ఉంది. తల్లి దండ్రులు పెట్టిన సత్యనారాయణరాజు పేరుతో పిలువబడి తన 14వ యేట సత్య సాయిబాబాగా ప్రకటించుకుంది ఉరవకొండలోనే. 1926 నవంబర్ 23న జిల్లాలోని పుట్టపర్తిలో పెద వెంకమరాజు, ఈశ్వరాంబ దంపతులకు 4వ సంతానంగా జన్మించిన సత్యనారాయణరాజు దాదాపు యేదాడి పాటు తన విద్యాభ్యాసం ఉరవకొండలోనే సాగించారు. బుక్కపట్నంలోని ఎలిమెంట్రీ పాఠశాలలో చదువుతున్న సత్యనారాయణ రాజు 1943-44 విద్యా సంవత్సరంలో 1-7-1943లో పట్టణంలోని స్థానిక కరిబసవస్వామి బోర్డు ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో అడ్మిషన్ (సంఖ్య: 422) పొందారు. పాఠశాలలో పండితుడిగా పనిచేస్తున్న సోదరుడు శేషమరాజు వద్ద ఉండి ఆయన విద్యాభ్యాసం కొనసాగించారు. ఆసమయంలోనే మౌనంగా ఉండటం, తనకు ఇష్టమైనప్పుడు పాఠశాలకు సమీపంలోని అబ్కారి ఇన్‌స్పెక్టర్ బంగళా ఆవరణంలోని పెద్ద రాతి గుండుపై కూర్చునేవారని చెబుతారు. 1940 అక్టోబర్ 20న పాఠశాలకు వెళ్లిన ఆయన తిరిగి వస్తూ ఇంటి వద్దకు రాగానే తన చేతిలోని పుస్తకాల సంచిని ఇంటిలోపలికి విసిరేసి "మాయ వీడినది, నేను సత్యనారాయణుడను కాను సత్యసాయి బాబాను నేను నా కర్తవ్యాన్ని నిర్వహించాల్సి వుంది..నన్ను నా భక్తులు పిలుస్తున్నారు.. నేను వెళ్తున్నానంటూ" వెళ్లి అబ్కారి ఇన్‌స్పెక్టర్ బంగళా ఆవరణలోని రాతి గుండుపై కూర్చుండిపోయారు. 14 సంవత్సరాల బాలుడు ఈవిధంగా మాట్లాడటం చూసి శేషమరాజు భార్య ఆశ్చర్యం చెంది వారించేందుకు యత్నించారు. అయితే ఆయన ఎంతవారించినా వినకుండా వెళ్లి రాతి గుండుపై ధ్యానంలో మునిగిపోయారు. భవ బంధాలు వీడి తన భక్తుల కోసం నిర్వహించాల్సిన కర్తవ్యం కోసం వెళ్తున్నానని వెళ్లిన ఆయన విషయం ఉరవకొండ ప్రజలకు తెలిసి భక్తులు మెల్ల మెల్లగా ఆయన కూర్చున్న స్థానం వద్దకు చేరుకోసాగారు. మానవజాతిని అసత్యం వైపు నుండి సత్యంవైపుకు, చీకటి నుండి వెలుగువైపుకు నడిపించే గురుచరణములను పూజించి దుర్భరమైన సంసార సాగరాన్ని దాటడానికి ప్రయత్నించడని ప్రభోదిస్తూ తొలిసారిగా 'మానస భజరే గురు చరణం' అన్న భజన గీతాన్ని భక్తులతో ఆలపింప చేశారని చెబుతారు.

సత్యనారాయణరాజు ఇంటి నుండి వెళ్లిపోయి అవతార ప్రకటన చేసిన విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు ఉరవకొండకు చేరుకొని బాబాను ఒప్పించి పుట్టపర్తికు పిలుచుకెళ్లారు. నాటి నుండి సత్యసాయి మహానిర్యాణం పొందే వరకు ఒక్కసారి కూడా ఉరవకొండకు రాకపోవడం విశేషం. బాబా నివశించిన ఇళ్లు పూర్తిగా శిధిలమైపోగా కొన్నేళ్ల క్రితం పునఃనిర్మించారు. బాబా ధ్యానం చేసిన గుండుకు మందిరం నిర్మించి బాల సాయిబాబా విగ్రహాన్ని కొలువుదీర్చి నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో భజన మందిరాన్ని ఏర్పాటుచేసి భజనలు కొనసాగిస్తున్నారు.



# నేడే సత్యసాయి వర్సిటీ 44వ స్నాతకోత్సవం

పుట్టపర్తి రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త: సత్యసాయి శతజయంతి ఉత్సవాలలో భాగంగా నేడు శ్రీ సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ 44వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో సాయంత్రం 04:00 గంటలకు జరుగనుంది. ఈ స్నాతకోత్సవంలో ఏపీజే అబ్దుల్ కలాం గోల్డ్ మెడల్, గురుగుల రామకృష్ణారావు గోల్డ్ మెడల్, ఆర్‌వి జానకి రామయ్య గోల్డ్ మెడల్, మొదలగు విశిష్ట గోల్డ్ మెడల్‌లను విద్యార్థులకు అందించనున్నారు. ఈ స్నాతకోత్సవంలో 20 బంగారు పతకాలను. 18 పి.హెచ్.డి పట్టాలను, 526 డిగ్రీ పట్టాలను విద్యార్థులకు అందజేయనున్నారు. ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ పాల్గొంటారు. ఆయన మధ్యాహ్నం 03:45 నిమిషాలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుండి 03:50 నిమిషా లకు ప్రశాంతి నిలయంలో సత్య సాయి మహా సమాధిని దర్శించుకుని, 4 గంటలకు స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ప్రసంగించనున్నారు. అనంతరం సాయి కుల్వంత్ సభ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# 'వ్యర్థాల' విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లలో యూనిట్ ధర ఖరారు

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో విజయవాడ, తిరుపతిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లలో యూనిట్ విద్యుత్తు ధరను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. రోజూ 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల తిరుపతి ప్లాంట్‌లో యూనిట్ ధర రూ.7.95గా నిర్ణయించారు. 15 మెగావాట్ల సామర్థ్యం గల విజయవాడ ప్లాంట్‌లో యూనిట్ ధర రూ.7.50గా నిర్ణయిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# త్వరలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు



- సాధ్యమైనంత త్వరగా వర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీ
- విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలు, జెండాలను అనుమతించం
- విద్యార్థి, యువజన సంఘాల నాయకుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో విద్యార్థి, యువజన సంఘాల జెఎసి నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 11 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని విద్యార్థి, యువజన సంఘ నాయకులు మంత్రి లోకేష్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థి సంఘ నాయకులకు ఆయా విద్యాసంస్థల పనివేళలు పూర్తయిన తర్వాత రాజకీయేతర సమస్యలపై చెప్పుకోవ డానికి ప్రత్యేక వేదికపై అవకాశమిస్తామని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లిస్తామని, ఈ విషయంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడితెస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు సుమారు రూ.4,200 కోట్ల రూపాయలు పెండింగ్‌లో పెట్టిందని, ఆ సొమ్మును కూడా ఆర్థిక వెసలుబాటు చూసుకొని దశలవారీగా చెల్లిస్తామని తెలిపారు. విద్యార్థి సంఘాలు కళాశాలల్లో నిర్వహించే యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ కు సహకరిస్తామని అన్నారు. అపార్ ఐడితో అనుసంధానం ద్వారా విద్యార్థుల బస్ పాస్‌ల జారీకి సులభతరమైన విధా నాన్ని తీసుకువస్తామని తెలిపారు. రాష్ట్రంలోని కళాశాలలు, యూనివర్సిటీల్లో రాజకీయ ప్రసంగా లను ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు.
ఈసారి కళాశాలల్లో అడ్మిషన్లు ఆలస్యం కాకుండా తగుచర్యలు చేపడతామని అన్నారు. వచ్చే ఏడాది కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లకు సంబంధించిన షెడ్యూలును ఈ ఏడాదే ప్రకటిస్తామని, షెడ్యూలు ప్రకారమే సెట్ ల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ యూనివర్సిటీల్లో మిగిలినపోయిన సీట్లకు నేరుగా అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని విద్యార్థి సంఘ నేతలు కోరగా, బేసిక్ ఎగ్జామినేషన్ పాస్ కావాల్సిం దేనని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో 4,300 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, న్యాయపరమైన చిక్కులను అధిగమించి సాధ్యమైనంత త్వరగా వాటిని భర్తీచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
విద్యార్థి యువజన సంఘాల జెఏసి మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చిన సమస్యల వివరాలిలావున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి. విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘ నాయకుల ప్రవేశాన్ని నిషేధిస్తూ విడుదల చేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలి. డిగ్రీ ఆన్ లైన్ అడ్మిషన్లను రద్దుచేసి ఆఫ్ లైన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. పేదవిద్యార్థులకు పిజి విద్యను దూరంచేసే జిఓ నెం. 77ని రద్దుచేయాలి. కామన్ పిజి సెట్ విధానాన్ని రద్దుచేసి ప్రతి యూనివర్సిటీకి ప్రత్యేకంగా ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించాలి. పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటును నిర్మించే జిఓ నెం.107, 108లను రద్దుచేయాలి. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలి. గత ప్రభుత్వం మూసివేసిన 2వేలకు పైగా పాఠశాలలను పునః ప్రారంభించాలి. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి. ఇటీవల కాలంలో సంక్షేమ హాస్టళ్లలో సంభవిస్తున్న ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, కమాటీ, వాచ్ మెన్ పోస్టులను భర్తీ చేయాలి. యూనివర్సిటీలు, కళాశాలల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలి. గత ప్రభుత్వం విద్యార్థి సంఘ నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఎపి విద్యార్థి యువజన సంఘాల జెఎసి నాయకులు విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో విఎంఆర్ డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్, శాప్ చైర్మన్ రవినాయుడు, కె.శివారెడ్డి, బి.నాజర్ జీ, జి.వాలరాజు (ఎఐఎస్ఎఫ్), కె.ప్రసన్న, పి.రామ్మోహన్ (ఎస్ఎఫ్ఐ), భాస్కర్, వినోద్ (పిడిఎస్ యు), వి.శ్రీనివాసరావు (ఎన్ఎస్ యుఐ), ఎల్.భానుసూరి (పిడిఎస్ఓ), జి.రామన్న, వై.రాము (డివైఎఫ్ఐ), పి.రాజేంద్రబాబు, యుగంధర్ (ఎఐవైఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రుల సంక్షేమానికి ప్రాధాన్యం

**వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



విజయవాడ, నవంబరు 21 ప్రభాత వార్త: ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా గంగపుత్రులందరికీ రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, గంగపుత్రుల జీవనోపాధి, వారి కుటుంబాల భద్రత కోసం కూటమి ప్రభుత్వం అచంచల కట్టుబాటుతో పనిచేస్తోందని తెలిపారు. సముద్రాలు, నదులు, చెరువులు లాంటి ప్రకృతి సంపదలపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న లక్షలాది కుటుంబాల కోసం కూటమి ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో పనిచేస్తోంది. మత్స్య ఉత్పత్తిని అభివృద్ధి చేయడమే కాక, ఈ రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు, మత్స్యకారుల ఆదాయాన్ని పెంపొందించేందుకు, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత ఈ మూడు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టే చర్యల ద్వారానే నీలి విప్లవం నిజస్వరూపం దాల్చుతుంది. రాష్ట్రంలో ఆక్వా రంగం మరింత పురోగమించేలా, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారుల పట్ల ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం మాట నిలబెట్టుకుని, వేట నిషేధకాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10,000 భృతిని కూటమి ప్రభుత్వం రూ.20,000కు పెంచినట్లు తెలిపారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా ఈ మొత్తం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు మొత్తం రూ.259 కోట్ల ఆర్థిక లాభం కల్పించామని పేర్కొన్నారు. కేవలం వేట నిషేధ కాలంలో ఆర్థిక సాయం ఇవ్వడం మాత్రమే కాకుండా, వలసలు వెళ్లే మత్స్యకారులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. దీర్ఘ తీరరేఖ కలిగిన రాష్ట్రం కావడంతో తీరం అభివృద్ధి ద్వారా మత్స్యకార కుటుంబాలకు స్థిరమైన ఆర్థిక భద్రత కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో మత్స్య పరిశ్రమ సమగ్ర అభివృద్ధే లక్ష్యమని, కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ఆక్వా రంగానికి ఊతమిచ్చే విధంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. ఆక్వా రైతులకు విద్యుత్ టారిఫ్ తగ్గించి, రంగం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. తీవ్ర తుఫానులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో మత్స్యకారుల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ముందస్తు చర్యలు, హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేసినట్లు తెలిపారు. మత్స్య సంపద ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబడటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఇందుకు అనుగుణంగా వ్యాపార అవకాశాల వృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని, తీర ప్రాంత ప్రజలు తమ పరిధిలో వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యంపై శ్రద్ధవహించి, సామాజిక ఆర్థిక రంగాలలో ఉన్నతి సాధించాలని కోరారు. సముద్రమే జీవనోపాధిగా చేసుకున్న గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి అభివృద్ధి, భద్రత, ఆత్మగౌరవం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలు అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.



# బంగ్లాదేశ్‌లో భూకంపం.. బెంగాల్‌లోనూ ప్రకంపనలు

**కోల్‌కతా, నవంబరు 21:** బంగ్లాదేశ్‌లో సంభ వించిన భూకంపం పశ్చిమ బెంగాల్‌ను వణికిం చింది. ఈ ఉదయం కోల్‌కతాతో పాటు రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో భారీ భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురై ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భారత కాలమానం ప్రకారం ఉదయం 10:08 గంటలకు ఈ ప్రకంపనలు సంభవిం చాయి. బంగ్లా దేశ్‌లోని నర్సింగ్ది ప్రాం తానికి 13 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.2గా నమోదైంది. భూమికి కేవలం 10 కిలోమీటర్ల లోతులోనే భూకంపం రావడంతో ప్రకంపనల తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ ఆకస్మిక పరిణా మంతో కోల్‌కతా, దాని శివారు ప్రాంతాల్లోని ప్రజలు భయంతో వణికిపోయారు. అపార్ట్‌మెంట్లు, ఆఫీసుల్లో ఉన్నవారు వెంటనే భవనాలను ఖాళీ చేసి సమీపంలోని ఖాళీ ప్రదేశాలకు చేరుకున్నారు. నేను ఆఫీస్ కాన్ఫరెన్స్ కాల్‌లో ఉండగా అకస్మాత్తుగా సోఫా కదిలింది. కొన్ని క్షణాల్లోనే అది భూకంపమని అర్థమైంది. ఇంత బలమైన ప్రకంపనలు రావడం నా జీవితంలో ఇదే తొలిసారని బారానగర్‌కు చెందిన ప్రియాంక చతుర్వేది తెలిపారు. అలీపూర్‌కు చెందిన 75 ఏళ్ల రవీంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రకంపనలు 30 సెకన్లకు పైగా కొనసాగాయి. మొదట నాకు కళ్లు తిరుగుతున్నాయేమోనని కుటుంబసభ్యులు అన్నారు, కానీ అది భూకంపమేనని తర్వాత స్పష్టమైందని చెప్పారు. అయితే, ఈ భూకంపం వల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదని పశ్చిమ బెంగాల్ విపత్తు నిర్వహణ శాఖ ప్రాథమికంగా వెల్లడించింది. అధికారులు పరిస్థితిని నిశితంగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. అయితే బంగ్లా దేశ్‌లో సంభవించిన భూకంపం రిక్టర్ స్కేలుపై 5.7గా నమోదయింది. ముగ్గురు చనిపోయారు. మరో పదిమంది తీవ్ర గాయాలపాలయినట్లు బంగ్లా ప్రభుత్వం ప్రకటించింది.

# ఐ బొమ్మ రవికి పోలీసుల షాక్

## మరో నాలుగు కేసులు నమోదు



**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అనేక భాషల సిని మాలు, ఓటిటి కంటెంట్లను పైరసీ చేసి, బెట్టింగ్ యాప్‌లతో జతకట్టి కోట్ల రూపాయలు సంపాదించిన ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవికి పోలీసులు గట్టి షాక్ ఇచ్చారు. ఇతనిపై ఇప్పటికే సైబర్ క్రైం పోలీసులు న మోదు చేసిన కేసుకు అదనంగా మరో నాలుగు కేసులను తాజాగా నమోదు చేశారు. ఇప్పటికే మొదటి కేసులో రవిని అరెస్టు చేసి జైలుకు తరలిం చి, కస్టడీకి తీసుకుని విచారిస్తుండగా మిగతా నాలుగు కేసుల్లోనూ అరెస్టు చేయాలని పోలీసులు నిర్ణయించారు. దీంతో పాటు ఆయా కేసుల్లో నిం దితుడిని కస్టడీలోకి తీసుకుని విచారించాలని పోలీసులు నిర్ణయించి ఈ మేరకు శుక్రవారం నాడు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మొద టి కేసు పైరసీకి సంబంధించినది కాగా రెండవ కేసు సినీ నిర్మాతలు ఇచ్చిన ఫిర్యాదు కారణంగా నమోదు చేశారు. మిగతా మూడు కేసులు బెట్టింగ్ యాప్‌లతో జత కట్టడం, ప్రజల డాటా చోరీ చేయడం, వీటిని ఇతరులకు అమ్మడంపై నమోదయ్యాయి.

### ముగిసిన రెండోరోజు విచారణ

ఇదిలా ఉండగా పైరసీ కేటుగాడు రవి రెండవ రోజు కస్టడీ శుక్రవారం ముగిసింది. కోర్టు ఆదేశాలతో రవిని ఐదు రోజుల కస్టడీ విచారణ కోసం గురువారం నాడు సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకోవడం తెలిసిందే. ఈ విచారణ సోమవారం వరకు కొనసాగనుంది,
కాగా రెండవ రోజు విచార ణలో సినీ పైరసీలో రవికి సహకరించిన వారు ఎవరు...? ఇతను ఒక్కడే ఇదంతా చేశాడా...? ఇం కా ఎవరైనా ఇతని వెంట వున్నారా...? ఇందు కు కావలసిన సాంకేతిక సహకారం అందించిన వారు ఎవరు...? ఇతని నెట్‌వర్క్ ఏ ఏ ప్రాంతాలకు విస్తరించి వుంది...? ఇందులో వున్న వారు ఎవరు..? విదేశాలకు క్రిప్టో కరెన్సీ ద్వారా డబ్బులు ఎలా తరలించాడు...? కరేబియన్ దీవుల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యాలయంలో ఇతనితో పాటు ఎవరెవరు వున్నారు...? వంటి అంశాలను సిసిఎస్ అధికారులు రవి నుంచి అడిగి తెలుసుకున్నారు. రెండవ రోజు విచారణ కూడా ఆరు గ ంటల పాటు సాగింది.

# కలసిరాని కాలం.. అరటి తీరు ఘోరం

## అరటి రైతు ఆవేదన.. పట్టింపులేని నివేదన

**ఉత్తరాదిన పెరిగిన వేళ.. దక్షిణాదిర తరిగిన వెల**

**రెండో, మూడో పంటలు మట్టిపాలే..!**

**అనంతపురం జిల్లాలో కౌలు కూడా దక్కని దుస్థితి**



తాడిపత్రి, నవంబరు 21 ప్రభాతవార్త: పంటః అరటి, జిల్లాలో సాగు విస్తీర్ణంః సుమారు 35 వేల ఎకరాలు, తాడిపత్రి ప్రాంతంలో సాగు విస్తీర్ణంః2,600 ఎకరాలు, ఎకరాకు పెట్టుబడిః రూ.1.5 లక్షలు, దిగుబడిః 20 టన్నులు, టన్ను ధరః రూ. 8 వేలు. ప్రతిఫలంః సొంత భూమి ఉన్న రైతులకు అరకొర గిట్టుబాటు, కౌలు రైతులకు రూ. 25 వేల నుంచి 30 వేల వరకు నష్టం. విపణిలో డజను(1.5 కిలో) అరటిపండ్లుః రూ.45లు, అంటే కిలో రూ.30లు లెక్కన టన్నుః30 వేలు. కానీ రైతుకు దక్కుతోంది: రూ.3 వేలు నుంచి రూ. 8 వేలు మాత్రమే. అంటే అన్నదాత నుంచి అమ్మకందారుని వద్దకు వచ్చే సమయానికి టన్నుకు దాదాపు రూ.20 వేల నుంచి రూ.27 వేలు దళారులు మింగేస్తున్నారన్న మాట. మొక్కల్లో మోసం. పెనుభారంగా మారిన పెట్టుబడులు. పీడించే చీడపీడలు. ఆపై ప్రకృతి చిన్నచూపు. ఇలా అన్నింటిని జయించి రేయింబవళ్లు కంటికి రెప్పలా కాపాడి అన్నదాతలు పండించిన పంటలకు ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగా ఆశించిన ధర లభించడం లేదు. జిల్లాలో అరటి దిగుబడులకు కొద్ది రోజులుగా తగ్గుతున్న ధరలు అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. కష్టానికి తగ్గ ఫలితం దక్కని కర్షకులు కంటిమీద కునుకులేక తల్లడిల్లుతున్నారు. కలసిరాని కాలం.. జూదంలా మారిన వ్యవసాయం. రెక్కల కష్టానికి ఫలితం అప్పులు.. అవస్థలు. ఇలాంటి పరిస్థితుల్లోనూ తమకు తెలిసింది వ్యవసాయమే కావడంతో కర్షకులు వేరే దారిలేక కష్ట నష్టాలను భరిస్తూ సాగునే నమ్ముకొని ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అరటి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. గిట్టుబాటు ధర లేక కంటికి రెప్పలా కాపాడుకున్న అరటి పంటను కళ్లెదుటే కూల్చేసుకుంటున్నారు. జిల్లాలో దాదాపు 35 వేల ఎకరాలు, ముఖ్యంగా తాడిపత్రి ప్రాంతంలో కూడా దాదాపు 2,600 ఎకరాల్లో అరటి సాగు చేసిన రైతుల వేదన అరణ్య రోదనగా మారింది.

### జిల్లాలో కౌలు కూడా దక్కని దుస్థితి

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 35 వేల ఎకరాల్లో అరటి సాగు చేయగా రెండో పంటకు రూ.175 కోట్లు పెట్టుబడికి ఖర్చయ్యింది. రెండో పంట ఎకరాకు సగటున 20 టన్నుల దిగుబడి వంతున 7 లక్షల టన్నులు రాగా..టన్ను రూ. వెయ్యి ధర కూడా పలకడం లేదు. ఒకవేళ ఆ మాత్రమైనా పలుకుతుంటే వచ్చే రాబడి రూ.70 కోట్లు. అన్నదాతలకు ఎకరాకు మిగులుతోంది కేవలం రూ.20 వేలు. రూ.1.5 లక్షలు పెట్టిన చోట రూ.20 వేలు మిగిలితే రైతు ఏ రీతిన బయట పడాలని రైతు సంఘాల నాయకులు వాపోతున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రెండో, మూడో పంటకు గిరాకీనే లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి, రెక్కల కష్టం మట్టిపాలు కావాల్సిందేనని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరిలో 50 శాతం పైగా కౌలు రైతులే. కౌలు ధర కూడా దక్కడం లేదు. ఇక రెండో పంటయితే ఆ రాబడి కూడా గగనమే. గతేడాది ఇదే సమయంలో పలికిన ధర రూ.20 వేలు కాగా ఆ లెక్కన రైతులకు రాబడి రూ. 1,400 కోట్లు రావాల్సి ఉంది. కానీ నేటి ధరలతో పోల్చితే అది గగనమే. అంతా సవ్యంగా ఉంటే జిల్లా వ్యాప్తంగా అన్నదాతలకు రెండో పంటకు రూ.6 వేలు టన్ను పలికినా రూ.420 కోట్లు మిగిలేది. అంటే వారు గతేడాదితో పోల్చితే నష్టపోతోంది సుమారు. 350 కోట్లు. తాడిపత్రి ప్రాంత రైతులైతే 2,600 ఎకరాలకు దాదాపు రూ.31 కోట్లు అంటే మొత్తం జిల్లా వ్యాప్తంగా పోల్చుకుంటే 10శాతం ఇక్కడి రైతులే నష్టపోతున్నారన్నమాట.

### అధిక దిగుబడే అన్నదాతలను ముంచుతోందా..!

ఈ ఏడాది అనంతపురం జిల్లాలో 30 శాతం సాగు విస్తీర్ణం పెరగడం, మహారాష్ట్ర,ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాల్లో అరటి సాగు, దిగుబడి పెరగడంతో ఈ పరిస్థితి తలెత్తుతోందని అధికారులు చెబుతున్నారు. అనంతపురం జిల్లా నుంచి అరటి ఎక్కువగా ఢిల్లీకి ఎగుమతి అవుతూ ఉంటుంది. ఉత్తరాది రాష్ట్రాల నుంచి డిల్లీకి అరటి వెళుతుండటంతో మన జిల్లా అరటికి డిమాండు తగ్గిందని, దీంతో స్థానిక మార్కెట్ మీదనే రైతులు ఆధారపడాల్సి వస్తోందని యంత్రాంగం అభిప్రాయపడుతోంది. రెండో పంట, మూడో పంటలో నాణ్యత తగ్గిందని, అదే సరుకు మహారాష్ట్రలో నాణ్యత బాగా ఉండటంతో మన అరటికి డిమాండు తగ్గుతోందనే వాదన వ్యాపారుల్లో బలంగా వినిపిస్తోంది. బయట టన్ను రూ.25 వేలు పలుకుతోంటే ఇక్కడ కనీసం రూ. 6 వేలైనా చెల్లించకపోతే ఎలా అని అనంతపురం జిల్లా కలెక్టర్ వ్యాపారులపై అసహనం వ్యక్తం చేయడం అన్నదాతల దీనావస్థకు నిదర్శనమని చెప్పవచ్చు.

# స్కానింగ్ సెంటర్లపై నిరంతర తనిఖీలు

**ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా**



విజయవాడ (గన్నవరం), నవంబరు 21 ప్రభాతవార్త: గర్భస్థపిండం లింగనిర్ధారణ నివారించేందుకు స్కానింగ్ కేంద్రాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయటంతోపాటు, తనిఖీలు ముమ్మరం చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గర్భస్థపిండ లింగనిర్ధారణ నిషేధ చట్టం, ఏఆర్‌టి-సరోగసి చట్టాల అమలుపై శుక్రవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈకమిటీ చైర్మన్ లక్ష్మీశా మాట్లాడుతూ గర్భస్థపిండం లింగనిర్ధారణ నిషేధచట్టాన్ని పకడ్బందిగా అమలు చేసేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు వస్తే వెంటనే విచారించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈచట్టాన్ని ప్రజలకు వివరించి వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఈచట్టాన్ని సక్రమంగా అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. జిల్లాలో అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించేందుకు కొత్తగా స్కానింగ్ సెంటర్‌ల ఏర్పాటుకు 12 దరఖాస్తులు రాగా, 13 రెన్యూవల్ దరఖాస్తులు, 19 మార్పులు చేర్పులకు సంబందించిన దరఖాస్తులను పరిశీలించిన కమిటీ ఆమోదించింది. సరోగసి దరఖాస్తులు 4 రాగా వాటిని కమిటీ అమోదించింది. స్కానింగ్ కేంద్రాల ఏర్పాటు, రెన్యూవల్, మార్పులు చేర్పులకు సంబందించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం కమిటీకి నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. సుఖప్రసవానికి యోగా ఆసనాలు పోస్టర్‌ను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లాన్యాయమూర్తి ఏ.సత్యానంద్, డియంహెచ్ఓ డాక్టర్ యం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కారుబాంబు పేలుడు కేసులో మరిన్ని సంచలన విషయాలు

**బాంబుల తయారీని బిర్యానీగా, దాడులను దావత్‌గా కోడ్ భాషగా మార్చిన ఉగ్రవాదులు**

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ఢిల్లీలో జరిగిన కారు బాంబు దాడులకు సంబంధించి మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూశాయి, ఈ దాడి ఆత్మాహుతి దాడిగా దర్యాప్తు సంస్థలు నిర్ధారించడం తెలిసిందే. కాశ్మీర్‌కు చెందిన వైద్యుడు ఉమర్ నబీ ఆత్మాహుతి బాంబర్‌గా మారి ఈ దాడికి తెగబడడం విదితమే. ఈ దాడిలో 13 మంది మరణించగా 25 మంది గాయపడ్డారు. ఈ దాడి జరిగి రెండు వారాలు కావస్తుండగా దీనికి సంబంధించి పలువురు నిందితులు పట్టుబడగా వీరిని విచారిస్తుండగా రోజుకో విషయాలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా దీనికి సంబంధించి మ రిన్ని సంచలన విషయాలు రట్టయ్యాయి. ఈ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు బాంబుల తయారీని బిర్యానిగానూ దాడులను ధావత్‌గానూ కోడ్ భాష లో వాడినట్లు దర్యాప్తు సంస్థలు తేల్చాయి. ఈ కోడ్ భాషలు తెలంగాణ యాసతో పోలి వుండడంతో కారు బాంబు పేలుడుకు తెలంగాణకు ఏదైనా సం బంధం వుందా...? అనే కోణంలో విచారణ జరిగినా దీనిపై ఎలాంటి ఆధారాలు పోలీసులకు లభించలేదు. ఈ నేపథ్యంలో మరింత లోతుగా విచారించగా ఈ దాడికి కారణమైన జైష్ ఏ మహమ్మద్ ఉగ్రవాదులు బాంబుల తయారీని కోడ్ భాషలో బిర్యానీగా పిలుచుకున్నారు. దాడులకు దావత్‌గా నామకరణం చేశారు. కారు బాంబు పేలుడుకు కారకులైన హరియాణాలోని అల్‌ఫలా యూనివర్సిటీ వైద్యులకు పాక్ కేంద్రంగా పనిచేసే జైష్ ఏ మహమ్మద్ ఉగ్రవాదులు ఆన్‌లైన్ ద్వారా బాంబుల తయారీని నేర్పించినట్లు తేలింది. ఇందుకోసం కాశ్మీర్‌కు చెందిన కొందరు ఉగ్రవాదులు సహ కరించినట్లు వెల్లడయ్యింది. ఢిల్లీ సహా దేశ వ్యాప్తంగా పలుచోట్ల దాడులకు ఉగ్రవాదులు 200 శక్తివంతమైన బాంబులను సిద్ధం చేసినట్లు తేలింది. ఇందులో కొన్నింటిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకోగా మిగతావి ఇంకా పట్టుబడలేదు. వీటి కోసం కాశ్మీర్‌తో పాటు హరియాణా, ఢిల్లీలలో గాలిస్తున్నారు.




# అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), నవంబరు 21, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ లోని హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జీహెచ్‌ఎంసి అధికారులు నోటీసులు జారీ చేశారు. పూర్తిస్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ అధికారులు ఈ నోటీసులు అందించారు. ఈ రెండు స్టూడియోలు ట్రేడ్ లైసెన్స్ ఫీజు తక్కువ చెల్లిస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ గుర్తించింది. హీరో అక్కినేని నాగార్జునకు చెందిన అన్నపూర్ణ స్టూడియోస్‌కు చెందిన ట్రేడ్ లైసెన్స్ వివరాలు పరిశీలించగా కేవలం రూ.49వేలు ఫీజు చెల్లిస్తున్నట్లు తేలింది. అన్నపూర్ణ స్టూడియోస్ విస్తీర్ణాన్ని పరిశీలించగా 1.92లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తుండగా కేవలం 8100 చదరపు అడుగులకే ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లిస్తున్నారని తేలింది. దీంతో 1.92ల క్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్వాహకులు ట్రేడ్ లైసెన్స్ ఫీజుగా రూ.11.52లక్షలు చెల్లించాలంటూ జీహెచ్ ఎంసీ సర్కిల్-18 డీఎంసీ సమ్మయ్య నోటీసులు అందించారు. జూబ్లీహిల్స్ లోని రామానాయుడు స్టూడియో 68,270 చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తుండగా కేవలం 1900 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే వ్యాపారం చేస్తున్నామంటూ యేటా రూ.7600 ట్రేడ్ లైసెన్స్ ఫీజుగా చెల్లిస్తున్నారని తేలింది. దీంతో రూ. 2.73 లక్షల ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ రామానాయుడు స్టూడియోస్ నిర్వాహకులైన సురేష్ ప్రొడక్షన్స్ సంస్థకు నోటీసులు అందజేశారు. డబ్బులు చెల్లించాలంటూ ఆయా సంస్థలకు నోటీసులు ఇచ్చామని సమ్మయ్య వివరించారు.

### వరల్డ్ ఛాంపియన్ నిఖత్‌జరీన్‌కు డిజిపి అభినందన

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** యుపిలోని నోయిడాలో జరిగిన ప్రపంచ మహిళా బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ స్పెషల్ పోలీసు డిఎస్‌పి బాక్సర్ నిఖత్ జరీన్‌ను డిజిపి శివధర్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు ఒక ప్రకట న విడుదల చేస్తూ నిఖత్ జరీన్ విజయం పోలీసు శాఖకు గర్వకారణమని కొనియాడారు. ఈ విజయం నిఖత్ జరీన్ శక్తి, సామర్థ్యాలకు, అంకిత భావానికి నిదర్శనమని డిజిపి తెలిపారు. ఆమె సాధించిన విజయం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని, సాటి క్రీడాకారులకు ఆదర్శంగా వుంటుందని డిజిపి తెలిపారు. భవిష్యత్తులో నిఖత్ జరీన్ మరిన్ని విజయాలను అందుకోవాలని డిజిపి ఆకాంక్షించారు.

# నేడే సౌతాఫ్రికాతో కీలక పోరు





## రిషబ్ కెప్టెన్సీలో ఆరుగురు స్పెషలిస్ట్‌లు

### చావోరేవో తేల్చుకోనున్న టీమిండియా

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో చావోరేవో తేల్చుకునేందుకు టీమిండియా సిద్ధమైంది. సిరీస్‌లో 0-1 తేడాతో వెనుకబడిన భారత జట్టు గౌహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో రెండో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ టీమిండియాకు డూ ఆర్ డై మ్యాచ్ అవుతుంది. సిరీస్‌ను కాపాడుకో వాలంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ మ్యాచ్ గెలవాల్సిందే. ఈ నెల 22 నుండి మొదలయ్యే ఈ రెంటో టెస్టు మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్‌ను 1-1తో సమం చేయాలని రిషబ్ పంత్ కెప్టెన్సీలోని టీమిండియా పట్టుదలతో ఉంది. ఇక భారత్ దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగే ఈ రెండో టెస్టు ప్రత్యేకంగా నిలవనుంది. ఈశాన్య ప్రాంతంలో సూర్యోదయం త్వరగా ఉండటంతో ఆట ప్రారంభ సమయం, విరామాలు మారనున్నాయి. ఉదయం 9 గంటలకే తొలి బంతి పడనుంది. చలికాలంలో సూర్యకాంతి త్వరగా తగ్గిపోవడంతో రోజుకు 90 ఓవర్లు పూర్తి చేయడానికి బిసిసిఐ ఈ మార్పులు చేసింది. ఇది భారత టెస్టు క్రికెట్‌లో ఇలాంటి షెడ్యూల్‌తో మ్యాచ్ జరగడం కూడా మొదటిసారి. కాగా ఈ సిరీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పి కారణంగా దీనికి దూరంగా ఉన్నాడు. శుభ్‌మన్ స్థానంలో రిషబ్ పంత్‌ను తాత్కాలిక కెప్టెన్‌గా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నియమించింది. అయితే తుది జట్టులో గిల్ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారన్నది మాత్రం ప్రశ్నార్థ కంగా మిగిలింది. మరోపక్క ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంపిక చేయడంలో గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు మేనేజ్‌మెంట్‌కు కొన్ని ముఖ్యమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో సాయి సుదర్శన్ లేదా నితీష్ కుమార్‌లలో ఒకరికి అవకాశం దక్కవచ్చు. అదనపు స్పిన్నర్ అక్షర్ పటేల్‌ను బెంచ్‌కు పరిమితం చేసే అవకాశం ఉంది. మ్యాచ్‌కు ముందు జరిగిన నెట్ ప్రాక్టీస్‌లో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ మాత్రమే పాల్గొన్నారు. గిల్ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుని టెస్ట్‌లో ఆడాలనుకున్న ప్పటికీ, జట్టు యాజమాన్యం అతని భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎటువంటి రిస్క్ తీసుకోవ డానికి సిద్ధంగా లేదు.

ఈ మ్యాచ్‌లో ఆరుగురు స్పెషలిస్టు బ్యాటర్లు, ఇద్దరు సీమర్లు, ముగ్గురు స్పిన్నర్లతో టీమిండియా బరిలోకి దిగబోతోంది. గుహవాటిలో గెలవాలంటే ఇదే సరైన కాంబినేషన్‌గా భావిస్తోంది. దీంతో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను తప్పించే అవకాశాలు ఉన్నాయి. బ్యాటింగ్, బౌలింగ్‌లో వైవిధ్యం కోసం అతడిపై వేటు పడనుంది..

## డెఫ్లింపిక్స్‌లో దీక్షకు మరో స్వర్ణం



**న్యూఢిల్లీ:** డెఫ్లింపిక్స్‌లో దీక్షా డాగర్ వరుసగా రెండో స్వర్ణం గెలుచుకుంది. జపాన్‌లోని టోక్యోలో జరిగిన 25వ సమ్మర్ డెఫ్లింపిక్స్‌లో భారత గోల్ఫ్ క్రీడాకారిణి దీక్ష డాగర్ తన బంగారు పతకాన్ని కాపాడుకోవడం ద్వారా చరిత్ర సృష్టించింది. టోక్యోలోని పార్-72 వాకాసు గోల్ఫ్ లింక్స్‌లో దీక్ష 68, 65, 72 రౌండ్లు సాధించి మహిళల వ్యక్తిగత స్ట్రోక్‌ప్లే పోటీలో 14 స్ట్రోక్ తేడాతో పోడియంను అగ్రస్థానంలో నిలిపింది. 2021 డెఫ్లింపిక్స్‌లో స్వర్ణం మరియు 2017 ఎడిషన్ గేమ్స్‌లో రజతం గెలుచుకున్న దీక్ష, మూడు రోజుల మొత్తం 11అండర్ 205 పాయింట్లను నమోదు చేసింది. ఫ్రాన్స్‌కు చెందిన మార్గాక్స్ రెజో మొత్తం మూడు ఓవర్లలో 219 పాయింట్లతో రెండో స్థానంలోను, కెనడాకు చెందిన ఎరికా డాన్ రివార్డ్ ఐదు ఓవర్లలో 221 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. 24 ఏళ్ల దీక్ష, ప్రపంచవ్యాప్తంగా డెఫ్లింపిక్స్, ఒలింపిక్ క్రీడలలో దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారిణి. ఆమె టోక్యో 2020 మరియు పారిస్ 2024 ఒలింపిక్స్‌లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించింది. ఆమె స్వదేశీయులు హర్ష్ సింగ్, మూడు రోజుల పాటు 22 ఓవర్ల 238 స్కోరుతో, సోలో 12వ స్థానంలో, విభు త్యాగి 24ఓవర్ల 240 స్కోరుతో 14వ స్థానంలో నిలిచింది.

## మహిళల కబడ్డీ ప్రపంచ కప్..

# సెమీఫైనల్‌కు భారత్

### జర్మనీ 63-22 తేడాతో ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్-2025లో జర్మనీని ఓడించి భారత్ పూల్ ఎ లో అగ్రస్థానంలో నిలిచింది. ఢాకాలోని షహీద్ సుహ్రావర్ది ఇండోర్ స్టేడియంలో జరిగిన చివరి పూల్ ఎ మ్యాచ్‌లో జర్మనీపై 63-22 తేడాతో ఘన విజయం సాధించిన తర్వాత భారత్ మహిళల కబడ్డీ ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్లుగా మూడు ఔటింగ్‌లలో మూడు విజయాలు, +143 పాయింట్ల తేడాతో గ్రూప్ దశను పూర్తి చేసింది. థాయిలాండ్ (65-20), ఉగాండా (72-15) పై సమగ్ర విజయాల తర్వాత, భారత్ జర్మనీపై మరో దృఢమైన ప్రదర్శనను కనబరిచింది. హాఫ్ టైం ముగిసే సమయానికి 329 ఆధిక్యంలో ఉంది. జర్మనీ రక్షణాత్మక లోపాలను సద్వినియోగం చేసుకుని రైడింగ్ యూనిట్ 12 బోనస్ పాయింట్లు సాధించి 48 విజయవంతమైన రైడ్‌లను పూర్తి చేసింది. నిధి శర్మ 15 రైడ్ పాయింట్లతో అత్యుత్తమంగా నిలిచింది, కెప్టెన్ రీతు నేగి సూపర్ రైడ్‌తో సహా 10 పాయింట్లను అందించింది. 25 టాకిల్ పాయింట్లను నమోదు చేసింది. మోహిత్ రాణి ఎనిమిది టాకిల్ పాయింట్లు అందించాడు మరియు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయింది. పూల్ ఎ ముగిసిన తరువాత, భారత్ తొమ్మిది పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది, బంగ్లాదేశ్, థాయిలాండ్, ఉగాండా, జర్మనీ కంటే ముందుంది..

## ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో..

# బంగ్లాదేశ్ 194 రన్స్ భారీ స్కోర్

### ఆట ముగిసేసరికి 53తో టీమిండియా



**న్యూఢిల్లీ:** ఎసిసి మెన్స్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీ-2025లో టీమిండితో జరుగుతున్న మ్యాచ్‌లో బంగ్లాదేశ్ భారీ స్కోర్ చేసింది. దోహా వేదికగా శుక్రవారం తొలి సెమీ ఫైనల్ టాస్ గెలిచిన భారత్ బంగ్లాదేశ్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించింది. ఓపెనర్ హాబిబుర్ రెహ్మన్ సోహన్ (65), ఆఖర్లో మెహ్రాబ్ (48 నాటౌట్) చెలరేగడంతో బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 194 పరుగుల భారీ స్కోర్ చేసింది. బంగ్లా ఇన్నింగ్స్‌ల జిషన్ అలమ్ (14 బంతుల్లో 26, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), జవాద్ అబ్రార్ (13), యాసిర్ అలీ (9 బంతుల్లో 17 నాటౌట్, 2 ఫోర్లు, సిక్స్) ఓ మోస్తరు ఇన్నింగ్స్ ఆడారు. ఆ జట్టు కెప్టెన్ అక్బర్ అలీ 9 పరుగులు, మహిదుల్ ఇస్లాం ఒక పరుగు చేయగా, అబూ హైదర్ డకౌటయ్యాడు. భారత్ బౌలర్లలో విజయకుమార్ వైశాక్ (4-0-51-0) భారీ పరుగులు సమర్పించుకోగా, గుర్‌జప్నీత్ సింగ్ (4-0-39-2), హర్ష దూబే (4-0-22-1), సుయాశ్ శర్మ (4-0-17-1) అద్భుతంగా బౌలింగ్ చేశారు. రమన్‌దీప్ సింగ్ (2-0-29-1), నమన్ ధిర్ (2-0-33-1) పర్వాలేదనిపించాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో భారత్ ఓపెనర్లు చెలరేగిపోయారు. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ (38 నాటౌట్), మరో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (15 నాటౌట్)తో భారీ షాట్లు ఆడుతున్నారు. ఫలితంగా ఆట ముగిసే సమయానికి భారత్ 3.3 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 53 పరుగులు చేసింది.

## ఇండియన్ ఓపెన్ స్క్వాష్..

# సెమీఫైనల్‌కు అనాహత్, జోష్నా





**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ స్క్వాష్‌లో అనాహత్ సింగ్, జోష్నా చిన్నప్ప సెమీఫైనల్‌కు చేరుకున్నారు. పిఎస్ఎ కాంస్య టోర్నమెంట్ అయిన డాలీ కాలేజ్ ఎస్సార్‌ఎఫ్‌ఐ ఇండియన్ ఓపెన్ మహిళల డ్రాలో భారత్ రెండు సెమీఫైనల్ బెర్తులను కైవసం చేసుకుంది. అనాహత్, జోష్నా అద్భుతమైన క్వార్టర్ ఫైనల్ విజయాలు నమోదు చేశారు. టాప్ సీడ్ అనహాత్, జర్మన్ ఎనిమిదో సీడ్ కాటెరినా ట్రైకోవాను 11-5, 11-1, 11-4 తేడాతో ఓడించింది. ఈ టీనేజర్ ట్రైకోవాను ప్రారంభం నుండే పోటీని నియంత్రించింది. రెండవ ఆటలో అనహాత్ తన ప్రత్యర్థికి ఒక పాయింట్ మాత్రమే ఇచ్చింది. చివరి దశల వరకు పూర్తి ఆధిపత్యాన్ని కొనసాగించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అనుభవజ్ఞురాలైన జోష్నా చిన్నప్ప కూడా 11-4, 11-6, 11-3 తేడాతో స్పెయిన్‌కు చెందిన సోఫియా మాటియోస్‌ను ఓడించి ముందుకు సాగింది. మొదటి గేమ్‌లో ముందుకు సాగి, రెండవ గేమ్‌లో మాటియోస్ నుండి వచ్చిన చిన్న సవాలును ఎదుర్కొని జోష్నా మ్యాచ్‌ను సమర్థవంతంగా ముగించింది. ఇక పురుషుల డ్రాలో భారత్‌కు చెందిన రమిత్ టాండన్ టాప్ సీడ్ యూసఫ్ సోలిమాన్ చేతిలో ఓటమి పాలయ్యాడు. తొలి గేమ్‌లో ఓడిపోయిన తర్వాత టాండన్ కోలుకుని తరువాతి రెండు గేమ్‌లను 2-1తో ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. అయితే, నాల్గవ గేమ్‌లో సోలిమాన్ తిరిగి ఊపందుకుని పోటీని 11-5తో ముగించాడు. చివరి దశల్లో ఈజిప్టు ప్లేయర్ 11-5, 9-11, 3-11, 11-3, 11-5 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్లో చోటు దక్కించుకున్నాడు.

# వారాంతంలో తప్పని నష్టాలు

## సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల వెల్లువ

వాణిజ్యం



**ముంబయి, నవంబరు 21:** భారత స్టాక్ మార్కె ట్లలో రెండు రోజుల లాభాల తర్వాత మదు పరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో దాదాపు అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి స్పష్టం గా కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 400.76 పాయింట్లు క్షీణించి 85,231.92 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 124 పాయింట్లు నష్టపోయి 26,068.15 వద్ద ముగిసింది. అమెరికాలో వ్యవసాయేతర కార్మి కడేటా బలంగా ఉండటంతో డిసెంబర్‌లో వడ్డీ రేట్ల కోతపై ఆశలు సన్నగిల్లడం ఆసియా మార్కె ట్లపై ప్రభావం చూపింది. రూపాయి బలహీనపడటం, మ్యానుఫ్యాక్చరింగ్ పీఎంఐ గణాంకాలు నిరాశపరచడం కూడా నష్టాలకు కారణమయ్యాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ మెటల్ సూచీ 2.34 శాతం పడిపోయింది. పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ రంగాలు కూడా 1.43 శాతం, 1.86 శాతం చొప్పున నష్టపో యాయి. అయితే, ఒక్క ఎఫ్ఎంసీజీ రంగం మాత్రమే 0.14 శాతం స్వల్ప లాభంతో గ్రీన్ జోన్‌లో ముగిసింది. బ్రాడర్ మార్కెట్‌లో మిడ్ క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 1 శాతానికి పైగా నష్టపోయాయి. ప్రధాన షేర్లలో మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, ఎం అండ్ ఎం లాభ పడగా టాటా స్టీల్, హెచ్‌సీఎల్‌టెక్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ భారీగా నష్టపో యాయి. మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం, నిఫ్టీకి 26,000 25,900 స్థాయిల వద్ద బలమైన మద్దతు లభిస్తోంది. 26,200 పైన స్థిరపడితేనే తదుపరి అప్‌ట్రెండ్ మొదలయ్యే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఇక బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్‌సూచీ స్మాల్‌క్యాప్‌సూచీలు రెండూ కూడా 1.30శాతంచొప్పున క్షీణించాయి. మొత్తం 1872 కంపెనీలు పెరిగితే 2304 కంపెనీలు క్షీణించాయి. 186 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. ఎంసిఎక్స్‌లో బంగారం ఫ్యూచర్స్ 0.38శాతం పెరిగి 1,23,191కి చేరాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 89.59వద్ద తచ్చాడింది. ఇక కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు జనవరి సెటిల్‌మెంట్‌కు చేసినవి 1.03 సెంట్లు తగ్గి బ్యారల్‌కు 62.35 చొప్పున కొనసాగాయి. వారంతం మార్కెట్‌లో హిందాల్కో 2.81శాతం క్షీణించింది. బిలియన్‌బ్రెన్స్ గారేజ్ వెంచర్స్ గ్రో 0.84శాతంపెరిగింది. ఆర్ఎంసి స్విచ్‌గేర్స్ 2.11శాతం పెరిగితే ఇంటర్‌గ్లోబ్‌ఏవియేషన్ ఇండిగో 0.92శాతం పెరిగాయి. రేట్‌గెయిన్ ట్రావెల్ టెక్నాలజీస్ 4.13శాతం క్షీణించాయి. ఎక్సెల్‌సాఫ్ట్ ఐపిఓకు 37.55 రెట్లు కొనుగోళ్లు జరిగాయి. 19న ప్రారంభించినీ ఇష్యూ 21తో ముగిసింది. ఐపిఒ ధరలు రూ.114నుంచి 120గా నిర్ణయించారు. సుదీప్‌ఫార్మాకూడా 1.11రెట్లు ఎక్కువ బిడ్లు దాఖలయ్యాయి. 25వతేదీ బిడ్డింగ్ ముగుస్తుంది. ఐపిఒ ఇష్యూధరలు రూ.563 నుంచి రూ.593గా కంపెనీ నిర్ణయించింది.

## మార్కెట్లకు ఇన్‌ఫ్రాట్రస్టుల అనుసంధానం

### సెబీ ఛైర్మన్ తుహిన్‌కాంత పాండే



**న్యూఢిల్లీ, నవంబరు 21:**స్టాక్ మార్కెట్లనియంత్రణ సంస్థ సెబీ ఇపుడు కొత్తగా మౌలికవనరుల ట్రస్టులు, మార్కెట్లమధ్య లింక్‌ను మరింతగా పెంచాలనినిర్ణయించింది. రీట్స్ అండ్ ఇన్విట్స్ 2025 సదస్సులో సెబీ ఛైర్మన్ తుహిన్‌కాంత పాండే తాము ఈ అనుసంధానతను పెంచడం ద్వారా రీట్, ఇన్వెట్‌లలోకి మరింతగా పెట్టుబ డులు రాగలవని చెప్పారు. ప్రైమరీ మార్కెట్ల పరంగా ఐపిఒలద్వారా నిధులు సేకరణ మరింత సులభతరంచేసామని రైట్స్ ఇష్యూ, బాండ్లజారీ ప్రక్రియ మాత్రమే కాకుండా ఇపుడు ఇన్వెట్స్, రీట్స్‌లో కూడా పెట్టుబడులకు సరళీకృత విధా నాలు అమలుచేయాలని యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం తాము ఆర్థిక మంత్రిత్వ శాఖ, అనేక రాష్ట్ర ప్రభుత్వాలనను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని నిర్ణయిం చినట్లు తెలిపారు. అలాగే బీమా క్రమబద్ధీకరణ అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డిఎఐ), పెన్షన్‌ఫండ్ రెగ్యులేటర్ డెవలప్‌మెంట్ అథారిటీ పిఎఫ్‌ఆర్డీయే, ఇపిఎఫ్‌ఒల వంటి వాటిని కూడా వీటిలో పెట్టుబడులకు భాగస్వాములను చేయాలని సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. అమెరికాలో అయితే రీట్స్ ఆస్తులు 360 లక్షలకోట్ల రూపాయలవరకూ ఉన్నాయని, జపాన్, సింగపూర్‌లలో గ్లోబల్ లిస్ట్ చేసిన రియాల్టీ మార్కెట్ సంస్థలున్నట్లు తెలిపారు. భారత్ ఇప్పటికీ 12శాతం వద్దనే ఉందన్నారు. ప్రస్తుతం భారత్‌లో 24 లిస్టెడ్ ఇన్విట్స్ ఉన్నా యని, రోడ్లు, విద్యుత్ పంపిణీ, పునరుత్పత్తి ఇంధనం, టెలికాం, గోదాములు, వాణిజ్య రియాల్టీల్లో విస్తరించాయని రీట్స్ మొత్తం విలువలు, ఇన్వెట్స్, ఎస్ఎం రీట్స్ మొత్తం కలిపితే 9.25 లక్షలకోట్లవరకూ ఉన్నాయని, ఏడులక్షలకోట్లు ఇన్విట్స్‌లోను, రూ.2.25 లక్షలకోట్లు రీట్స్, ఎస్ఎంరీట్స్‌లో ఉన్నాయని అన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం అయితే రాష్ట్ర ఇన్‌ఫ్రా ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టు ఏర్పాటుచేసిందని, రాష్ట్ర స్థాయిలో ఇన్‌ఫ్రా రంగంలో ఫండింగ్ ప్రోత్సహి స్తోందని తుహిన్‌కాంత పాండే అన్నారు. మున్సి పల్ బాండ్లు, రాష్ట్రస్థాయి ఇన్వెట్స్ సహజంగానే మరింత రాణిస్తాయని అన్నారు.



## క్షీణించిన పసిడి, వెండి ధరలు

**న్యూఢిల్లీ, నవంబరు 21:** బంగారం, వెండి ధరలు ఈరోజు భారీగా పతనమయ్యాయి. అమెరికాలో సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఉద్యోగాల గణాంకాలు అంచనాలను మించి బలంగా నమోదు కావడంతో ఫెడరల్ రిజర్వ్ సమీప భవిష్యత్తులో వడ్డీరేట్లను తగ్గించకపోవచ్చనే అం చనాలు పెరిగాయి. ఈ పరిణామం పసిడి ధర లపై ప్రతికూల ప్రభావాన్నిచూపింది. మల్టీ కమో డిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10గ్రాములకు రూ. 1,067 (0.87శాతం) తగ్గి రూ. 1,21,697 వద్దకు చేరింది. వెండి డిసెంబర్ కాంట్రాక్టులు కిలోకు రూ.3,349 (2.17శాతం)పతనమై రూ. 1,50, 802వద్ద ట్రేడ్ అయ్యాయి. ఇండియా బులియన్ అండ్‌జువెలర్స్ అసోసియేషన్ (ఐబిజెఎ) ప్రకారం 24క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు గురువారం నాటి రూ. 1,22,881 నుంచి రూ. 1,22,149కి దిగివచ్చింది.

# బిట్‌కాయిన్ భారీ పతనం



**ముంబయి, నవంబరు 21:** ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ భారీగా పతనమైంది. అమెరికా ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో డిజిటల్ ఆస్తులలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో, శుక్రవారం బిట్‌కాయిన్ ఈ ఏడాది ఏప్రిల్ తర్వాత అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ట్రేడింగ్ సెషన్‌లో బిట్‌కాయిన్ 7.18 శాతం నష్టపోయి 85,966.75 డాలర్ల వద్దకు చేరింది. దీని మార్కెట్ విలువ 1.71 ట్రిలియన్ డాలర్లుగా ఉండగా, గత 24 గంటల్లో ట్రేడింగ్ వాల్యూమ్ 94 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇదే బాటలో, రెండో అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన ఈథర్ కూడా 7.92 శాతం తగ్గి 2,797.50 డాలర్లకు పడిపోయింది. అమెరికా ఆర్థిక పరిస్థితులపై నెలకొన్న అనిశ్చితి కారణంగానే క్రిప్టో మార్కెట్ పతనమవుతోందని విశ్లేషకులఅంచనా. సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఉద్యోగాల డేటాలో నిరుద్యోగం ఊహించిన దానికంటే ఎక్కువగా నమోదు కావడం ఇన్వెస్టర్లలో ఆందోళన పెంచింది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతపై అనుమానాలు మొదలయ్యాయి. ఫలితంగా, పెట్టుబడిదారులు క్రిప్టో కరెన్సీల వంటి ప్రమాదకర ఆస్తుల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుం టున్నారు. ఈ వారం మొత్తం బిట్‌కాయిన్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మంగళవారం ఏడు నెలల్లో తొలిసారిగా 90,000 డాలర్ల దిగువకు పడిపోయింది. ఈ తాజా పతనంతో 2025లో సాధిం చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. అక్టోబర్‌లో నమోదైన 1,26,000 డాలర్ల గరిష్ఠ స్థాయి నుంచి బిట్‌కాయిన్ ఇప్పుడు దాదాపు 30 శాతం నష్టపోయింది. అదేవిధంగా, ఈథర్ కూడా ఆగస్టులో ఉన్న 4,955 డాలర్ల గరిష్ఠ స్థాయి నుంచి సుమారు 40 శాతం పతనమైంది.

# ఎస్ఎంఇ ఐపిఒలపై ఇన్వెస్టర్ల ఫోకస్

### ఈవారం మూడు కొత్త ఐపిఒలు రాక..



**ముంబయి, నవంబరు 21:**దలాల్‌స్ట్రీట్‌లోని ప్రైమరీ మార్కెట్ కార్యకలాపాలు అత్యంత రద్దీగా జరిగిన లావాదేవీలు వచ్చేవారంలో కొంతమేర తగ్గవచ్చన్న అంచనాలున్నాయి. ఈనెల 24నుంచి 28వ తేదీవరకూ కొంతమేర స్తబ్దత కనిపించే అవకాశం ఉంది. మెయిన్‌బోర్డు ఐపిఒ ప్లాట్‌ఫామ్‌లో ఇప్పటికే 92 కంపెనీలు ఐపిఒకు వచ్చి దలాల్‌స్ట్రీట్‌లోప్రవేశించాయి. ఇకపై కొతనత ఐపిఒలు వచ్చేవారంలో వచ్చే అవకాశాలు లేవు. అయితే ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌లో మాత్రం కొత్తగా రెండు ఐపిఒలు వస్తున్నాయి. మెయిన్‌బోర్డు ఇన్వెస్టర్లు ప్రధానంగా ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్, సుదీప్ ఫార్మా ఐపిఒలపైనే ఎక్కువ ఫోకస్‌పెంచారు. పరిమిత మెయిన్‌బోర్డు కార్యకలాపాలతో అనే ఎస్ఎంఇ ఆఫర్లు వచ్చేవారంలో రానున్నట్లు అంచనా. అయితే వీటిలో ఎంపిక చేసిన ఇన్వెస్టర్లకు మాత్రమే అవకాశాలున్నాయి. మెయిన్‌బోర్డు ఐపిఒలో ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్, సుదీప్‌ఫార్మాలు రెండూ కూడా 26వ తేదీ ఒకటి, 28వ తేదీ మరో కంపెనీ వస్తోంది. ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీ 500 కోట్లు ఐపిఒద్వారా సమీకరించనున్నది. కేటాయించే విధానాలను 24వ తేదీ ఖరారుచేస్తుంది. ఇక సుదీప్‌ఫార్మాకూడా 895 కోట్ల నిధుల సమీకరణకు ప్రైమరీమార్కెట్లనుంచే సేకరించాలనినిర్ణయించింది. 26వ తేదీ కేటాయిం పుల అంశం ఖరారవుతుంది. ఇక ఎస్ఎంఇ ఐపిఒ విభాగంలో గల్లార్డ్ స్టీల్ బిఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌పై 26వ తేదీ లిస్టింగ్‌చేస్తోంది. 37.5 కోట్ల నిధులు సమీకరించేందుకు నిర్ణఇంచింది. ఇన్వెస్టర్లు కొత్తగా వచ్చే మూడు ఎస్ఎంఇ ఆఫర్‌లపైనా ఫోకస్ పెంచారు. మదర్‌న్యూట్రీ ఫుడ్స్, కెకెసిల్క్ మిల్స్, ఎస్ఎస్ఎండి ఆగ్రోటెక్ ఇండియా కంపెనీలు ఐపిఒకు రానున్నాయి. కెకెసిల్క్ మిల్స్ 26వ తేదీనే బిడ్లను ప్రారంభిస్తుంది. ఎస్ఎస్ఎండి ఆగ్రోటెక్ ఇండియా ఇష్యూ మాత్రం 25నుంచి అందుబాటులోకి వస్తుందని స్టాక్ నిపుణులు వెల్లడించారు.

# 90కోట్ల మందిని కనెక్ట్ చేసిన టెలివిజన్ నెట్‌వర్క్




**న్యూఢిల్లీ, నవంబరు 21:** ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రసార రంగం తన అద్భుతమైన వృద్ధిని వెల్లడించింది. దేశంలో 23కోట్ల కుటుంబాల్లోని 90 కోట్ల మంది వీక్షకులను టెలివిజన్ నెట్‌వర్క్ కలుపుతోందని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక గణాంకాలను విడుదల చేసింది. 2025 మార్చి నాటికి దేశంలో 918 ప్రైవేట్ శాటిలైట్ ఛానళ్లు పనిచేస్తున్నాయని ఈ నివేదిక పేర్కొంది. భారత మీడియా, వినోద రంగం 2024లో దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.2.5 లక్షల కోట్లు అందించింది. ఇది 2027 నాటికి రూ.3 లక్షల కోట్లు దాటుతుందని అంచనా. కేవలం టెలివిజన్, బ్రాడ్‌కాస్టింగ్ విభాగం నుంచే 2024లో దాదాపు రూ.68,000 కోట్ల ఆదాయం సమకూరింది. డిజిటల్ విస్తరణ, 4రీ ప్రసారాలు, స్మార్ట్ టీవీలు, 5బి, ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు ఈ వృద్ధికి మరింత ఊతమిస్తున్నాయి. **డీడీ ఫ్రీ డిష్ కీలక పాత్ర:** దేశంలో డిజిటల్ సేవలను అందరికీ చేరువ చేయడంలో డీడీ ఫ్రీ డిష్ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6.5 కోట్ల ఇళ్లలో డీడీ ఫ్రీ డిష్ సేవలు అందుబాటులో ఉన్నాయి. 2014లో కేవలం 59 ఛానళ్లతో ప్రారంభమైన ఈ ఉచిత డీటీహెచ్ సేవ, 2025 నాటికి 482 ఛానళ్లకు విస్తరించడం విశేషం. 1959లో ప్రయోగాత్మకంగా ప్రారంభమై, 1982 ఏషియన్ గేమ్స్‌తో కలర్ టీవీ యుగంలోకి అడుగుపెట్టిన భారత టెలివిజన్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రసార నెట్‌వర్క్‌లలో ఒకటిగా నిలిచింది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ మార్గనిర్దేశంలో టెలివిజన్ రంగం దేశ సామాజికఆర్థికాభివృద్ధికి అద్దం పడుతోంది. నవంబర్ 21న ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు ఏటా ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రసార భారతి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# పుష్కరణిలో ఘనంగా పోలి పాడ్యమి



10లో



# రెవెన్యూలో అభ్యంతరాల పరిష్కారానికి రెండేళ్ల గడువు

**విశాఖలో శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ రఘురామ కృష్ణరాజు**

**ప్రైవేటు స్థలాల వివాదాలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారాలు**




విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

భూ సంబంధిత రెవెన్యూ పరమైన సమస్యలపై రైతుల నుంచి వచ్చే అభ్యంతరాల పరిష్కారానికి రెండేళ్ల గడువు అవసరమని, ఆ మేరకు చట్టపరమైన నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వానికి నివేదిస్తామని రాష్ట్ర శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు తెలిపారు. సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజుల తో కలిసి శుక్రవారం విశాఖపట్టణంలో పర్యటించిన ఆయన కలెక్టరేట్ వీసీ హాలులో విలేకరులతో మాట్లాడారు. సమగ్ర 10వ పేజీలో

# కన్నేశారు..

**దారపాలెంలో రెచ్చిపోతున్న భూ బకాసురులు..! -ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించి రెండు రేకుల షెడ్డు అక్రమ నిర్మాణం -రూ.3 కోట్ల రెవెన్యూ భూమి స్వాహా..! -ఇంత జరుగుతున్న కన్నెత్తి చూడని రెవెన్యూ అధికారులు**

# కబ్జా చేశారు..



ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ నగరం దినదినం అభివృద్ధి చెందుతున్న తరుణంలో భూమి విలువ ఒక్కసారిగా పెరిగిపోవడంతో భూ బకాసురులు కన్ను ప్రభుత్వ భూములపై పడింది. స్థానిక 13వ వార్డు ఆరి లోవ శ్రీకృష్ణ పురంలో రైల్వే జోన్‌కు 50 ఎకరాలు పైనే ప్రభుత్వం కేటాయించడం తో చుట్టూ ప్రక్కల ఉన్న భూములు ధరలు అమాంతం రెట్టింపు అయ్యాయి. దీంతో ప్రభుత్వ భూములపై భూ బకాసురులకి కన్ను పడింది. దారపాలెం సర్వే నంబర్ 15/12లో గల సుమారు 3.2 ఎకరాల్లో కొండ పోరంబోకు స్థలం ఉంది. ఈ పోరంబోకు స్థలాలపై కొంతమంది భూ కబ్జాదారులు నకిలీ పత్రాలు సృష్టించి కోట్లలో అమ్మకాలు జరుపుతున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో కలెక్టర్ ఆదేశాలు మేరకు రెవెన్యూ అధికారులు కొండ పోరంబోకు స్థలాలన్నీ సర్వే జరిపి మొత్తం 19 స్థలాలను ప్రభుత్వ స్థలాలుగా గుర్తించి 22 ఏలో చేర్చి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే గత వారంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు కారణంగా రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు బిజీగా ఉండడంతో భూ బకాసురులు ఇదే అదును చూసుకొని ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ను తొలగించి సుమారు 400 గజాలు ప్రభుత్వ స్థలంలో దర్జాగా భారీ రెండు రేకులు షెడ్లను అక్రమ నిర్మాణం చేపట్టి కరెంటు మీటర్లు కూడా వేసి అమ్మకానికి సిద్ధం చేశారు. ఈ విషయంపై వీఆర్వో సత్యం దొరకు వివరణ కోరగా ... మేము మా పనుల్లో బిజీగా ఉన్నాం.. మాకు ఇంతవరకు హెచ్చరిక బోర్డులను తొలగించి రెండు రేకులు షెడ్లను అక్రమ నిర్మాణం చేసిన విషయం 10వ పేజీలో

# మత్స్యకారులకు ప్రభుత్వ ఆసరా

**వేట నిషేధ సమయంలో రూ.20 వేల సాయం : గంటా**



విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

బతుకు తెరువు కోసం ప్రాణాలను పణంగా పెట్టి సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులకు ప్రభుత్వం ఆసరాగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా చేపల తిమ్మాపురంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారుల ఉపాధికి ఇబ్బంది కలుగకుండా ఏడాదికి రూ.20 వేల చొప్పున 12,130 మందికి రూ.25 కోట్ల సాయాన్ని అందించామని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే బోట్ల డీజిల్ కు లీటరుకు రూ.9 సబ్సిడీ 10వ పేజీలో

# 'గ్రేటర్'లో సమస్యలపై ఏకరువు

**అభివృద్ధి లేదు..అధికారులు పట్టించుకోరు -అధ్వానంగా పారిశుద్ధ్యం.. వీధిలైట్లు వెలగవు... -జీరో అవర్లో కార్పొరేటర్ల నిరసనగళం -కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. జనసేన వార్డుల్లో పనులేవు..: కొందరు కార్పొరేటర్ల ఆవేదన -131 అంశాలు ఆమోదం**





10లో

# త్వరితగతిన ప్రధాన రహదారుల పనులు చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్**



10లో

# 'కనకమ్మ' మార్గశిర మాసోత్సవాలు ప్రారంభం

**ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతులు మీదుగా ప్రారంభం -కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే దంపతులు**



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

నగరంలో బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసోత్సవములను శుక్రవారం ఉదయం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సాంప్రదాయపద్ధంగా ప్రారంభించారు. అమ్మవారి గర్భాలయంలో కుటుంబ సమేతంగా వంశీ కృష్ణ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి మండపంలో మార్గశిర మాస పూజను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే అమ్మవారి వేడుకను ప్రారంభించడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. అమ్మవారి అనుగ్రహం మన విశాఖకు రాష్ట్రానికి ఉండాలన్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లతో పాటు అదనపు ప్రసాద కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శోభారాణి, ఏఈఓ ఆనంద్, రాజేంద్ర, ఈ ఈ రమణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# సమస్యలు, అభివృద్ధిపై కౌన్సిల్‌లో గళమెత్తిన ముత్తంశెట్టి ప్రియాంక




10లో

**వార్డు సమస్యలపై మేయర్‌కి, కమిషనర్‌కి వినతి పత్రాలు అందజేత**

# మాజీ సర్పంచ్ అమరపిన్ని జోగినాయుడు ఇకలేరు!

**నివాళులర్పించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు** 11లో

# వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీ ఛాంబర్స్ బృందం



10లో

# ఫార్మా కంపెనీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి టీచర్ నిండు ప్రాణం బలి

**టీచర్ కుటుంబానికి లోకేష్ సంతాపం**



**రాజానగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో తీవ్ర విషాదం..!**





10లో

## పుష్కరణిలో ఘనంగా పోలి పాడ్యమి

సింహాచలం, నవంబర్ 21, ప్రభాతవార్త

పోలిపాడ్యమి సందర్భంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం కొండ దిగువన గల పవిత్ర వరాహ పుష్కరిణిలో పవిత్రమైన పోలిపాడ్యమి పర్వదినాన్ని పురస్కరించుకుని, వరాహ పుష్కరిణిలో భక్తులు, స్థానిక గ్రామస్తులచే దీపాల వెలిగింపు కార్యక్రమం అంబరాన్నంటింది. తెల్లవారుజాము నుండే భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. ముఖ్యంగా మహిళలు, ఉత్సాహంగా తమ వెంట తెచ్చుకున్న దీపాలను, మొక్కుబడులను చెల్లించుకుంటూ, పవిత్ర పుష్కరిణి నదిలో వదిలారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, దేవస్థానం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. పుష్కరిణి చెరువు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు బారికేడింగ్ ఏర్పాటు చేయబడింది. ప్రత్యేకంగా ఈతగాళ్ళ కమ్యూనిటీ గార్డులు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. వరాహ పుష్కరిణి మార్గంలో ట్రాఫిక్ పోలీసులు ద్విచక్ర వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ, భక్తులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

## ఫార్మా కంపెనీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి టీచర్ నిండు ప్రాణం బలి

(పాయకరావుపేట, ప్రభాతవార్త )



మండలంలోని వెంకటనగరం శివారు రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళావేదిక స్లాబ్ నిర్మాణంలో కాంక్రీట్ బకెట్‌తో ఉన్న ట్రాలర్ అకస్మాత్తుగా కింద జారిపడిన ప్రమాదంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయిని (స్కూల్ అసిస్టెంట్) జ్యోత్స్నా భాయి (47) అక్కడి కక్కడే దుర్మరణం చెందిన దుర్ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. మండలంలోని కేశవరంలో నెలకొల్పిన ఫార్మా కంపెనీ సిఎస్ఆర్ నిధులతో పాఠశాలలో మీటింగ్ హాల్ నిర్మాణ పనులలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి తుని పట్టణంలోని బ్యాంకు కాలనీకి చెందిన ఇంగ్లీష్ టీచర్ నిండు ప్రాణం బలైపోయింది. జడ్పీ ఉన్నత పాఠశాలలో కళ్యాణ వేదిక స్లాబ్ నిర్మాణం పనుల్లో కాంక్రీట్ బకెట్ తో ట్రాలర్ జారి కిందపడిన ఘటనలో విధుల్లో ప్రవేశ నిమిత్తం ఫేషియల్ జియోట్యా గింగ్ అనంతరం హెచ్ఎం కార్యాలయ భవనంలోకి వెళుతుండగా టీచర్‌పై కాంక్రీట్ బకెట్ సహా ట్రైలర్ పడిపోవ దంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. ఈ దుర్ఘటన జరిగేసరికి అక్కడే ఉన్న ప్రధానోపాధ్యాయులు రహీం సహా ఉపాధ్యాయులు, భవన నిర్మాణ కార్మికుల సహాయంతో ఆమెపై పడిన కాంక్రీట్‌ను ఉన్నఫలంగా తొలగించిన మీదట అప్పటికే ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను ఆటోపై తుని ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందారు. ఈ ప్రమాద వార్త తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న, సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం సహా పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి తరలివచ్చి టీచర్ జోత్స్నాబాయి మృతికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టారు. ఈ దుర్ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వెంకట నగరం శివారు రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెమికల్స్ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధి నుంచి రూ.4.5 లక్షలతో పాఠశాల హెచ్ఎం కార్యాలయ భవనం ఎదురుగా కళావేదిక నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కళావేదిక నిర్మాణం పనుల్లో భాగంగా శ్లాబ్ నిర్మాణ పనుల కోసం శుక్రవారం ఉదయం సంబంధిత కాంట్రాక్టర్ కార్మికుల ద్వారా కాంక్రీట్ సామగ్రిని సుమారు 12 అడుగుల ఎత్తుకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో కాంక్రీట్ మిక్సింగ్ చేసే మిల్లర్ సహాయంతో సామగ్రిని క్రేన్ లిఫ్ట్ ద్వారా కాంక్రీట్‌తో బకెట్‌ను స్లాపు పైకి తరలించారు. అదే సమయంలో స్లాబ్‌పై ఉన్న కాంక్రీట్ కార్మికులు ఈ బకెట్లోని కాంక్రీట్‌ను ట్రాలర్‌లో నింపి జాగ్రత్తగా అటువైపు తరలిస్తుండగా నిండు కాంక్రీట్‌తో ఉన్న ట్రాలర్ స్లాబ్ చివరి అంచుకు తరలిపోవడంతో కాంక్రీట్‌తో సహా ఈ ట్రాలర్ 12 అడుగుల కిందకు కూలిపోయింది. అదే సమయంలో సుమారు ఉదయం 8.55 గంటల ప్రాంతంలో ఉపాధ్యాయిని జ్యోత్స్నా బాయి విధులలోకి ప్రవేశించేందుకు వీలుగా ఫేషియల్ జియో టాగింగ్ అనంతరం అక్కడే వున్న ప్రధానోపాధ్యాయులు షేక్ కె.ఆర్ రహీంతో కలిసి ఒకరి వెనుక ఒకరు హెడ్మాస్టర్ కార్యాలయ భవనంలోకి వెళుతుండగా కాంక్రీట్‌తో ఉన్న ట్రైలర్ ఒక్కసారిగా ఇంగ్లీష్ టీచర్ (స్కూల్ అసిస్టెంట్) జ్యోత్స్నా భాయిపై పడిపోవడంతో ఆమె అక్కడికక్కడే కుప్ప కూలిపోయారు.

### భర్త రెండేళ్ల క్రితమే మృతి..అనాధలుగా మిగిలిన ఇద్దరు పిల్లలు..

రాజానగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో కళావేదిక స్లాబ్ నిర్మాణం పనుల్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన టీచర్ జ్యోత్స్నాబాయి భర్త జాయ్ విల్సన్ గత రెండేళ్ల క్రితమే గుండెపోటుతో మృతి చెందడంతో ఉన్న ఇద్దరు పిల్లలు అనాధలుగా మిగిలిపోవడంతో హృదయ విదారకర ఘటన స్థానికులను కలిచి వేస్తోంది.

### టీచర్ మృతి పట్ల హోం మంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి..

మండలంలోని రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ టీచర్ (స్కూల్ అసిస్టెంట్) జోత్స్నాభాయి మరణించారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రాష్ట్ర హోం మంత్రి అనిత శుక్రవారం విడుదల చేస్తున్నా ప్రకటనలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మృతురాలి కుటుంబానికి హోం మంత్రి అనిత తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత భరోసా ఇచ్చారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, డిప్యూటీ డీఈవో అప్పారావు, ఎంఈఓ జి.రమేష్ బాబు, తహసిల్దార్ మహేశ్వరరావు వెంకట్రాస్థలానికి వెళ్లి పూర్తిస్థాయిలో పరిశీలన చేశారు.

## కన్నేశారు..

9వ పేజీ తరువాయి ..



మాకు తెలియదు. మీరు చెప్పారు కదా.. మేము విచారణ చేపడతాం అని పొంతనలేని సమాధానం చెప్పడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. అయితే ఈ భూ కబ్జాలో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న శాంతి భద్రతల ఎస్సైతో పాటు స్థానిక రౌడీ షీటర్ హస్తం ఉన్నట్లు సమాచారం. ఈ కొండ పోరంబోకు స్థలాలపై జరుగుతున్న భూకబ్జాపై జిల్లా కలెక్టర్ సమగ్ర దర్యాప్తు చేసి ప్రభుత్వ భూములను కబ్జా చేసి రెండు షెడ్లు నిర్మాణం చేసిన వారిపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : చినగదిలి తహసీల్దార్ పాల్ కిరణ్...

స్థానిక 13వ వార్డు దారపాలెం సర్వే నంబర్ 15/12లో సుమారు 400 గజాల కొండ పోరంబోకు స్థలం లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ను తొలగించి రెండు రేకుల షెడ్లు అక్రమ నిర్మాణం చేసి కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని, ఈ విషయంపై పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విచారణ జరిపి నోటీసులు జారీ చేస్తామని, ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత మాపై ఉందని తెలియజేశారు.

## టీచర్ కుటుంబానికి లోకేష్ సంతాపం

9వ పేజీ తరువాయి ..

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, రాజానగరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వేదిక నిర్మాణం వద్ద జరిగిన ప్రమాదంలో ఇంగ్లీష్ అసిస్టెంట్ జ్యోత్స్న భాయ్ మృతి చెందడం బాధాకరం అని వారికి నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. టీచర్ కుటుంబానికి అన్ని విధాలా ప్రభుత్వం అండగా నిలుస్తుంది. ప్రమాదంపై దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశాలు ఇచ్చానని పాఠశాలల ఆవరణలో ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించడమైనది.

## వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ ని ..

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్‌ని ఏపీ ఛాంబర్స్ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ బృందంలో ఏపీ ఛాంబర్స్ ఛైర్మన్ పి.సోమన్ ప్రాక్, బోర్డు సభ్యులు (బోర్డు ఆఫ్ డైరెక్టర్) డా.పి.గీత (శ్రీకాంత్, కె.గణేశ్ కుమార్, జోన్ సెక్రెటరీ డా.ఎం.త్రినాథ్ పాల్గొన్నారు.

## రెవెన్యూలో అభ్యంతరాల పరిష్కారానికి ..

భూ రీసర్వే అంశంపై అధికారులతో చర్చించిన అంశాలు, కమిటీ చేసిన ప్రతిపాదనల గురించి వివరించారు. రీ-సర్వే లేదా ఇతర రెవెన్యూ పరమైన అంశాల్లో రైతులు చేసే అభ్యంతరాల పరిష్కారానికి తహసీల్దార్ స్థాయిలో ఒక ఏడాది కాలం పరిమితిని, మరొక ఏడాది పాటు అనగా రెండు సంవత్సరాలకు పెంచాలని సూచిస్తూ కమిటీ ప్రతిపాదించిందన్నారు. ఏడాది కాల పరిమితి దాటిపోతే రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి ఉందని, దీనివల్ల చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కావున అభ్యంతరాల పరిష్కార గడువును పెంచాలని ప్రతిపాదించినట్లు స్పష్టం చేశారు. సీసీఎల్ఏ దృష్టికి తీసుకెళ్లి ఆవరణలో పెట్టేందుకు చర్యలు తీసుకోనేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రయివేటు భూముల వివాదాల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ల అధికారాలను ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎక్కువ టీవ్ ఆర్డర్ రాలేదని త్వరితగతిన అమల్లోకి వచ్చేలా ఉన్నతాధికారులతో చర్చిస్తామని ఛైర్మన్ పేర్కొన్నారు.

### 6,688 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయింది... 2,093 గ్రామాల్లో కొనసాగుతోంది : డైరెక్టర్

వివిధ అంశాలపై ఇరువురు ప్రశ్నలకు బదులుగా రీసర్వేకు సంబంధించిన వివరాలను సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్ వివరించారు. ఇప్పటి వరకు 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, అక్కడ సుమారు 7 లక్షల వరకు అభ్యంతరాలు వచ్చాయని, అందులో మూడు లక్షల వరకు సంక్లిష్టమైనవని.. జాయింట్ ఎల్.పి.ఎం.., నాలుగు లక్షల వరకు పరిష్కరించదగినవి వీలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రెండు లక్షల అభ్యంతరాలను పరిష్కరించామని, మిగిలిన రెండు లక్షల అభ్యంతరాలను 2025, డిసెంబర్ 31లోగా పరిష్కారం చూపుతామని చెప్పారు. 4,400 ఫిర్యాదులు కోర్టుల పరిధిలో ఉన్నాయన్నారు. మూడో విడతలో భాగంగా 2025, జనవరి 20వ తేదీ నుంచి 2,093 గ్రామాల్లో రీ-సర్వే మొదలు పెట్టామని, 628 పైలెట్ గ్రామాలను తీసుకున్నామని చెప్పారు. ఫేజ్ -2లో 740 గ్రామాలు, ఫేజ్-3లో 720 గ్రామాలను ఎంపిక చేశామని వివరించారు. మిగిలిన మరొక 7,200 గ్రామాల్లో కూడా రీసర్వేను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. 2027, డిసెంబర్ 31 నాటికి అన్ని గ్రామాల్లో రీసర్వే పూర్తి చేస్తాం. గ్రామీణంలో స్వామిత్వ ద్వారా, పట్టణాల పరిధిలో నక్ష ద్వారా సర్వే ప్రక్రియలను కొనసాగిస్తామని తెలిపారు. రీ-సర్వేలో కార్స్ నెట్వర్కును వినియోగిస్తున్నామని చెప్పారు. సుమారు 44,000 ఎల్.పి.ఎం.లను ప్రీ హెల్డ్ భూములకు సంబంధించినవిగా గుర్తించామని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తుది చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## సమస్యలు, అభివృద్ధిపై కౌన్సిల్‌లో గళమెత్తిన ముత్తంశెట్టి ప్రియాంక

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

జీవీఎంసీలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక వార్డులో నెలకొన్న సమస్యలపై సమస్యలపై గళమెత్తారు. వార్డు పరిధిలోని కే2 కోలనీ లో 30 వేలు కి పైగా జనాభా నివశిస్తురని, అంగన్వాడీ కేంద్రం లేకపోవడం వలన గర్భిణీలు పిల్లలు రేషన్‌కి 15కి.మీ ప్రయాణం చేస్తున్నారని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రం నిర్మాణం చేపట్టాలని, అలాగే శుభకార్యాలు జరుపుకునే విధంగా కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టాలని. కొమ్మాది గ్రామంలో 38 వ సచివాలయం పెండింగ్‌లో ఉన్న 100 అడుగుల బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, 38 వ సచివాలయం లో తప్పలు పెరిగిపోయాయి వాటిని తొలిగించి ప్రజా సౌకర్యార్థం పార్క్ తో పాటు ఓపెన్ థీమ్ నిర్మించాలని, ఎస్సి కోలనీ అనుకొని ఉన్న సర్వే నెం 159/1 రులో గత 30 ఏళ్ళ నుంచి పాకలు వెసుకొని దళితులు జీవనం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు పట్టాలు భుజాలు చేయాలని, 38 వ వార్డు అమరావతి కోలనీ కే2,కే3 ఉన్న ఇళ్ళు కు ఇంటి పన్నులు వేయించి సంపూర్ణ హక్కు కల్పించాలని, ప్రభుత్వం కెటాయించిన ఇళ్ళు పైన ట్యాంక్‌లు ఎప్పటికప్పుడు.. నాచు పట్టడం వలన మంచి నీరు కలుషితం అవుతుందని, శుభ్రమైన నీరు వచ్చే మార్గంలో బహిరంగ కోళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. కొమ్మాది రెవళ్ళపాలెం, బక్కన్న పాలెం గ్రామాల్లో రైతులు పేరు మీద ఉన్న భూములు ప్రభుత్వం తీసుకోని హుదూద్ తుఫాన్ సమయంలో వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని ప్రస్తావించారు. ప్రభుత్వం వారికి భూములు కేటాయించి గృహములు నిర్మించి ఉన్నారని, ఇప్పటి వరుకూ అక్కడి రైతులకు కాని ఏ లబ్ధిదారులకు కాని ఆ ఇళ్లను కేటాయించక పోవడం వలన ఆ గృహములు శిథిలావస్థకు చేరుకున్నాయని వివరించారు. రైతులకు నష్ట పరిహారం క్రింద ఆ గృహములు ఇప్పించాలని కౌన్సిల్ లో వివరించారు. ఇదే అంశంపై మేయర్ కి, జీవీఎంసీ కమిషనర్ కి సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పై కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక వినతి పత్రం అందజేశారు.

## 'గ్రేటర్'లో సమస్యలపై ఏకరువు

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త:



జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు నిరసన గళం వినిపించారు. పార్టీలకతీతంగా కూటమి సభ్యులతో పాటు విపక్ష వైఎస్సార్‌సీపీ, సీపీఎం, సీపీఐ సభ్యులు కూడా గళమెత్తారు. ఎవరికి వారు.. తమ వాణిని వినిపిస్తూ.. కౌన్సిల్ దృష్టికి సమస్యలను తీసుకొచ్చారు. కాగా, మరి కొద్ది నెలల్లో తమ పదవి కాలం ముగిసిపోతున్నా.. అనుకున్న విధంగా అభివృద్ధి చేయలేకపోయామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వార్డుల్లో చెప్పుకోదగ్గ అభివృద్ధి లేదని, అధికారులు కార్పొరేటర్ల మాట వినడం లేదని ఆరోపించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డు ల్లోనూ అభివృద్ధి పనుల అమలులో అన్యాయం జరుగుతోందని, నిధులు సరిగా రావడం లేదని 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ కేతన్ గార్గ్ సమక్షంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్లు గొంతు విప్పారు. తొలుత అంబుజా సిమెంట్, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాలపై ప్రతిపక్ష వైసీపీ కార్పొరేటర్లు మేయర్ పోడియం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం జీరో అవర్ లో ఆయా వార్డుల్లో ప్రజాలెదుర్కొంటున్న వివిధ సమస్యలపై ప్రశ్నలడిగారు. 60వ వార్డులో మార్కెట్ సమస్యని పరిష్కరించాలని కార్పొరేటర్ పీవీ సురేష్ డిమాండ్ చేశారు. మాధవదార లో మాస్టర్ ప్లాన్ రోడ్ నాక్రమించి బహుళ అంతస్తులు భవనాలు, వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డుకోవడం లేదని కార్పొరేటర్ అల్లు శంకరరావు ఆరోపించారు. తన వార్డులో పారిశుధ్యం అధ్వానంగా ఉందని.... వీఐపీల సేవ కోసం తరచూ పారిశుధ్య కార్మికుల్ని తరలించడంతో తన వార్డులో పరిస్థితి ఘోరంగా ఉందని 90 వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చాక



ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే ఇష్టానుసారంగా తన వార్డులో ప్రారంభోత్సవాలు చేస్తున్నారని కార్పొరేటర్ లక్ష్మి ఆగ్రహం వ్యక్తంచేశారు. 12వ వార్డులో సోలార్ విద్యుత్ స్తంభాలేయాలని, కొండవాలు ప్రాంతాల్లో సమస్యల్ని పట్టించుకోవడం లేదని కార్పొరేటర్ అక్కరమాని రోహిణి ఆరోపించారు. పెదగదిలి నుంచి చిన గదిలి వరకు యూజీడీ సమస్య ఉందని, స్థానిక సమస్యలపై పలుమార్లు ఫిర్యాదిచ్చినా పట్టించుకోవడం లేదని స్పష్టం చేశారు. చైన్ మన్ల వ్యవస్థ, అధికారులు తీరు, వస్తున్న ఆరోపణలపై వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడారు. వార్డు పరిధిలోని కార్మికులకు సరిగా జీతాలీయడం లేదని కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మి అడిగారు. పారిశుధ్య కార్మికులకు కనీసం దుస్తులు కూడా సరిగా ఇవ్వడం లేదని సీపీఐ కార్పొరేటర్ స్టాలిన్ ప్రశ్నించారు. గాజువాకలో ఆసీలు వసూళ్ల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, టెండర్లు పిలిచేందుకు ఎందుకు ఆలస్యం అవుతోందని కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగ్గు జంక్షన్ నుంచి వై జంక్షన్ వరకు రూ.7.5కోట్ల నిధులొచ్చినా పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదని మండిపడ్డారు.

### ఇప్పుడే జరగలేదు.. మరికొన్ని విలీనం చేస్తే అభివృద్ధి జరుగుతుందా?

ఇప్పటికే విలీన గ్రామాల్లో సమస్యలతో సతమతమవుతోంటే మళ్లీ కొన్ని మండలాల్ని కూడా జీవీఎంసీలో అనుసంధానం చేస్తామని చెబుతున్నారని కొంతమంది కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా చాలా చోట్ల సరిపడా సచివాలయాల్లేవని, కొండవాలు ప్రాంతాలకు తాగు నీరు అందడం లేదని కార్పొరేటర్ కొణతాల సుధ గుర్తు చేశారు. వెంకన్నపాలెంలో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కొత్తగా మంజూరైన బస్టాప్ లో భాగంగా సింహాచలంలో బస్టాప్ లు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ నరసింహారావు డిమాండ్ చేశారు. ఎస్టీ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పనులు జరగడం లేదని, తమ ప్రాంతంలో సమస్యలు అలాగే ఉండిపోయాయని కార్పొరేటర్ చెన్నా జానకిరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని, సచివాలయ సెక్రటరీలు తమకు మౌలిక సదుపాయాలు అడుగు తున్నారని కార్పొరేటర్ గోవింద్ ప్రశ్నించారు. ఇలా కార్పొరేటర్లు తమ ప్రాంత సమస్యల్ని అధికారులు, మేయర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోరారు. అధికారులు వాటిని రికార్డు చేశారు. ఇదిలా ఉంటే ఈ సారి కౌన్సిల్ కు ఒక్క ఎంపీ, ఒక్క ఎమ్మెల్యే కూడా హాజరుకాలేదు. అయినప్పటికీ.. ఎవరికి వారే.. తమ సమస్యలను విన్నపిస్తూ.. తమకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, వార్డుల్లో పనులు జరగడం లేదని చెప్పుకొచ్చారు. ఇదిలా వుండగా.. కౌన్సిల్ ప్రారంభం కాకముందు.. వైఎస్సార్‌సీపీ సభ్యులు వివిధ సమస్యలపై నినాదాలు చేస్తూ.. కౌన్సిల్ సమావేశ మందిరంలోకి ప్రవేశించారు. మేయర్ పోడియం ఎదుట నిరసన గళం వినిపించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

### కౌన్సిల్‌లో 131 అంశాలు ఆమోదం

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో 131 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశంలో 90 అంశాలు కలిగిన ప్రధాన అజెండాతో పాటు 42 అంశాలతో టేబుల్ అజెండాను కలుపుకొని మొత్తంగా 132 అంశాలను పొందుపరచడమైనదని, ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమై జీరో అవరు వరకు కౌన్సిల్ సభ్యుల వార్డు సమస్యలపై చర్చించిన అనంతరం అజెండాలో 132 అంశాలను చర్చించి.. 131 అంశాలు ఆమోదించగా, రెల్లి వీధి పేరు మార్పు అంశాన్ని తిరస్కరించడమైనదని మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఇతర ఉన్నతాధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ప్రధాన రహదారుల పనులు చేపట్టాలి


( ప్రభాతవార్త– విశాఖపట్నం )

భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదారులను తక్షణం పూర్తి చేయాలని వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటన భాగంగా.. ప్రతిపాదించిన రహదారులను ఆయన స్వయంగా పరిశీలించరు. ప్రధాన బృహత్తర ప్రణాళిక రహదారులలో 3.83 కి మీ మేర నిర్మిస్తున్న 80 అడుగుల నేరెళ్ళవలస – తాళ్ళవలస రహదారిని, 1.67 కి మీ పొడవున చేపట్టిన శివశక్తి నగర్ – హరిత ప్రాజెక్ట్ రహదారిని.. అదేవిధముగా 6.32 కి. మీ పొడవు గల చిప్పాడ – పోలిపల్లి 80 అడుగుల రహదారుల పనుల పురోగతిని పరిశీలించి పనులను వేగవంతం చేయాలని గుత్తేదారు సంస్థ ప్రతినిధులు, అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువు లోపల, నాణ్యతలో రాజీ పడకుండా పనులను ఎట్టిపరిస్థితుల్లో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రహదారులన్నీ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించే సమయానికి పూర్తిచేయాలన్నారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారిణి శిల్పా, పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదన రావు, కార్యనిర్వహక ఇంజనీర్ రామరాజు, ఉప కార్యనిర్వహక ఇంజనీర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గందరగోళానికి తావులేకుండా పారదర్శక రీతిలో రీ-సర్వే జరగాలి

### అధికారులను ఆదేశించిన శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ రఘురామ కృష్ణరాజు

విశాఖపట్టణం, నవంబర్ 21, ప్రభాతవార్త



పదేపదే తలెత్తుతున్న భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సమగ్ర ప్రణాళికతో కూడిన కార్యాచరణ రూపొందించాలని, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణలో పెట్టి అమలు చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డులు, రెవెన్యూ శాఖ అధికారులను రాష్ట్ర శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు ఆదేశించారు. సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజులతో కలిసి శుక్రవారం విశాఖపట్టణం జిల్లాలో పర్యటించిన ఆయన కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సమగ్ర భూ రీసర్వే, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రికార్డుల నిర్వహణ, సరిహద్దుల గుర్తింపు, అభ్యంతరాల స్వీకరణ, సమస్యల పరిష్కారంలో కలెక్టర్, జేసీ, ఆర్డీవో, తహశీల్దార్ ల పాత్ర, ప్రభుత్వ, ప్రయివేటు భూముల వర్గీకరణ, సర్వే ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. సర్వే, రెవెన్యూ చట్టాల్లో తీసుకురావాల్సిన సవరణలు, జీవోల గురించి చర్చించారు. పలు అంశాలపై సమీక్షించిన క్రమంలో ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా చేపడుతున్న సమగ్ర భూ రీసర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, లోపాలు తలెత్తకుండా, గందరగోళం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రీ సర్వే చేయనున్న గ్రామాల్లో ముందుగా దండోరా వేయించాలని, గ్రామసభలు విధిగా నిర్వహించి ప్రక్రియను సజావుగా చేపట్టాలని సూచించారు. రైతుల సమక్షంలోనే ప్రక్రియ మొత్తంగా సాగాలని, అభ్యంతరాల స్వీకరణకు వీలుగా మొబైల్ మెజిస్ట్రేట్ బృందాలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అశాంతికి, గందరగోళానికి తావులేకుండా సర్వే ప్రక్రియ కొనసాగాల్సి ఉందని పేర్కొన్నారు. ఎక్కడైనా వివాదాలు తలెత్తిన క్రమంలో ఇరువర్గాల సమక్షంలోనే పరిష్కార చర్యలు చేపట్టాలని, అనివార్య కారణాల వల్ల ఒకవర్గం రాకపోతే.. వారికి మరొక అవకాశం ఇవ్వాలని, అప్పటికీ రాకపోతే సుమోటాగా తీసుకొని నిబంధనలను అనుసరించి అధికారులు తుది నిర్ణయం తీసుకోవచ్చని ఛైర్మన్ స్పష్టం చేశారు. భూమి వ్యత్యాసాలకు సంబంధించి రైతుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. రీసర్వే అయిన భూములకు ఆటో మ్యుటేషన్ జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శాసన సభ డిప్యూటీ సెక్రటరీ రాజ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఐఐఎమ్ బిజినెస్ స్కూల్‌లో ఆధ్వర్యంలో నేవల్ డాక్ యార్డ్ రిటైర్డ్ ఉద్యోగులకు అవగాహన సదస్సు

(విశాఖపట్నం – ప్రభాతవార్త)




ఇంటిగ్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ మేనేజ్‌మెంట్ బిజినెస్ స్కూల్', నేవల్ డాక్‌యార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో నేవల్ డాక్‌యార్డ్ పదవీ విరమణ పొందిన సిబ్బంది, వారి జీవిత భాగస్వాముల కోసం స్థానిక ఎంవీపీ కాలానీలోగల ఐఐఎఎం సెమినార్ హాల్‌లో శుక్రవారం "అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈ సదస్సులో పదవీ విరమణ అనంతరం సమగ్రమైన ఒత్తిడులను ఎదుర్కొనే జీవన సరళిని లక్ష్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా కుటుంబ సంక్షేమం ఆరోగ్యం సంరక్షణ, సామాజిక ఆధ్యాత్మిక పరమైన జీవన విధానం, ప్రశాంతమైన జీవితానికి ఆర్థిక పరమైన అవగాహన తదితర అంశాలపై ఈ సదస్సులో చర్చించారు. ఐఐఎఎం డీన్ అండ్ సెక్రటరీ డా.ఎస్.పి.రవీంద్ర స్వాగత ప్రసంగం చేస్తూ మానవతా దృక్పథంతో కూడిన కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ఇచ్చిన నేవల్ డాక్‌యార్డ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ జీవితం ముగిసినా, వ్యక్తిగత అభివృద్ధి, జీవితాంతం, విద్య కొనసాగుతూనే ఉండాలని నొక్కిచెప్పారు.ముఖ్య అతిథి ఆచార్య వి. బాలమోహన్ దాస్ ప్రసంగిస్తూ తన పదవీ విరమణ తదనంతర అనుభవాలు పంచుకుంటూ, ఆరోగ్య పరిరక్షణతో కూడిన జీవితం సంతృప్తికర దశగా కొనసాగిస్తూ,సామాజిక సేవకు పునరాంకితమవ్వాలన్నారు.రీడ్ గ్రూప్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ వి.కృష్ణ మోహన్ కార్యక్రమ నిర్మాణం, లక్ష్యాలను వివరిస్తూ, పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది, వారి జీవిత భాగస్వాముల వైవిధ్యమైన అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్థిక పటిమ, ఆరోగ్యం, భావోద్వేగ శ్రేయస్సు, ఆధ్యాత్మిక మైండ్‌ఫుల్‌నెస్ అంశాల్లోని ప్రయోజనాలను వివరించారు. సీఈఓ – ఎస్డిఐ ఇమ్తియాజ్ అర్షాద్, పదవీ విరమణ కొత్త అవకాశాలకు పునాది వేస్తుందన్నారు.సేవా జీవితంలో అనేక పరిమితులు ఉన్నప్పటికీ, పదవీ విరమణ అనేది ముగింపు కాదని,పనితనంలో మార్పు మాత్రమే నన్నారు. వ్యక్తిగత ఆసక్తులు,అభిరుచులు అన్వేషించాలని, విశాఖపట్నం వేగంగా అభివృద్ధిచెందుతున్నదనీ, విభిన్న రంగాల్లో అవకాశాలు పెరుగుతున్నాయనీ తెలిపారు. అతిథి కెప్టెన్ ఆర్.ఆర్.కె.మూర్తి (రిటైర్డ్) తన నౌకాదళ అనుభవాలను పంచుకుంటూ, పదవీ విరమనంతరం ఆర్థిక భద్రత కోసం కచ్చితమైన ఆర్థిక ప్రణాళిక అవసరమన్నారు.ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నిత్యం నడక, వ్యాయామం చేయాలని సూచించారు. ప్రత్యేక ఆహ్వానితుడు శ్రీనివాస్ పొతిరెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం స్టార్ట్–అప్స్‌లో పెట్టుబడులు దిశగా అలోచించాలన్నారు. ఉద్యోగానంతర జీవితం గుర్తింపు, లక్ష్యం" అనే అంశంపై డా.సుశ్మిత గజులా (సైకాలజిస్ట్), మాట్లాడుతూ భావోద్వేగ, మానసిక మార్పులను, స్వీయ గుర్తింపు ఆర్థిక శ్రేయస్సు ముఖ్యమన్నారు. కమాండర్ వి.ఎస్.సి.రావు (బ్యాంక్ ఆఫ్ బరోడా), తేజ పెన్షన్ నిర్వహణ, పెట్టుబడులు, డిజిటల్ భద్రత, ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ వంటి ముఖ్య విషయాలను చర్చించారు. డా.నీరజ వెటరన్స్,జీవిత భాగస్వాముల ఆరోగ్యం– పై ప్రసంగిస్తూ వైద్యం, మానసిక ఆరోగ్యం, వెటరన్స్‌కు అందుబాటులో ఉన్న వైద్య సేవలను వివరించగా, ప్రొఫెసర్ నిమా "మైండ్‌ఫుల్‌నెస్, సంబంధాలు అండ్ ఆధ్యాత్మిక సమన్వయం,ధ్యానం, శ్వాసాభ్యాసాలు, ఆత్మపరిశీలన వ్యాయామాలు నిర్వహించారు. ప్రత్యేక అతిథిగా ప్రొఫెసర్ ఏ.నరసింహ రావు, అతిథులుగా గ్రూప్ కెప్టెన్ ఎ.ప్రభాకర్, కె.కుమార్ రాజా (ఎండి, కుమార్ రాజా కన్స్ట్రక్షన్స్) జరయ్యారు. ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, డా.ఉజ్వల్ కుమార్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమ కన్వీనర్ ప్రొఫెసర్ కృష్ణ మోహన్ పదవీ విరమణ ఒక కొత్త ఆరంభమని, వ్యక్తిగత అభివృద్ధి, సామాజిక సేవకు ఇది గొప్ప దశ అని పేర్కొన్నారు. ఐఐఎఎం ఫ్యాకల్టీ డా.ఉమా సుందరి, ఎన్ఐపిఎం సెక్రటరీ డా.కృష్ణ కుమారి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

## 13వ వార్డులో మహా అన్నసంతర్పణ

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త



జీవీఎంసీ 13వ వార్డ్‌లో శుక్రవారం కార్తీక మాస పోలి పాడ్యమి పర్వదినం పురస్కరించుకొని ఆరిలోవ సెక్టర్–5, ఉమా రామలింగేశ్వర ఆలయం వద్ద మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరై స్వామి వారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, టిడిపి సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, మహిళా ప్రధాన కార్యదర్శి కర్రి మణి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ బాషా, టీడీపి నాయకులు యల్లమిల్లి సురేష్ తో పాటు స్థానిక సంఘ పెద్దలు, టీడీపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ప్రభుత్వ ఆసరా

9వ పేజీ తరువాయి ..

ఇస్తున్నామని గుర్తు చేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారులకు రూ.5 లక్షల బీమా, 50 ఏళ్లు దాటితే పెన్షన్ వర్తింపజేసినట్టు వెల్లడించారు. సముద్రంలోకి వెళ్లిన వారు ప్రాణాలతో తిరిగి వచ్చే దాకా కుటుంబం ఆందోళనలోనే ఉంటుందని, మత్స్యకారులకు చేయాల్సింది ఇంకా ఎంతో ఉందన్నారు. రూ.150 కోట్లతో ఫిషింగ్ హార్బర్ ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. స్థానిక మత్స్యకారులు ఎప్పటి నుంచి అడుగుతున్న పక్కా ఇళ్ల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు పెద్ద ఉప్పాడలో రూ.1.39 కోట్లతో ప్రతిపాదించిన మత్స్యకారుల బహుళార్థ సాధక కేంద్రానికి.. చేపలు ఆరబెట్టే 7 ఫ్లాట్ ఫాంలకు శంకుస్థాపన చేశారు. మంగమారి పేటలో 30 మందికి రూ.6 లక్షల విలువైన సీవీడ్ రాఫ్టలను అందించారు. చేపల తిమ్మాపురంలో మోటార్లు తదితర పరికరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో రామారావు, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ, పాసి త్రినాథరావు, గొలగాని నరేంద్ర, చెట్టుపల్లి సన్యాసిరావు, సారిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001. ఫోన్ నెం.0891-2537792.
E-mail: ubin0817295@unionbankofindia.bank

**స్వాధీనత ప్రకటన** (రూలు 8 (1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు/హామీదారులు: 1) శ్రీ బొగ్గు శ్రీనివాసరావు,** నివాసం: డోర్ నెం.36-92-299, జై భారత్‌నగర్, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530008, **2) శ్రీమతి బొగ్గు శివ మోహన తులసీ,** భర్త: శ్రీ బొగ్గు శ్రీనివాసరావు, నివాసం: డోర్ నెం.36-92-299, జై భారత్‌నగర్, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530008 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.24,59,848.69/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్2 (eAB)** బ్రాంచ్ అధీకృత అధికారి గారిచే **తేది.30-12-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.21-11-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఋణగ్రహీత చెల్లించవలసిన బకాయి **రూ.24,59,848.69/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

దయచేసి గమనించండి, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, బహిరంగ వేలం కోసం నోటీసు ప్రచురించే తేదీకి ముందు లేదా సెక్యూర్డ్ ఆస్తులను లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయడానికి ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఒప్పందం నుండి కొటేషన్లు లేదా టెండర్లను ఆహ్వానించే తేదీకి ముందు ఎప్పుడైనా మేము చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు పైన డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లించడం ద్వారా మీరు సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవచ్చును.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, జయభారత్ నగర్, నూకాంబ గుడి దగ్గర, కంచరపాలెం గ్రామం యొక్క సర్వే నెం.32లోని 108.47 చ॥గ॥లు లేదా 90.70 చ॥మీ॥ల స్థలంలో డి.నెం.36-92-299, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.63266తో గల 750.00 చ॥అ॥లు క్రింది అంతస్తు మరియు 750 చ॥అ॥లు మొదటి అంతస్తులతో గల యావత్తు ఆస్తి శ్రీ బొగ్గు శ్రీనివాసరావు, తండ్రి: రాజు గారికి చెందినది. **ఆస్తికి హద్దులు: తూర్పు:** సిసి రోడ్డు, **దక్షిణం:** కొంగరాన దీప్‌కుమార్ గారి ఇల్లు, **పడమర:** కాపుగంటి ఈశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం:** సిసి రోడ్డు.

**(గమనిక: తేది:08.03.2023 స్వాధీనత నోటీసు ఉపసంహరించుకోబడినది.)**

తేది : 21-11-2025 | సం/- అధీకృత అధికారి
స్థలం : విశాఖపట్నం | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## శ్రీకాకుళం జిల్లాలో కిడ్నీ వ్యాధులపై సమగ్ర అధ్యయనం : డా.టి.రవిరాజు వెల్లడి



విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలోని తీర ప్రాంత మండలాల్లో కిడ్నీ వ్యాధులపై సమగ్ర అధ్యయనం ప్రారంభించామని కిడ్నీ వ్యాధుల పరిశోధన ప్రాజెక్టు మెంటర్, ప్రముఖ నెఫ్రాలజిస్ట్, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వీసీ, రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ టి.రవిరాజు తెలియజేశారు. శుక్రవారం ఆంధ్ర వైద్య కళాశాల డాక్టర్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో 18 శాతం జనాభా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నట్లు తమ పరిశోధనలో వెల్లడైందని ఈ నేపథ్యంలోనే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ కిడ్నీ వ్యాధులపై పరిశోధనలకు అనుమతి ఇచ్చిందని మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుందని పేర్కొన్నారు. ఇందుకు 6.01 కోట్ల రూపాయలు కేటాయించినట్లు వివరించారు. ఉద్దానం ప్రాంతంలోని ఇచ్చాపురం కవిటి, కంచిలి, మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో అధ్యయనం జరుగుతుందని చెప్పారు. ఈనెల 1వ తేదీ నుండి ఈ ప్రక్రియ లాంఛనంగా మొదలయిందని వివరించారు. శాంపిల్ సర్వేలో భాగంగా రక్త, మూత్ర పరీక్షలు నిర్వహిస్తామని వాటిని ఆంధ్ర వైద్య కళాశాలలో కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన ల్యాబ్ లో నిర్వహిస్తామని వివరించారు. కిడ్నీ వ్యాధులు తీవ్రతరం కాకుండా కొత్తగా మూడు రకాల మందులు వచ్చాయని వ్యాధి ప్రారంభ దశలో వాటిని వాడినట్లయితే వ్యాధి అదుపులో ఉంటుందని పేర్కొన్నారు అయితే ఈ కిడ్నీ వ్యాధులు ఏ కారణాల వల్ల వస్తున్నాయో తెలియడం లేదని ముఖ్యంగా పంటల్లో పురుగుల మందులు వాడడం, నీటి కాలుష్యం, మధుమేహం వల్ల వస్తున్నట్లు పరిశోధనల్లో తెలుస్తోందని వివరించారు. 1990 చివర్లో శ్రీకాకుళం జిల్లాలోని వీరఘట్టం మండలాల్లో వ్యాధిని గుర్తించినట్లు పేర్కొంటూ మళ్లీ వ్యాధి ప్రబలకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కొత్త ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వివరించారు. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి నియంత్రణ ధ్యేయంగా తమ పరిశోధనలు సాగుతాయని తుది నివేదికలో కూడా పలు విషయాలు పొందుపరుస్తామని డాక్టర్ రవిరాజు పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధుల మూలాలు కనుగొనడం ద్వారా ఉద్దానం ప్రాంతంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని తొలి విడతలో 5,500 మంది నుండి నమూనాలు సేకరిస్తామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు తాము పంపిన ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకుని పరిశోధనకు ఐసీఎంఆర్ ఆమోదం తెలిపిందన్నారు. క్యాంపు విధానంలో 18 ఏళ్లకు పైబడిన వారి నమూనాలను సేకరిస్తామని ఆధునిక బయోమార్కర్స్ విధానంలో పరీక్షిస్తామన్నారు. దీనివల్ల బాధితులకు ఒకటి, రెండు సంవత్సరాల్లో కిడ్నీ సమస్య ఏ స్థాయిలో రావచ్చున్నది స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఆర్ఎన్ఏ సీక్వెన్సింగ్ విధానంలో జన్యుపరమైన పరీక్షలు కూడా ఈ పరిశోధనలో భాగంగా చేస్తామని తెలిపారు. దీనివల్ల బాధితులకు జన్యుపరంగా కిడ్నీ వ్యాధులు వస్తాయా? రావా? అని కూడా తెలుస్తుందని పేర్కొన్నారు. ఉద్దానంలోని వేరువేరు ప్రాంతాల్లో మట్టి, నీరు, గాలి, వరి, చేపలు, కూరగాయల నమూనాలు సేకరించి కూడా పరీక్షిస్తామన్నారు. వీటి ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని డాక్టర్ రవిరాజు పేర్కొన్నారు. కేజీహెచ్ కిడ్నీ వ్యాధుల విభాగాధిపతి డాక్టర్ జి. ప్రసాద్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యారాణి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణను పటిష్టంగా అమలు జరపాలి

ఆనందపురం, నవంబర్ 21, ప్రభాతవార్త:



ఘన వ్యర్థాలు నిర్వహణపై క్లాప్ మిత్రలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి వారు ఎం వి ఎ శ్రీనివాసరావు సూచించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆనందపురం మండలం వెల్లంకిలో లోకల్ ట్రైనింగ్ సెంటర్ వద్ద మండలంలోని 26 పంచాయతీలలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలు, పంచాయతీ కార్యదర్శులకు ఘన వ్యర్థాల నిర్వహణపై ఒకరోజు శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఘన వ్యర్థ పదార్థాలను సేకరించడం, రవాణా చేయడం, శుద్ధి చేయడం పారవేయడం వంటి వాటిపై శిక్షణ అందించాలన్నారు. ఇది పర్యావరణం, ప్రజల ఆరోగ్యంపై వ్యర్థాల యొక్క ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి ఉద్దేశించిన ఒక క్రమబద్ధమైన ప్రక్రియ అని సక్రమంగా నిర్వహించాలన్నారు. ఘనంగా వ్యర్థాలనుంచి సేంద్రీయ పదార్థాలు, ప్లాస్టిక్‌ల రీసైక్లింగ్, శక్తి ఉత్పత్తికి మంచి అవకాశాలు ఉన్నాయని అధికారులు వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నారాయణ మూర్తి, ఎన్ ఆర్ డి ఐ ప్రతినిధి కె.నాగరాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. జానకి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. సత్యనారాయణ, వెల్లంకి సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెల్లంకి గ్రామంలో వీధులను శుభ్ర పరిచారు.

## సోలార్ రూఫ్ టాప్‌ను నిర్మించుకోండి! విద్యుత్ బిల్లును జీరో చేసుకోండి..

### ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్.ఏ.ఈ. ఇంటింటా ప్రచారం



మాధవధార, నవంబర్ 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఏపీఈపిడిసి ఎల్) సి.ఎం.డి. ఆదేశాల మేరకు విశాఖలోని ఎన్ఎస్‌టిఎల్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో సోలార్ రూఫ్ టాప్ ను ఇంటిపై ఏర్పాటు చేసుకుంటే కలిగే ప్రయోజనాలను వినియోగదారులకు తెలియజేస్తూ ఇంటింటా అవగాహన కార్యక్రమం (ప్రచారం)ను నిర్వహించారు. శుక్రవారం ఎన్.ఎస్.టి.ఎల్. సెక్షన్ ( యూనిట్) పరిధిలో ఉన్న, మాధవధార, కళింగ నగర్, విద్యానగర్, అశోక్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ విద్యుత్ వినియోగదారుల ఇళ్లపై ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం, గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ (పథకం)సబ్సిడీని సొంత ఇల్లు కలిగిన వినియోగదారులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏ.ఈ వెంకటేశ్వర మాట్లాడుతూ, ఒక్కసారి పెట్టుబడితో వినియోగదారుడు 20 ఏళ్ల వరకు ఇంటికి అవసరమైన విద్యుత్తును ఉపయోగించు కోవడమే గాక, వాడు కోగా మిగిలిన అదనపు విద్యుత్తును విద్యుత్ సంస్థకు విక్రయించడం ద్వారా వినియోగదారుడు తిరిగి ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. అందువలన ఇంటి యజమానులు తమ ఇంటిపై రాయితో కూడిన సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోవాలని, ఈ రూఫ్ టాప్ నిర్మాణం వలన వినియోగదారులకు కలిగే లాభాలు, ఏ విధంగా సొమ్ము ఆదా అవుతుందో తెలియజేశారు. సోలార్ రూఫ్ టాప్ ను ఇంటిపై ఏర్పాటు చేసుకున్న వినియోగ దారులందరికీ రాయితీతో సంబంధించిన రుణాలను తక్కువ వడ్డీకి అందివ్వనున్నట్లు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా మాధవధారలో 380 కిలో వాట్స్ కు సంబంధి 110 మంది వినియోగదారులు తమ ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ నిర్మాణానికి ముందుకు వచ్చారని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏ.ఈ వెంకటేశ్వరరావు తో పాటు ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కీలక సమస్యల పరిష్కారంలో కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకోవాలి

### -68వ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్

గాజువాక,నవంబర్ 21,ప్రభాతవార్త



వార్డ్ లలో కీలక సమస్యలు పరిష్కారానికి జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని జీవీఎంసీ 68వ వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ కోరారు. శుక్రవారం జరిగిన జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో 68వ వార్డు ప్రజలకు సంబంధించిన కీలక సమస్యలను కార్పొరేటర్ గుడివాడ అనుష మరోసారి ధృడంగా లేవనెత్తారు. ప్రజల అవసరాల దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. రోడ్లు, డ్రెయినేజ్ అభివృద్ధి పనులు, పార్కులు,ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు,అక్కిరెడ్డిపాలెం..నాతయ్యపాలెం మధ్య క్రాస్‌ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, మింది ఫిల్టరేషన్ ప్లాంట్ బ్యాక్‌వాష్ నీటిని మిండి పెద్ద చెరువుకు మళ్లింపు తదితర ముఖ్య అంశాలు పై చర్చించినట్లు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ తెలిపారు.

## ఘనంగా పోలి పాడ్యమి



మాధవధార, నవంబర్ 21,ప్రభాతవార్త

మాధవధారలో వెలసిన భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం ఘనంగా పోలి పాడ్యమి పూజలు నిర్వహించారు. తెల్లవారి నుంచి భక్తులు పెద్ద ఎత్తున శివాలయంకు తరలివచ్చారు. జలధార లో భక్తులు స్నానం ఆచరించి, దేవస్థానం అధికారులు ఏర్పాటుచేసిన పెద్ద కొలనులో మహిళలు కార్తీక దీపంలు వదిలినారు. పోలి పాడ్యమి విశేషాలు భక్తులుకు ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ విపులంగా వివరించారు.

## విశాఖలో 4 గురు ఎస్సైలకు బదిలీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దువ్వాడ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న ఎల్ శ్రీనివాసరావును ద్వారకా క్రైమ్‌కు, త్రీ టౌన్ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న ఎస్ సంతోష్ కుమార్‌ను ద్వారక లా అండ్ ఆర్డర్‌కు, ద్వారక క్రైమ్‌లో ఉన్న సిరిపురపు రాజును త్రీ టౌన్ ల్యాండ్ ఆర్డర్‌కు, ద్వారక లా అండ్ ఆర్డర్‌లో ఉన్న జే ధర్మేంద్రను దువ్వాడ లాండ్ ఆర్డర్‌కు బదిలీ చేశారు.

## మాజీ సర్పంచ్ అమరపిన్ని జోగినాయుడు ఇకలేరు!

### -నివాళులర్పించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



గాజువాక,నవంబర్ 21,ప్రభాతవార్త

దేశపాత్రునిపాలెం మాజీ సర్పంచ్, షిప్ యార్డు రిటైర్డ్ ఉద్యోగి అమరపిన్ని జోగినాయుడు శుక్రవారం ఉదయం అనారోగ్యం కారణంగా కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన సుగర్ వ్యాధికి చికిత్స పొందుతున్నారు. ఉదయం 5 గంటల సమయంలో ఒక్కసారిగా తన ఇంటి వద్ద బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మొదట ఉక్కునగరం జనరల్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లుతున్న సమయంలో మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయారని వారి కుమారుడు కిశోర్ తెలిపారు. పెందుర్తి శాసనసభ్యులు పంచ కర్ల రమేష్ బాబు, జనసేన రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, కార్మిక సంఘం నాయకులు ఆదినారాయణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. శాసనసభ్యులు పంచకర్ల మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసేవారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం జోగినాయుడు అంతిమ యాత్రలో వారి అల్లుడు బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్టు కరణంరెడ్డి నరసింగరావు, నాయకులు బాటా శ్రీనివాస్, గూటూరు శంకరరావు, బొండా యల్లాజీ రావు,ఒమ్మి.రంగనాయకులు, కిలాని ముసలయ్య, చేబ్రోలు అశోక్, బొత్స జగదీష్ ,నాగరాజు, మద్ది కృష్ణారెడ్డి, మనోహర్ తదితరులు పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులు ఏవి.రామా రావు, కమార్తెలు కమల, జ్యోతి, చిన్నారి, పెద్ద అల్లుడు కోనా రామానాయుడు, మనవల్లు మనవరాల్లు చిరు, ఫనేంద్ర, కోహిల్, ఆశ్రిత, సాహితి తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు సాధికారత కల్పించడమే లక్ష్యం

విశాఖపట్నం , నవంబర్ 21 ప్రభాతవార్త

కాఫీ రైతులకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఫార్మర్ సపోర్ట్ పార్టనర్షిప్ (ఎఫ్ ఎస్ పీ) కార్యాచరణ ఉంటుందని టాటా స్టార్‌బక్స్ ప్రాంతీయ మార్కెటింగ్ అభివృద్ధి అధికారి సుశాంత్ దాష్ తెలిపారు. ఎఫ్ ఎస్ పీ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్‌బక్స్ కాఫీ కంపెనీ అండ్ టాటా స్టార్‌బక్స్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో ప్రారంభించబడిన ఫార్మర్ సపోర్ట్ పార్టనర్షిప్ (ఎఫ్ ఎస్ పీ) 2030 నాటికి 10 వేల మంది భారతీయ కాఫీ రైతులకు సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఎఫ్ ఎస్ పీ స్థానిక వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులను ఓపెన్ సోర్స్ వ్యవసాయ శాస్త్రం ద్వారా ప్రపంచ వ్యవసాయ ఉత్తమ పద్ధతులకు అనుసంధానిస్తుందన్నారు. భారతదేశ కాఫీకి స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించడానికి వ్యవసాయం, స్థిరత్వంలో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి మద్దతు ఇస్తుందన్నారు. రైతుల భాగస్వామ్యంతో సాంకేతిక "మోడల్ ఫామ్‌లను" ఎఫ్ఎస్‌పీ ఏర్పాటు చేయనుందని, ప్రపంచ అభ్యాసాలను మిళితం చేయటం, కాఫీ వ్యవసాయ శాస్త్రంలో ఉత్తమ పద్ధతులను పొందుపరచటం, స్థిరమైన పరిష్కారాలను పరీక్షించడం చేయనుందన్నారు. కొత్త రకాలను పరీక్షించడానికి, భారతీయ పద్ధతులు, పరిస్థితులకు అనుగుణంగా వినూత్న వ్యవసాయ పద్ధతులపై జ్ఞానాన్ని అందించడానికి మరియు కాఫీ నాణ్యత, ఉత్పాదకత, వాతావరణ స్థిరత్వంను మెరుగుపరచడానికి ఇతర వ్యవసాయ అటవీ కార్యక్రమాలను గురించి పరిజ్ఞానం పంచుకుంటుందని చెప్పారు. రైతులు తమ పంటల నాణ్యతను, వారి లాభదాయకతను మెరుగుపరచడంలో సహాయపడటానికి సాంప్రదాయ పద్ధతులపై నూతన ప్రక్రియలను రూపొందించడం దీని లక్ష్యం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కాఫీ పండించే ప్రాంతాలలోని రైతు మద్దతు కేంద్రాలతో భాగస్వామ్యం సైతం ఇందులో భాగంగా ఉందని, ఇక్కడ వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశోధనలకు సంబంధించి రైతులతో నేరుగా కలిసి పనిచేస్తారు మరియు స్టార్‌బక్స్ ప్రస్తుత "మోడల్ ఫామ్‌ల" నుండి నేర్చుకుంటారని చెప్పారు.

## పసికందు అనుమానాస్పద మృతి కేసులో చురుకుగా దర్యాప్తు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పసికందు అనుమానాస్పద మృతి కేసులో పోలీసులు చురుకుగా దర్యాప్తు చేస్తున్నారు. మనిషి అన్నవాడు చనిపోతున్నాడని ఓ కవి పాట ద్వారా ఆవేదన వ్యక్తం చేసినట్టుగా, మానవత్వాన్ని మంట గలిపి పుట్టిన పసికందును ముక్కలుగా నరికేసి కాలువలో పడేసిన అమానుష సంఘటన తాటి చెట్లపాలెం, సంజీవయ్య కాలనీలో చోటు చేసుకున్న విషయం తెలిసిందే. బెతస్త చర్చ్ వెనకాల సంజీవయ్య కాలనీ -1 సచివాలయం సమీపంలోని ఇళ్ల మధ్యలో గల కాలువలో పుట్టిన బిడ్డను ముక్కలు ముక్కలుగా నరికి గుర్తుతెలియని వ్యక్తులు పడేయడంతో గురు వారం పోలీసులు పరుగులు తీసిన విషయం విధితమే. పుట్టగానే పసికందును ముక్కలుగా నరికి చంపేసినట్టు పోలీసులు భావిస్తున్నారు. చనిపోయిన పసికందు మగ శిశువుగా పోలీసులు నిర్ధారించారు. కాలువలో నరికి వేసిన చేతులు, కాళ్లు ఇతర భాగాలు దొరికాయి గాని తల భాగం దొరకపోవడం గమనార్హం. స్థానికంగా ఉన్నవారే ఈ పని చేసినట్టు భావించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా సరైన ఆధారాలు దొరక లేనట్టు తెలిసింది. వివాహేతర సంబంధం వలన పుట్టిన పసికందును ఇలా చేసి ఉండవచ్చని ఆ దిశగా శుక్రవారం ఎస్ఐలు అజయ్, విజయ్, పీసీ నారాయణ, రామకృష్ణ, పోలీస్ సిబ్బంది సంఘటన ప్రాంతంలో ఎంక్వయిరీ మొదలుపెట్టారు. సిఐ కే రవికుమార్ నేతృతంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మౌర్య సింహ చేతులు మీదుగా 319 మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

గాజువాక,నవంబర్ 21,ప్రభాతవార్త



విశాఖపశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపం వద్ద స్కిల్ డవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరోద్యోగ యువత నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్యసింహా పాల్గొని 319 మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహించి బంగారు బాట వేసుకోవాలని యువతకు సూచించారు. మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు, జింక్ ఆంజనేయ స్వామి ఆలయ మాజీ ట్రస్టి కాకి పోలిరెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 86వ వార్డ్ రసాలమ్మ కాలనీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

గాజువాక,నవంబర్ 21 ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం 86వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శుక్రవారం రాసాలమ్మ కాలనీ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వద్ద నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వెలుగుల పరుశురాముడు, భూపతిరాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ, శ్రీనివాస్ పట్నాయక్, రమణారెడ్డి, వెంకట్రావు, సాయి, నాగరాజు, కేబుల్ బుజ్జి, వివేక్ వర్మ, షరీఫ్, జగన్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ కేసులో మృతుని కుటుంబ సభ్యులకు,క్షతగాత్రులకు రూ.3.5 లక్షల పరిహారం అందజేత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



హిట్ అండ్ రన్ కేసులో రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా మృతి చెందిన కుటుంబ సభ్యులకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు కలిపి రూ.1.5 లక్షల పరిహారాన్ని అందజేసినట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు కావలసిన సహాయం అందజేయడం జరుగుతున్నదన్నారు. ఈ సహాయక కేంద్రం తీసుకున్న చర్యల ఫలితంగా, హిట్ అండ్ రన్ కేసులో చని పోయిన విజయనగరం జిల్లా, డెంకాడ మండలం, రఘు మండ, గ్రామానికి చెందిన, భవిరి శెట్టి. రామకృష్ణ భార్య భవిరిశెట్టి రేవతికి రూ.2 లక్షలు, గాయపడిన విశాఖపట్నం సిటీ, గాజువాక, నాతయ్యపాలెం గ్రామానికి చెందిన జగతా నాగేశ్వరరావు, సీతమ్మ ధార, కే.ఆర్.ఎమ్. కాలనీకి చెందిన పాల. సత్యనారాయణ గాజువాక, మండలం, తోకాడ గ్రామానికి చెందిన పాతకోట. శ్రీకర్ లకు ఒక్కొక్కరికి రూ. 50 వేలు చొప్పున రూ.1.5 లక్షలు, వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఇంతవరకు విశాఖపట్నం సిటీ పరిధిలో హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల్లో 97 మంది బాధితులకు మొత్తం రూ.78,50,000లు పరిహారం అందజేయడం జరిగిందన్నారు.హిట్ అండ్ రన్ కేసుల్లో, పరిహారం కోసం, ఎవరైనా సహాయం కొరకు, రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం, నందు గాని, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి గాని సంప్రదించగలరనీ సీపీ బాగ్చి తెలిపారు.

## అక్షరాస్యతపై వాలంటీర్లకు శిక్షణ



ఆనందపురం, నవంబర్ 21, ప్రభాతవార్త:

ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం అక్షర ఆంధ్ర కార్యక్రమం క్రింద వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 225 మంది వాలంటీర్ టీచర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. గ్రామాల్లో అక్షరాస్యత పెంపుదల లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమం ప్రకారం, శిక్షణ పొందిన ప్రతి వాలంటీర్ టీచర్ తమ గ్రామంలోని 10 మంది చదువులేని పెద్దలకు, 100 రోజుల పాటు, ప్రతిరోజూ ఒక గంట చొప్పున చదువు నేర్పాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వయోజన విద్య విభాగం నుండి ఏడి చిన్ని కృష్ణ, డీఆర్‌డీఏ నుండి హెచ్‌డీ ఏపీఎం వెంకటలక్ష్మి, ఎంఢీఓ కార్యాలయం నుండి ఏఓ వేదుల రత్నం, ఏపీఎం ఎస్తేరు రాణి పాల్గొని వాలంటీర్ టీచర్లను అభినందించారు. అక్షరాస్యత సాధనలో వాలంటీర్ల పాత్ర కీలకమని, గ్రామస్థాయిలో విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

గాజువాక,నవంబర్ 21,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం మల్కాపురం మరిడి మాంబ కళ్యాణ మండపంలో స్కిల్ డవ్ లప్ మెంట్ కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళాను శుక్రవారం ఎమ్మెల్యే పి గణబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించమన్నారు. యువత నుంచి విశేష స్పందన లభించిందని అన్నారు. నిర్వహించిన జాబ్ మేళాలో 25 కంపెనీల పాల్గొన్నాయని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి జాబ్ మేళాను ఏర్పాటు చేస్తామని, నిరుద్యోగులైన యువత యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో యువత ఎక్కువగా ఉన్నందువల్ల ఈ జాబ్ మేళా ఉపయోగపడుతుందని అన్నారు. చాలామంది ఆంధ్ర ప్రదేశ్ వైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారని పరిశ్రమలు వస్తే యువతకి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 61వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి సోమేష్,జింక్ ఆంజనేయస్వామి ఆలయమాజీట్రాస్టి కాకిపోలిరెడ్డి,నాయకులు జోజిబాబు, కూటమినాయకులు, నిరుద్యోగయువత తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంపై శిక్షణ



పద్మనాభం, నవంబరు 21, ప్రభాతవార్త

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీ కరణలో బాగంగా పద్మనాభం గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో బాగంగా శుక్రవారం డిఎలడి ఒ.నిర్మలాదేవి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు పర్యావరణం పరిరక్షించడం, పచ్చదనం పెంపొందించడంపై అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పై అంశంపై ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో తడిచెత్త,పొడిచెత్త సేకరించి సంపద కేంద్రాలకు తరలించి సేంద్రియ ఎరువులను తయారు చేయాలని ఆమె సూచించారు. ప్రతి రోజు పారిశుధ్యం మెరుగుపర్చి ప్రజల ఆరోగ్యంను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఒఆర్‌డి బి.వి.రమణ,నగేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి ఊరేగింపు

పద్మనాభం, నవంబరు21, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామంలో ఉన్న శ్రీధర్మ శాస్త అయ్యప్ప సేవా పీఠం గురుస్వామి సామ వేదం బదిరకావాసు,ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్పస్వామి వారిని భక్తి శ్రద్ధలతో స్వాములు ఊరేగింపు కార్యక్రమంను నిర్వహించారు. స్వాములకు ఇరిముడులు రెండు రోజుల ముందు ఈ ఊరేగింపు నిర్వహించడం ఈ పీఠం సాంప్రదాయం. ఈ నేపథ్యంలో పల్లెగెడ్డ వద్ద ఉన్న అయ్యప్పస్వామి పీఠం నుండి మద్ది జంక్షను మీదుగా గ్రామంలో సమీపంలో ఉన్న గోస్తనీ నది వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, పులి వేషాలు,స్వాముల నృత్యాలతో స్వామివారిని ఊరేగించారు. గ్రామంలో స్వామికి ప్రజలు విశేష పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.సత్య నారాయణ, బుగత శ్రీను, ఎర్రినాయుడు, కనకల ప్రకాష్ పాల్గొన్నారు.

## 75వ వార్డులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోటి సంతకాల సేకరణ



గాజువాక,నవంబర్ 21,ప్రభాతవార్త

జీవీఎంసీ 75వ వార్డులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వార్డు వైకాపా అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో వార్డ్‌లోని మొల్లి వాని పాలెం వద్ద శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి సంతకాలు సేకరణ చేసారు. వైకాపా నాయకులు మారేడుపూడి పరదేశి, నక్క వెంకటరమణ గొందేసి వెంకటరమణారెడ్డి, గొందేసి పైడిరెడ్డ, ఉరుకుటి సింహాద్రి, ములకలపల్లి వెంకటేష్, పెట్టా రెడ్డి, వంగలపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బుడ్డివలస అగ్రహారం శ్మశాన వాటికకు దారి కల్పించండి..

పద్మనాభం, నవంబరు 21, ప్రభాతవార్త



మండలంలో బుడ్డివలస గ్రామంలో ఉన్న శ్మశాన వాటికకు రోడ్డు నిర్మాణానికి అవకాశం కల్పించాలని శుక్రవారం గ్రామ ప్రజలు భారీగా తహాశీల్దారు కార్యాలయానికి తరలి వచ్చి ఫిర్యాదు చేసారు. వారు మాట్లాడుతూ ఈ శ్మశాన వాటిక రోడ్డు నిర్మాణానికి నలుగురు రైతులు అడ్డుపడడంతో గతంలో రెండు సార్లు మంజూరైన నిధులు వెనక్కు వెళ్లిపోయాయని వారు డిప్యూటీ తహాశీల్దారు చంద్రశేఖర్‌కి వివరించారు. దీంతో మృతదేహాలను శ్మశాన వాటికకి తీసుకెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారని వారు అన్నారు. తమ గ్రామ శ్మశాన వాటిక రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. తహాశీల్దారు కె.ఆనందరావు సోమవారం కార్యాలయానికి వస్తారని, అనంతరం ఈ సమస్యను పరిష్కరిస్తారని చంద్రశేఖర్ చెప్పారు.

## వందేళ్ళ చరిత్ర గల ముడసర్లోవ పార్కును అభివృద్ధి చేయండి

### జీవీఎంసీ కమిషనర్, మేయర్‌కు కార్పొరేటర్ కెల్లా సునీత వినతి



ఆరిలోవ నవంబర్ 21 ప్రభాతవార్త

వందేళ్ల చరిత్ర గల ముడసర్లోవ పార్కును అభివృద్ధి చేయాలని, పార్కులో కనీస మౌనిక వసతులు, మంచి నీటి సదుపాయం, మరుగుదొడ్లు లేక పర్యాటకులు నానా అవస్థలు పడుతున్నారని, జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు తెలియజేసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా వార్డులో ఉన్నటువంటి సమస్యలు శానిటేషన్ వర్కర్ల సంఖ్య పెంచాలని, డంపింగ్ యార్డ్ వెనుక గల రోడ్లలో విప రీతంగా బిల్డింగ్ వేస్ట్ వెయ్యడం అదేవిధంగా జీవీఎంసీ వాహనాలలో కూడా వేస్ట్ వేయడం జరుగుతుందని వీటిని అరికట్టి ఆ రోడ్లలో వీధిలైట్లు ఏర్పాటు చెయ్యాలని, జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ శ్రీకాంత్ నగర్‌లో 448 నివాసాలు ఉన్నాయని.. వీరు డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గతంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీలు వేయడం జరిగిందని వాటి స్థానంలో కొత్త పైపులు వెయ్యాలని కోరారు. ఆరిలోవ కాలనీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర గల మార్కెట్ యార్డ్ నిర్మించి ఎనిమిది సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ అందుబాటులో రాలేదని, వెంటనే మార్కెట్ యార్డును అందుబాటులోకి తీసుకురావాలని వినతిపత్రంలో కోరారు.

## డిసెంబర్ 3న హనుమత్ వ్రతం

విశాఖపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త



స్థానిక మెయిన్ రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు తేదీ 3-12-25 బుధవారం హనుమత్ వ్రతం ఉత్సవం అత్యంత వైభవంగా జరుగును. ఈ సందర్భంగా ఉదయం 6 నుండి 7:30 వరకు ప్రత్యేక పూజ జరుగును. సదరు పూజనకు రూ.300 చెల్లించిన వారికి లడ్డు,పులిహార, సింధూరం, ఇవ్వబడునని కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు తెలియజేసినారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/21/2025 11:01 PM Page 1






# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**- సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపించండి**
**- జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**
**- పిజిఆర్ఎస్‌కు 151 అర్జీలు**

**పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త**

పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 151 వినతులు వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు ఐ టి డి ఏ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు వచ్చిన అర్జీదారులు నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, ఆర్డిఓ లోకేశ్వరరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నా రు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు అర్జీదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలి, అర్జీలు నేటికి పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కి కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ( మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ ) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పిడి వి. మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బిఎస్ నంద్, జిల్లా ఖజానా లెక్కల శాఖ అధికారి ఆర్ ప్రసాద్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్మోహనరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వి. రమణ రావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి దేవేంద్రుడు, మరియు ఇతర జిల్లా అధికారులు, పలు మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు డిగ్రీ స్పాట్ అడ్మిషన్లకు చివరి రోజు

**పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో స్పాట్ అడ్మిషన్స్ కు ఈనెల 22 వ తేదీ శనివారం చివరి తేదీ అని మొదటి సంవత్సరం అడ్మిషన్లకు గాను స్పాట్ అడ్మిషన్స్ కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టి అబ్బాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ క్రింది గ్రూపులలో ఖాళీ వివరాలు : కెమిస్ట్రీ:5 ఫిజిక్స్ 3 కంప్యూటర్ సైన్స్ 2 ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు శనివారం కళాశాల ఆఫీసును సంప్రదిం చవలసినదిగా ప్రిన్సిపాల్ సూచించారు.

## జిల్లాలో15.74 లక్షలు చేపపిల్లలు పంపిణీ..

**- జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి డా.శ్రీనివాసరావు**

**రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో 750 మంది గిరిజన రైతులకు 15 లక్షల 74 వేలు చేప పిల్లలను పొలాల్లో చిన్న చెరువుల్లో వేసి పెంచుకొని ఆర్థిక లబ్ధి పొందటానికి నూరుశాతం సబ్సిటీపై ఇచ్చినట్టు జిల్లా మత్స్య శాఖ అభివృద్ధి అధికారి డా.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం రంపచోడవరం మత్స్యశాఖ కార్యాలయం వద్ద మత్స్యశాఖ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ మత్స్య దినోత్సవ కార్యక్రమానికి అయన వచ్చారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో అయన మాట్లాడుతూ జిల్లాలో 22 మండలాల్లో 12 సచివాలయ మత్స్య సహాయకులు పనిచేస్తున్నారని అన్నారు. జిల్లాలో 18 మత్స్య సొసైటీలు కొనసాగుతున్నాయని అన్నారు. పాడేరు డివిజన్ లో ఒక రిజర్వాయిర్, 5 మైనర్ ఇరిగేషన్ చెరువులు, రంపచోడవరం డివిజన్ లో 12 ఉన్నాయని తెలిపారు. దార్తీ అభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ ( డి. ఏ. జూగా ) పథకంలో ఎంపిక చేసిన తాజంగి, ముసురుమిల్లి, ఊర్లకుల పాడు, నేలకోట, సింగంపల్లి, దొనేపల్లి సొసైటీలకు 90 శాతం సబ్సిటీ పై సైకిల్, ఐస్ బాక్స్ 6 యూనిట్లు, మోటార్ సైకిల్, ఐస్ బాక్స్ ఆరు యూనిట్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సైకిల్ యూనిట్ రూ. 10 వేలు కాగా 10 శాతం లబ్ధిదారుని వాటా చెల్లించాలన్నారు. మోటార్ యూనిట్ రూ. 75 వేలుకు 10 శాతం చెల్లించాలని వివరించారు. వీటికి జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, రంపచోడ వరం మత్స్య శాఖ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్, సచివాలయాల మత్స్య శాఖ సహాయకులు సత్యనారాయణ, సత్యవతి, శివసాయి, శ్రీనుబాబు, రామకృష్ణ, కుమారి, రైతులు పాల్గొన్నారు.

## 25 కిలోల గంజాయి పట్టివేత..ఆరుగురి అరెస్ట్..!

**- 2 ద్విచక్ర వాహనాలు,5 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**కొయ్యూరు, నవంబర్ 21, ప్రభాతవార్త**



ఒడిశా రాష్ట్రం చిత్రకొండ నుండి కర్ణాటకకు గంజాయి రవాణా చేస్తున్న ఆరుగురిని మండలంలోని చీడిపాలెం జంక్షన్ వద్ద పట్టుకున్నట్లు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుల నుండి మొత్తం 25 కేజీల గంజాయిని, 2 మోటార్‌సైకిళ్లు, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించనున్నట్లు వివరించారు. గంజాయి సాగుకు, రవాణాకు పాల్పడిన వారి పైనా, వారికి సహకరించిన వారి పైనా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. గంజాయి సాగుకు రవాణాకు దూరంగా ఉండాలని ఆయన హితవు పలికారు.

## సబ్సిటీపై మినుము విత్తనాలకు ధరకాస్తులు ఇవ్వండి: ఏ.ఓ

**రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త**



రబీ వరి కోతలు పూర్తయిన వెంటనే పొలాల్లో భూసార పరిరక్షణ, నిత్యవసరాలకు ఉపయోగపడే మినుములు సాగుకు నూరు శాతం సబ్సిటీపై విత్తనాల కోసం గిరిజన రైతులు సమీప సచివాలయం వ్యవసాయ సహాయకులకు అర్జీలను ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి చక్రధర్ తెలియజేస్తున్నారు. 400 ఎకరాల్లో 32 క్వింటాళ్ల విత్తనాలను ఇవ్వాలనే లక్ష్యమన్నారు. ఒక్కో రైతుకు 8 కిలోలు విత్తనాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు.

## రూ.30 వేల రూపాయల సామాగ్రి వితరణ


**అనంతగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త**



పవన్‌కళ్యాణ్ వీరాభిమాని దాతృత్వం చాటుకున్నారు.. మండలంలోని రొంపల్లి పంచాయితీ గొడిం గ్రామంలో ఇటీవలే ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో విద్యుత్ సౌకర్యం కల్పించారు. శుక్రవారం తెనాలికి చెందిన పవన్ కళ్యాణ్ వీరాభిమాని రూ.30 వేల రూపాయల విలువగల వస్తువులను కొంతవరకు పాఠశాల, అలాగే గ్రామస్తులకు దుప్పట్లు, విద్యార్థులకు బట్టలు, తదితర వాటిని కూటమి నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్. లక్ష్మి, దేముడు, రవి, జనసేన నాయకులు కళ్యాణ్, అప్పనదొర, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ నిత్యవసరసరుకులు అక్రమ తరలింపు?

**కొయ్యూరు నవంబర్ 21 ప్రభాతవార్త**



శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం కేజీబీవీ నుండి కొన్ని నిత్యవసర సరుకులు ఒక వ్యాపారి ఆటోమూలం తరలించుకుపోతుండగా తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని వైసిపి నేత గోకిరి చిన్నారావు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కూడా పలుమార్లు కేజీబీవీ నుండి నిత్యావసర సరుకులు పక్కదోవ పట్టడం తాము గుర్తించామని, దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే ఈ విషయమై కేజీబీవీ ప్రత్యేకాధికారిణి పరిమళ ను వివరణ కోరగా తాము అత్యవసర సమయంలో నిత్యవసర సరుకులు, వంటగ్యాసు స్థానికుల నుండి చేబదులుగా తీసుకొని, అటుపై తమకు స్టాకు వచ్చిన తర్వాత తిరిగి చెల్లించేస్తామని, ఇందులో భాగంగానే మొంత తుఫాను సమయంలో తమ టెండర్ దారుని సలహా మేరకే స్థానిక వ్యాపారి నుండి కొన్ని నిత్యవసర సరుకులు చేబదులుగా తీసుకున్నామని, స్టాకు రావడం లేట్ అవడంతో, శుక్రవారం అప్పగిస్తుండగా కొంతమంది వాటిని పట్టుకున్నారని వివరించారు.

## సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

**గూడెం కొత్తవీధి, నవంబర్ 21, ప్రభాతవార్త**




గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీ అద్దర వీధి గ్రామంలో మండల పరిషత్ నిధుల ద్వారా సీసీ రోడ్ పనులు చేపట్టారు. గ్రామంలో 50 మీటర్ల పొడవున సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.2 లక్షల వ్యయం చేయగా, స్థానిక ప్రజలకు రాకపోకలు సులభమయ్యేలా ఈ సదుపాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, కోఆప్షన్ సభ్యుడు షేక్ దావీదు, గాలికొండ ఎంపిటిసి బుజ్జిబాబు, గుమ్మరేవుల సర్పంచ్ కమల, వైఎస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు వి. అరుణ్‌కుమార్, సీనియర్ నాయకులు కృప పాల్గొన్నారు. అద్దర వీధి గ్రామస్థులు సీసీ రోడ్ నిర్మాణం పూర్తి కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజల సౌకర్యాల కోసం నిధులు కేటాయించిన మండల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వయం సహాయ సంఘాలకు బ్యాంక్ రుణాల ద్వారా చేయూత

**- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త**




ప్రతి ఒక్క మహిళ లక్షాధికారిని కావాలని లక్ష్యంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందజేస్తుంది. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, డుంబ్రిగుడ మండలం లోని 38 స్వయం సహాయ సంఘాల గ్రూపుల సభ్యులకు 2కోట్ల 10 లక్షల10 వేల రూపాయల చెక్కును అందజేశారు.స్వయం సంఘ సభ్యులందరూ ఈ రుణాలను ఉపయోగించుకొని తిరిగి వాయిదా పద్ధతుల ద్వారా బ్యాంకులకు చెల్లించలన్నారు. డుంబ్రిగుడ మండలానికి చెందిన మల్బరీ తోటలా పెంపకం దారులకు 6 మంది గ్రూప్ సభ్యులకు ఒక లక్ష రూపాయలు చొప్పున ఆరు లక్ష రూపాయల వడ్డీలేని రుణం వడ్డీ లేని రుణం బ్యాంకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో(ఇన్ ఛార్జ్) ఏం లోకేశ్వరరావు, డిఆర్ డి.ఏపిడి వి మురళి, ఎల్‌డిఎం ఏం. మాతు నాయుడు, జిల్లా పట్టు పరిశ్రమల అధికారి కె అప్పారావు, స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం

**పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త**



గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కల్పవల్లి పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయ కమిటీ చైర్మన్ ఆదేశాల మేరకు శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.అన్న సమారాధన కార్యక్రమానికి దాతలు. పాడేరు వాస్తవ్యులు దాసరి నాగరాజు అప్పల నరసమ్మ దంపతుల ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరిగిందాని ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, కొణతాల సతీష్, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, కిల్లు చంద్రమోహన్ కుమార్ నాయుడు, లకే రత్నబయి ఆలా అమ్మవారి సేవకులు అమ్మవారిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సేవకులు మోద స్వరూప ఎం గోపాల్ వరలక్ష్మి ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ఐక్యత యాత్రకు ఏర్పాట్లు :డిప్యూటీ డైరెక్టర్ జి మహేశ్వరరావు

**అరకులోయ, నవంబర్ 21, ప్రభాతవార్త**




సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని త్వరలో అరకలోయలో ఐక్యత యాత్ర నిర్వహించనున్నట్లు విశాఖపట్నం, మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి మహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభ భాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొని, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మైభారత్ ఆధ్వర్యంలో అరకలోయలో ఐక్యత యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ యాత్ర అరకలోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి గిరిజన మ్యూజియం వరకు జరగనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొంటా రన్నారు. దేశభక్తి, సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించడం, యువతను భాగస్వాములను చేస్తూ ఐక్యత స్ఫూర్తి యాత్ర జరుగుతుందని చెప్పారు. దేశ తొలి ఉప ప్రధాని, సర్దార్ వల్లభ భాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, అత్యంత ధైర్యశాలి, రాజకీయ చతురత కలిగిన సర్దార్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. దేశవ్యాప్తంగా నెలరోజులపాటు ఐక్యత మార్చ్ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత డిప్యూటీ డైరెక్టర్ జి మహేశ్వరరావు తెలియజేశారు. ఈ సమావేశంలో అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్ ప్రోగ్రాం అధికారులు పి నాగబాబు, వై విజయలక్ష్మి పాల్గొన్నారు.

## నరసింగపేట ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

**- ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి విద్య ప్రమాణలపై ఉపాధ్యాయులకు దిశ నిర్దేశం**

**చింతూరు నవంబర్ 21 ప్రభాతవార్త**





చింతూరు ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్ శుక్రవారం సాయంత్రం కూనవరం మండలం నరసింగ పేట ఆశ్రమ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొత్తం 20 మంది సిబ్బందిలో 15 మంది హాజరు కాగా, 325 మంది విద్యార్థుల్లో 301 మంది హాజరు ఉన్నట్లు ఆయన గుర్తించారు. పాఠశాల నిర్వహణపై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించిన అయన రిజిస్టర్లు, తరగతి గదులు, వంట శాల, స్టోర్ రూమ్,మరుగుదొడ్ల పారిశుధ్యం మరియు విద్యార్థుల సిక్ రూమ్‌ను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, విద్యా ప్రమాణాలపై వివరాల అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో శుభ్రత, పరిశుభ్రత మరింత మెరుగుపరచాలని సిబ్బందిని ఆదేసించారు. పాఠశాలలో అర్ ఓ యంత్రం పనిచేయక పోవడంతో, విద్యార్థులకు మరిగించిన త్రాగు నీరు అందించాలని సూచించారు. సిక్ రూమ్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని, అవసరమైన సదుపాయాల అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థుల శ్రేయస్సు, శుభ్రత, పోషణ, చదువు ప్రమాణాలు పట్ల అధికారులు ఎల్లప్పుడూ కృషి చేయాలని ప్రాజెక్ట్ అధికారి సిబ్బందిని అదేసించారు.

## గ్రామాల్లో పారిశుధ్యంపై కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- ఎంపీడీవో ప్రభాకర్‌రావు**

**అనంతగిరి నవంబరు 21 ప్రభాతవార్త**




గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అనంతగిరి ఎంపీడీవో ప్రభాకర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలో గల కొత్తూరు పంచాయతీ సచివాలయంలో 24 పంచాయతీల కార్యదర్శిలతో , పారిశుద్ధ్య కార్మికులతో పారిశుధ్యం పై కొత్తూరు వైస్ సర్పంచ్ గాలి నరసింహమూర్తి ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తూరు పంచాయతీలో వీధి కాలువలను రోడ్లను పారిశుద్ధ్య కార్మికుల చేత పరిశుభ్రపరిచారు. ఎక్కడ చెత్త నిల్వ ఉంచకుండా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కొత్తూరు సచివాల యంలో 24 పంచాయతీల పంచాయతీ కార్యదర్శులకు పారిశుధ్య కార్మికులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం పై కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు గ్రామాల్లో పారిశుధ్యంలోపిస్తే వ్యాధులు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడతారని ఆయన అన్నారు. గ్రామాల్లో ఎక్కడ నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి జ్వరాలు ఎక్కువగా వస్తాయన్నారు. చెత్త చెదాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. కార్యక్రమంలో వివో పిఆర్‌డి నర్సింగ్‌రావు, కొత్తూరు పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి 24 పంచాయతీల కార్యదర్శులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అరకులోయలో మన డబ్బులు మన లెక్కలపై అవగాహన

**- ఈ నారీ సభ్యులతో ర్యాలీ**

**అరకులోయ, నవంబర్ 21, ప్రభాతవార్త**




అరకులోయలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళా సంఘాల కోసం ప్రవేశపెట్టిన మన డబ్బులు మన లెక్కలు యాప్ పై శుక్రవారం ఈ నారి సభ్యులతో అవగాహన ర్యాలీ జరిగింది. ఏపిఎం శెట్టి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ అరకులోయ ప్రధాన రహదారి మీదకు కొనసాగింది. ఈ సందర్భంగా ఏపిఎం కృష్ణారావు మాట్లాడుతూ మన డబ్బులు మన లెక్కలు యాప్ డ్వాక్రా మహిళా సంఘాలకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ యాప్ సంగం పొదుపులు, రుణాలు మరియు ఆర్థిక లావాదేవీలలో పారదర్శకతను పెంచడానికి, నిధుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఉద్దేశించబడిందని చెప్పారు. జమ వంటి వివరాలను సులభంగా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. బ్యాంకులకు చెల్లింపులు చేస్తున్నా నోటీసులు రావడం, సిబ్బంది చేతివాటం, సభ్యుల పేరిట అక్రమంగా రుణాలు పొందడం తదితర అవకతవకలకు ఈ యాప్ చెక్ పెడుతుందన్నారు. మన డబ్బులు మన లెక్కలు యాప్ గురించి ప్రతి ఒక్క డ్వాక్రా మహిళ అవగాహన కలిగి ఉండాలని ఏపిఎం కృష్ణారావు తెలిపారు. అవగాహన ర్యాలీలో సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 ఎంబిబిఎస్ సీట్లు కోల్పోవడం దారుణం

**- రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన వైద్య విద్యకు దూరముతున్న విద్యార్థులు**
**- సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస**

**పాడేరు,నవంబర్21, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో 2025-26 అకడమిక్ ఇయర్‌కు 50 ఏంబిబిఎస్ సీట్లు కోల్పోయిందాని, ఈ నిర్లక్ష్యం ఆదివాసీ, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తూ, రాష్ట్ర వైద్య విద్యా విస్తరణ లక్ష్యాలకు తీవ్ర అడ్డంకిగా మారిందని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) అల్లూరి జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస తీవ్రంగా విమర్శించారు. పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస మాట్లాడుతూ పాడేరు మెడికల్ కళాశాల లో సీట్లు కోల్పోవడానికి ప్రభుత్వం నిర్లక్షయమే కారణమని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య విద్య, వైద్యం అందరికీ అదించాలని గతంలో చేసిన పోరాట ఫలితంగా గత ప్రభుత్వం మెడికల్ కాలేజీ మంజూరు చేసింది. (నేషనల్ మెడికల్ కౌన్సిల్) అధికారుల పరిశీలించి మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో నిర్మించడానికి గత ప్రభుత్వం రూ. 500 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించారు. 202425 లో ఎన్ఎంసీ మొదటి దశలో 50 ఏం బి బి ఎస్ సీట్లకు అనుమతి ఇచ్చింది. మిగిలిన 100 సీట్లు (మొత్తం 150) 202526కు పెంచాలని ప్రతిపాదించారు. అయితే, ఈ ఏడాది ఈ ప్రక్రియలో అవసరమైన డాక్యుమెంట్లు, మౌలిక సదుపాయాల స్థితి నివేదికలు, ఫ్యాకల్టీ లిస్టలు మొదలైనవి సమయానుకూలంగా డాక్యుమెంట్ ఎన్ఎంసికి సమర్పించకపోవడం తో ఫలితంగా, ఎన్ఎంసీ 50 సీట్లు (మొత్తం పెంపు నుంచి) తిరస్కరించింది. ఇప్పుడు కళాశాలకు కేవలం 50 సీట్లతోనే కొనసాగాల్సి వచ్చింది.ఎన్ఎంసీ యొక్క అధికారిక నోటిఫికేషన్‌ల ప్రకారం, మౌలిక సదుపాయాల పూర్తి లేకపోవడం, అధికారుల నిర్లక్షయం (డాక్యుమెంట్లు సమర్పణలో ఆలస్యం) మరియు బడ్జెట్ కేటాయింపుల లోపాలు (పనులు పూర్తి కాకపోవడం) కారణాలుగా తెలిసినవి. చంద్రబాబు ప్రభుత్వం 2024 జూన్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత, వైద్య విద్యా విస్తరణకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చింది. అయితే, హామీ ప్రకారం పాడేరు కాలేజీ లో అడ్మిషన్ ప్రారంభించారు. కానీ ఈ హామీ ఈ ఏడాది కూడ అమలు చేయకుండా కేవలం కాగితం మీదే ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనా లో పూర్తిగా ప్రభుత్వ అధికారులు వైఫల్యం చెందారు. పాడేరు కళాశాలలో భవనాలు, ల్యాబ్‌లు, హాస్పిటల్ బెడ్‌లు (కనీసం 300 బెడ్‌లు ఎన్ఎంసీ నిబంధన) పూర్తి కాకపోవడం. గత ప్రభుత్వం 80 పనులు పూర్తి చేసినప్పటికీ, మిగిలిన 20 కు అదనపు రూ.330 కోట్లు కేటాయించలేదు. పనులు ఆలస్యం అయింది.దీనికి తోడుగా ఎన్ఎంసీ అభ్యర్థనలకు (ఆగస్టుసెప్టెంబర్ 2025) అవసరమైన ఫ్యాకల్టీ లిస్టలు, ఆర్థిక నివేదికలు, సైట్ ఇన్‌స్పెక్షన్ రిపోర్టులు సమయానుకూలంగా సమర్పించలేదు. 202526 బడ్జెట్‌లో వైద్య కళాశాలలకు కేటాయింపు గత ఏడాదికి తగ్గింది (రూ. 1,200 కోట్ల నుంచి రూ. 800 కోట్లకు). పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీ పీ పీ) మోడల్‌పై దృష్టి పెట్టడం వల్ల ప్రభుత్వ కళాశాలలపై ప్రాధాన్యత తగ్గింది. అందులో భాగంగా పాడేరు కాలేజీ పై నిర్లక్షయం నీడ కముకుంది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డి ఏం ఈ) ఆఫీసు నుంచి ఎన్ఎంసీకి సమాచారం సరిగ్గా అందకపోవడం. గతంలో పులివెందుల కళాశాలలో 50 సీట్లు తిరస్కరించబడినట్లే, ఇక్కడ కూడా అదే తప్పు పునరావృత్తి అయింది. దీనితో 50 మంది విద్యార్థులు (ముఖ్యంగా ఎస్సి,ఎస్టీఆదివాసీలు) ఉచిత ఏం బి బి ఎస్ ట్లు కోల్పోయారు. ఇది రాష్ట్రంలో వైద్య సేవలు, ఉద్యోగాలు (డాక్టర్లు, నర్సులు) సృష్టికి అడ్డుకట్టగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఎంసీతో తక్షణమే చర్చలు జరిపి, 202526కు 50 సీట్లు మళ్లీ మంజూరు చేయాలి. అవసరమైతే స్పెషల్ అప్పీల్ దాఖలు చేయాలి. పాడేరు కళాశాలలో మిగిలిన పనులకు రూ. 330 కోట్లు అదనంగా కేటాయించి, 3 నెలల్లో పూర్తి చేయాలి. డి ఏం ఈ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారుల నిర్లక్షయానికి బాధ్యుత్వం విచారణ చేసి, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి.కోల్పోయిన సీట్లకు బదులుగా ఇతర ప్రభుత్వ కళాశాలల్లో ప్రాధాన్యత కేటాయించాలి. ప్రభుత్వం ఈ సీట్లకు ఖర్చు భరించాలాని డిమాండ్స్ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి. దాస్, పాడేరు పార్టీ మండల కార్యదర్శి సోమేలి చిట్టిబాబు, దూరు బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/21/2025 11:01 PM Page 1






# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి, నవంబర్ 21, (ప్రభాతవార్త)**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో కలెక్టర్ జిల్లాలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రభుత్వ ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. ఉద్యోగుల సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి పలువురు ఉద్యోగులు హాజరై వారి వ్యక్తిగత సమస్యలను తెలియజేస్తూ పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు. ప్రతి ఒక్కరి సమస్యను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. న్యాయమైన, పరిష్కరించుటకు అవకాశం గల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ లో పంచాయతీ రాజ్ శాఖ 9, రెవిన్యూ శాఖ 3, మొత్తం 13 మంది ఉద్యోగులు వారి సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సమన్వయ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.సుబ్బలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పిజిఆర్ఎస్ సెల్ పర్యవేక్షకుడు సురేష్ నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు పళ్ళు, రొట్టు, పాలు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో రోగులను పరామర్శించి వారికి పళ్ళు, పాలు, రొట్లు ఆసుపత్రి వైద్యులు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా బాబా 100 వ జయంతి పండగ వివరాలను వారికి తెలియజేశారు. భజన మండలి ఆధ్వర్యంలో 23వ తేదీన జరిగే బాబా పుట్టినరోజు కరపత్రికలను పెద్ద ఎత్తున పంచిపెట్టారు. భజన మండలి సభ్యులు కొత్త శ్రీనివాసరావు, కొత్త భగవాన్, రాము, సత్తికొండ, కొల్నాటి మణి ,కర్రి దేవి, బండారు రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## యువకుడు అదృశ్యం

**చోడవరం, నవంబర్ 21, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం ఖండిపల్లి గ్రామంకు చెందిన మట్టా స్వామి అదృశ్యమయ్యాడు. ఈనెల 16 న గౌరీపట్నం బ్రిడ్జ్ దగ్గర చేపలు పట్టడానికి వెళ్ళి, అప్పటి నుండి ఇంటికి తిరిగి రాలేదు. నాటి నుంచి చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ బంధువుల వద్ద వెతికిన అచూకీ లేకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చోడవరం పోలీసు స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు శుక్రవారం పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసినవారూ చోడవరం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ 9440796090, ఎస్సై నాగకార్తీక్: 9492952555, ఎస్సై జోగరావు: 8142936937, ఎస్సై కమల్ భార్గవ్: 7396189892 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమతి అందిస్తామన్నారు.

## ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని మున్సిపాలిటీ పరిధిలో కార్యకర్తలు వార్డుల్లో ఏదైనా సమస్య ఉంటే అర్జీలు ద్వారా తెలిపితే వాటిని పరిష్కరించే విధిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణబాబు, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, వార్డు అధ్యక్షులు బాబురావు, కరెడ్ల మల్లికార్జునరావు, దాడి రమేష్, ఎల్లపు శ్రీను, రమేష్ చౌదరి పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ

### - నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, పట్టణ ఎస్సై సావిత్రి..

**ఎలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త**




పట్టణంలోని భాష్యం పాఠశాల విద్యార్థులచే ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ, పట్టణ ఎస్ఐ సావిత్రి, భాష్యం పాఠశాలలో ప్రిన్సిపాల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ విద్యార్థులకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై కూడా విద్యార్థులకు పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ సిబ్బంది ,పాల్గొన్నారు.

## మండల వీఆర్వోల నూతన అధ్యక్షుడిగా మారేశ్వరరావు..

**ఎలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త**



పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో విఆర్వోల డివిజన్ కార్యదర్శి శశిధర్ ఆధ్వర్యంలో మండల వీఆర్వోల సంఘం నూతన అధ్యక్షుని ఎన్నికలు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా మారేశ్వర రావు, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులకు సహచరు వీఆర్వోలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షులుగా ఏ చంద్రశేఖర్

**ఎలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ఎస్ రోడ్డు ఆవరణలో ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు బొడ్డేటి సత్యనారాయణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్ భూషణం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా అనకాపల్లి జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షులు కేకేఎల్ఎన్ ధర్మారావు వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన చంద్రశేఖర్, సహకార సభ్యులకు ఏపిటిఎఫ్ సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.



## ముగిసిన స్వాములు బిక్ష కార్యక్రమం

### - దాతలను సత్కరించిన స్వాములు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్ రాయవరం మండలం అడ్డురోడ్ తిమ్మాపురం గ్రామం లో అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్న ప్రసాదం కార్యక్రమం శుక్రవారంతో చివరి రోజు కావడంతో ఘనంగా పూజా కార్యక్రమంలో అనంతరం భిక్ష ముగించారు ఈ సందర్భంగా 41 రోజులు పాటు అయ్యప్ప సేవా సంఘానికి సహకరించిన అడ్డు రోడ్డు ప్రాంతానికి చెందిన గుర్రం సత్యనారాయణ ,భవాని దంపతులతో పాటు ఆర్థిక సహాయం చేసిన దాతలు మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం తోపాటు పిఏసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ వినోద్ రాజు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎన్ .వెంకటరాజు, గుర్రం నానాజీ లను పాయకరావుపేట టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ సర్పంచ్ వి. గోవింద్ విశ్రాంతి ఉపాధ్యాయులు కర్రి ధర్మారావు, సేనాపతి బాబురావు మాస్టర్ లతోపాటు గ్రామ పెద్దలతో చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప కమిటీ సభ్యులు గుర్రం రామకృష్ణ, పప్పల శివ ,బదిరెడ్డి లోవరాజు,పృథ్వి, సూర్యం, వాసు, కనక రాజు ,అశోక్, కోన అప్పలరాజు లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన కనకమహాలక్ష్మీ మార్గశిర మాసోత్సవాలు..

**ఎలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త**



పట్టణంలోని ధర్మవరంలో వేంచేసియున్న కనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కనకమాలక్ష్మీ అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు కుటుంబ సభ్యులు బర్రె నూక నాయుడు సావిత్రి దంపతులచే ప్రారంభ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్గశిర మాస పూజ ప్రారంభోత్సవ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుండి 1008 మంది పుణ్యస్త్రీలు అమ్మవారికి బిందెలతో నీలాభిషేకం నిర్వహించారు. అమ్మవారికి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహం వద్ద మహిళలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కొట్టారు సాంబశివరావు, సభ్యులు కొండబాబు, ఏ బి ఎల్ రాజు, కొటారు నరేష్, తాటిపాకల నాని, కొటారు సూర్య ప్రకాష్, కొసిరెడ్డి నాగు, తాటిపాకల చిన్ని, పిల్లా రాము, నాని, కొటారు శ్యాం కుమార్, అల్లారపు గోవింద్, అప్పికొండ శ్రీను, కొటారు శ్రీను, పాల్గొన్నారు.



## శివాలయానికి పోటెత్తిన భక్తులు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**





పోలి పాడ్యమి వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజామున కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా పెద్దఎత్తున మహిళలు, భక్తులు ఉపమాక శివాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వేడుకలను పురస్కరించుకొని శివాలయానికి ఎదురుగా ఉన్న బందరు సరస్సు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించి విడిచిపెట్టారు. తర్వాత పండితులకు స్వయంపాక దానం చేసారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజ స్తంభం వద్ద పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయం అంతా మారు మ్రోగింది. మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రతిఎత్తిన ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు.



## ఎస్ జి ఎఫ్ హాకీ రాష్ట్రస్థాయి పోటీలకు నక్కపల్లి గురుకులం బాలికలు ఎంపిక.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





ఎస్ జి ఎఫ్ హాకీ రాష్ట్ర స్థాయి పోటీలకు నక్కపల్లి అంబేద్కర్ గురుకులం కు చెందిన బాలికలు ఎంపిక అయ్యారు. నక్కపల్లి హాకీ గ్రౌండ్లో కొద్దిరోజుల క్రితం జరిగిన అండర్ 19 జిల్లా స్థాయి హాకీ పోటీలు నిర్వహించిన సందర్భంలో ఎంపికయ్యారు.ఈ పోటీలలో వివిధ జిల్లాల, మండలాలు నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటిలలో జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకులం విద్యార్థులు నిలిచారు. అంబేద్కర్ గురుకులం పాఠశాల నుండి అండర్19 హాకీ పోటికి ఎంపికైన విద్యార్థులు యు 14, యు17 జిల్లా స్థాయి హాకీ పోటీలకు కైలసపురం, విశాఖపట్నం పోర్ట్ స్టేడియం లో జరిగాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ పోటీలకు మేఘనాంజలి ,కృప లు కలిసి ఈ నెల 22వ తేది నుండి నక్కపల్లిలో జరిగే రా ష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారు. ఈ మేరకు యు14 లో ఎంపికైన విద్యార్థులు కుమారి ,ఆస్మిత శ్రీ ఈ నెల 22 నుండి తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారు. యు17 లో ఎంపికైన విధ్యార్ధులు లాస్యకుమారి, శాంతి బ్యూల రాణి , విద్యా వాసిని కుసుమ లు డిసెంబర్ 3వ తేది నుండి నెల్లూరులో రాష్ట్ర స్థాయి హాకీ పోటీలో పాల్గొంటారు. ఈ విధంగా రాష్ట్రంలో వివిధ చోట్ల జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ ఉషారాణి పి ఈ టి లతోపాటు ఉపాధ్యాయులు అబినందించారు. ఎస్ జి ఎఫ్ అండర్19 కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలకు నక్కపల్లి అంబేద్కర్ గురుకులం బాలికలు ఎంపిక అయ్యారు. ఇటీవల జిల్లా స్థాయి పోటీలు చోడవరం కళాశాల యందు జరిగాయని ఆ పోటీల్లో ఎంపికయ్యారు. కొద్దిరోజుల క్రితం వినుకొండ పల్నాడు జిల్లాల్లో జరిగిన కబడ్డీ పోటీలలో రాష్ట్ర స్థాయి 3వ స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ ఉషారాణి తెలిపారు.

## మితిమీరిన వేగంతో దూసుకెళ్ళిన కారు

**చోడవరం, నవంబర్ 21, ప్రభాతవార్త**



చోడవరం అనకాపల్లి బి.ఎన్.రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం ఓ డబల్ నెంబర్ గల కారు మితిమీరిన వేగంతో దూసుకెళ్తూ ఇద్దరిని ఢీ కొట్టి తర్వాత ట్రాన్స్ఫార్మర్ ఢీకొని ఆగింది. ఈ ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. మరొకరిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి కి తరలించారు. దీనిపై స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం డబల్ నెంబర్లు గల కారు బి. ఎన్. రహదారిపై మితిమీరిన వేగంతో అదే రహదారిలో వెళ్తున్న దుడ్డుపాలెం కు చెందిన కూర్మదాసు గోవిందు చిన్నమ్మలను (భార్యాభర్తలు), ఢీ కొట్టి మితిమీరిన వేగంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఢీ కొట్టిందని అన్నారు. దీనిపై విషయాన్ని పోలీసులకు తెలియజేశామన్నారు. కారులో గంజాయి మూటలు ఉన్నట్లు గుర్తించామని, దీనిపై పోలీసులు తక్షణమే కారు నడుపుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ముద్దాయిలను పట్టుకున్న తీరును చూసి ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు.



## టిడిపి బడుగు బలహీన వర్గాల పార్టీ :ప్రగడ


**ఎలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త**



రాంబిల్లి పిఏసిఎస్ చైర్మన్ ఎరిపిల్లి చిట్టిబాబు డైరెక్టర్లుగా ఉరికిటి నానాజీ, ధూళి రమణ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లాలం శ్రీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని, ప్రపంచ మత్స్యకార దినోత్సవ రోజున ఒక మత్స్యకారుడు పిఏసిఎస్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గర్వించదగ్గ విషయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని, యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అటు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ బీసీలకు పెద్దపీట వేస్తున్నారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ మత్స్యకారులకు అండదండగా ఉంటున్నారని, వేట నిషేధిత సమయంలో ఉన్న మత్స్యకారులు ఆదుకునేందుకు మత్స్యకార భరోసా పేరుతో ప్రతి ఒక్కరికి నగదు బదిలీ చేశారని ,త్వరలోనే సబ్సిడీలో ప్రతి మత్స్యకారులకు వలలు బోట్లు సరఫరా చేసేందుకు ప్రభుత్వం కృతనిత్యంతో ఉందని, పిఏసిఎస్ ను చిట్టిబాబు, డైరెక్టర్లు నానాజీ, ధూళి రమణ, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, ఎవరు అదే పడకుండా కలిసిమెలిసి ముందుకు వెళ్లాలని ఓటమి ధర్మాన్ని పాటిస్తూనే తెలుగుదేశం పార్టీ అభివృద్ధి మరింత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ బిబిఎస్ వర్మ, లాలం తాతబాబు, సేనాపతి నాగేశ్వరరావు, రవిరాజు, చెల్లూరి దేవుడు, ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, చెల్లూరి నూకన్నా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవిందు, లాలం అభిరామ్, నానేపల్లి సుబ్బయ్య నాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 48 గంటల్లోనే మిస్సింగ్ కేసును ఛేదించిన కశింకోట పోలీసులు

**అనకాపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త**



తప్పిపోయిన బాలుడిని 48 గంటల్లో గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన కశింకోట పోలీసులపై ప్రశంసలు కురుస్తున్నాయి. మిస్సింగ్ బాలుడు యజల్ల నరేంద్ర (15), కశింకోటలోని డీపీఎన్ హైస్కూల్‌లో చదువుకుంటూ, బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉంటున్నాడు. రెండు రోజుల క్రితం హాస్టల్ నుండి వాచ్‌మెన్‌కు సమాచారం ఇవ్వకుండా బయటికి వెళ్లడంతో, తిరిగి వచ్చినప్పుడు వాచ్‌మెన్ మందలిస్తూ నీ తండ్రికి చెబుతా అని చెప్పాడు. దీంతో భయపడిన బాలుడు తండ్రి తనను కొడతాడేమో అనుకుని హాస్టల్‌ను విడిచి బయటకు వెళ్లిపోయాడు. శోధన జరుగుతున్న నేపథ్యంలో భీమవరం ప్రాంతం నుండి ఒక వ్యక్తి "ఇలాంటి లక్షణాలు ఉన్న బాబును బస్ స్టాండ్‌లో చూశాను" అని సమాచారం ఇచ్చాడు. వెంటనే హాస్టల్ వార్డెన్, వాచ్‌మెన్ మరియు హెడ్ కానిస్టేబుల్ భీమవరానికి వెళ్లి, అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించి సమాచారాన్ని ధృవీకరించారు. కానీ ఆ బాలుడు నడుచుకుంటూ నీలకంఠపురం గ్రామానికి వెళ్లి అక్కడే ఉండిపోయాడు. పోలీసులు కేసు పై నిరంతర శ్రమ చేస్తూ, సామాజిక మాధ్యమాలు మరియు ప్రెస్ నోట్లు ద్వారా బాలుడి వివరాలను ప్రజలకు చేరవేశారు. ఆ ప్రెస్ నోట్ చూసిన నీలకంఠపురం గ్రామస్థులు బాలుడిని గుర్తించి కశింకోట ఇన్స్పెక్టర్ అల్లు స్వామినాయుడు కి సమాచారం ఇవ్వగా సీఐ తన సిబ్బందితో వెళ్లి బాలుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చారు. కశింకోట పోలీసులు సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్ఐ కె. లక్ష్మణ్ రావు, పి. మనోజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ రాజశేఖర్, గోపి లు మూడు బృందాలుగా ఏర్పడి చేసిన వేగవంతమైన, సమర్థవంతమైన కృషితో బాలుడును సురక్షితంగా గుర్తించారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తున్న శ్రీఆదర్శ విద్యాసంస్థలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





ఎస్.రాయవరం మండలంలో గల దార్లపూడి ,చినగుమ్ములూరు, పెద్దగుమ్ములూరు ,గుడివాడ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శ్రీ ఆదర్శ విద్యాసంస్థలు చైర్మన్ నల్లపు రాజు సీతారామరాజు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయనతోపాటు అడ్డరోడ్డు ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర పోలి క్లినిక్ డాక్టర్ అనిల్ వర్మ సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు ఈ సందర్భంగా ఆ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వారి చేతుల మీదుగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమక్షంలో స్టడీ మెటీరియల్ ఉచితంగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారామరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించడానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని, పేద విద్యార్థులకు సహాయం చేయడం దైవత్వంతో సమానమని తెలియజేశారు. ఆయనతోపాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య సహాయం నిమిత్తం శ్రీ వెంకటేశ్వర పోలి క్లినిక్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని డాక్టర్ అనిల్ వర్మ విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్ ను స్వీకరించిన అనంతరం దాతలకు ఆనందంతో కృతజ్ఞతతో కూడిన ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన రూరల్ ఎస్సై ఉపేంద్ర

**ఎలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త**



మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో గ్రామస్తులకు సైబర్ నేరాలపై రూరల్ ఎస్సై ఉపేంద్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై ఉపేంద్ర గ్రామస్తులకు సైబర్, రోడ్డు భద్రత, సైబర్ సెక్యూరిటీ పై ప్రజలకు పూర్తిస్థాయిలో విశ్లేషించారు. ఈ సందర్భంగా ఎవరైనా ఫోన్ చేసిన బ్యాంకుకు సంబంధించిన ఎటువంటి సమాచారాన్ని ఇవ్వరాదని గ్రామస్తులకు తెలిపా. రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి ప్రయాణించాలని వాహనాలలోని పూర్తిస్థాయి పత్రాలను ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/21/2025 11:02 PM Page 1



## భారత రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన హోం మంత్రి అనిత

**నక్కపల్లి, ప్రభాతవార్త**




రెండు రోజుల పాటు తిరుమల పర్యటన నకు వచ్చి పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయల్దేరిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి రేణిగుంట విమానాశ్రమంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా వీడ్కోలు పలికారు.

## అవంతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**మాకవరపాలెం నవంబర్ 21 ప్రభాతవార్త**



అవంతి ఇంజనీరింగ్ కళాశాల రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన కనిపించింది. ఈమేరకు అవంతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కసింకోట మండలం,కన్నూరుపాలెంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవంతి ఇంజనీరింగ్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సి.మోహన్ రావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వ్యక్తులకు రక్తస్రావం కలిగి ప్రాణాపాయస్థితిలో ఉన్న సమయంలో రక్తదాన కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది అన్నారు. తోటి వారి ప్రాణాలను కాపాడేందుకు తన రక్తాన్ని,దానంగా అందజేసిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రక్తదాన శిబిరంతోపాటు అవంతి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి లక్ష్మి, ఎన్ఎస్ఎస్,యూత్ రెడ్ క్రాస్ సమన్వయకర్త హరికిరణ్, రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, అవంతి పరిపాలనాధికారి డేనియల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి గుండెకు ఆయువు పోసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**గొలుగొండ నవంబర్ 21, ప్రభాతవార్త**






మండలంలో చీడిగుమ్మల గ్రామానికి చెందిన షేక్ వహీదా బేగం (11 )ఏళ్ల చిన్నారి గుండెకు ఆయువును నింపిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు. గుండెకు రంధ్రం ఏర్పడి సమస్యతో బాధపడుతున్న చిన్నారి వహీదా బేగం అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో గ్రామ నాయకులు కామిరెడ్డి గోవింద విషయం తెలుసుకుని స్పీకర్ వద్దకు తీసుకువెళ్లారు. అంతకుముందు చికిత్స నిమిత్తం విశాఖపట్నం ఒక ఆసుపత్రిలో సంప్రదించగా 5 లక్షల మేర ఖర్చవుతుందని వైద్యులు సూచించారని తెలిపారు. పేద కుటుంబం కావడంతో అంత డబ్బులు ఖర్చు చేయలేమని నిరాశతో వెనుతిరిగి ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో సమస్యను తెలుసుకున్న గోవింద షేక్ అజీన్ స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి వద్దకు ఆరోగ్య సమస్యపై వివరాలు తెలియజేశారు. వెంటనే స్పందించిన పద్మావతి స్పీకర్ అయ్యన్నపాత్రుడికి విషయం తెలియజేశారు. తక్షణమే స్పందించిన స్పీకర్ తిరుపతిలో ఉన్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయము ఆసుపత్రికి సిఫార్సు చేశారు.

అ ఆస్పత్రి డాక్టర్లతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా ఫోన్‌లో మాట్లాడి, పాపకు ప్రత్యేక శ్రద్ధ (స్పెషల్ కేర్) తీసుకొని ఉచితంగా ఆపరేషన్ చేయించేలా ప్రతిపాదించారు. చిన్నారికి ఆపరేషన్ చేసి విజయవంతంగా ప్రాణం పోశారు. అనంతరం తగిన మందులు అందజేయడమే కాకుండా సురక్షితంగా ఇంటికి చేరేలా ఏర్పాట్లు కూడా చేశారు. ఈ చిన్నారి కి ఆపరేషన్ విజయవంతమైన సురక్షితంగా ఇంటికి చారి విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా శుక్రవారం కామిరెడ్డి గోవిందు ఇతర గ్రామ నాయకులతో కలిసి షేక్ వహీదాను, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక పారిశుద్ధ్య శిక్షణ

**గొలుగొండ, నవంబర్ 21, ప్రభాతవార్త**



సామతుల్యమైన వాతావరణ కాపాడుకునేందుకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై పారిశుద్ధ్య కార్మికులకు జోగుంపేట లో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పచ్చ దనాన్ని కాపాడటం థీమ్ ఐయిదవ బాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్లాప్ మిత్రులకు శిక్షణ ఇచ్చారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరుగా సేకరించాలని, మైక్ ద్వారా విస్తృతంగా చేసి ప్రజలను చైతన్యవరచాలన్నారు. ప్రజలకు పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, చెట్లను నాటడం, నీటి సంరక్షణ వంటి వర్యల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే విధంగా క్లాప్ మిత్ర లకు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగానే సహజ వనరులను కాపాడుకుంటూ వాటిని ప్రతి ఒక్కరు గౌరవించేలా తెలియజేయాలన్నారు. పచ్చదనాన్ని పెంచడం, సేంద్రియ ఎరువు వినియోగం వ్యవసాయం లో మార్పు, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం ప్రజలకు అవగాహన పెంపొందించాలన్నారు. సేకరించిన చెత్తను చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించి సంపద సృష్టించే ఉపయోగకరమైన వనరుగా మార్చు వెందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, మండలంలోగల 52 మంది క్లాప్ మిత్రాలు, పంచాయితీ కార్యదర్శులు, కురుపోలు శ్రీనివాసరావు, కార్యదర్శులు, ఉప మండలపరిషత్ అభివృద్ధి అధికారి శిక్షణాసిబిరంలో పాల్గొన్నారు.

## 24 నుంచి సుబ్రహ్మణ్యషష్టి మహోత్సవాలు

**నర్సీపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం బైపాస్ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యస్వామి దేవాలయం వద్ద ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు సుబ్రహ్మణ్యస్వామి షష్టిమహోత్స్వాలు జరగనున్నాయని ఆలయ కమిటీ తెలిపింది. 24వ తేదీ ఉదయం 8గంటలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, సుబ్రహ్మణ్యస్వామికి 60 లీటర్లతో క్షీరాభిషేకం జరుపబడుతున్నాయి. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు భక్తులచే సామూహిక రాహుకేతు పూజలు నిర్వహించనున్నామన్నారు. అలాగే 11 గంటల 30 నిమిషాలకు శ్రీసుబ్రహ్మణ్య స్వామి వారి హోమం జరుగుతుందని తెలిపారు. 25న సాయంత్రం 6 గంటలకు శ్రీసుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా 26వ తేదీ ఉదయం 4 గంటల నుండి సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా స్వామివారికి గోతనావాలతో అభిషేకములు అర్చకులు నిర్వహిస్తామన్నారు. అదే రోజు మధ్యాహ్నం మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమనకు భక్తులు ధన రూపేణా, వస్తు రూపేణా,సహాయ సహకారాలు అందించి సుబ్రహ్మణ్య స్వామి వారి కృప కటాక్షాలు అనుగ్రహం పొందాలని కోరారు. పూర్తి వివరాల కొరకు ఆలయ ప్రధాన పూజారి శేఖర్ స్వామి, మణికంఠ 94900 36207, 9440843532, 9030351845, 8374474114 సంప్రదించాలని సూచించారు.

## రాష్ట్రస్థాయిహాకీ పోటీలకు నక్కపల్లి సర్వం సిద్ధం

**- హోం మంత్రి అనిత చేతుల మీదుగా ప్రారంభం**

**నక్కపల్లి, ప్రభాతవార్త**




నక్కపల్లి మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అండర్ 19 హాకీ పోటీలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుండి హాకీ క్రీడాకారులు ఇప్పటికే నక్కపల్లి కి చేరుకున్నారు. శనివారం నుంచి సోమవారం వరకు ఈ పోటీలు జరగనున్నాయి. ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లాల ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. ఎ పుష్ప లత ఆధ్వర్యంలో ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. శనివారం ఈ పోటీని ప్రారంభించేందుకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నక్కపల్లి కి రానున్నారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ మాట్లాడుతూ ఎస్జీఎఫ్ అండర్ 19 బాల బాలికల రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు నక్కపల్లి హాకీ క్రీడా ప్రాంగణంలో హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయని, ఈ పోటీలకు ఉమ్మడి 13జిల్లాల నుండి బాల బాలికలు 26 జట్లు పాల్గొనానని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ హాకీ పోటీలకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

## నక్కపల్లి డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించండి

**:రాష్ట్ర వైకాపా కార్యదర్శివీసం**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి డిగ్రీ కళాశాలకు పూర్తిస్థాయిలో ఏర్పాటు విషయమై అనుకూలమైన స్థలాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ ఉన్నత విద్య విద్యాశాఖ అధికారులను కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల కోరికను దృష్టిలో ఉంచుకొని ఆనాడు నక్కపల్లి డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన కళాశాల కు ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి తాత్కాలికంగా భవనాలు నిర్మించేంతవరకు నక్కపల్లి జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం పూట డిగ్రీ కళాశాల నడిపేటట్లు ఏర్పాట్లు చేశారని, చేసిన ఏర్పాట్లు ఈనాటి కూడా ఆ విధంగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి నక్కపల్లి డిగ్రీ కళాశాల నూతన భవనాల కోసం సుమారు 13 కోట్లు మంజూర అయిందని ,అందుకు అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందని, ఆనాటి నుంచి స్థలం ఏర్పాటు విషయమై రెవిన్యూ అధికారులు గుర్తించినప్పటికీ నేటికీ ఆచరణకు సాధ్యం కాలేదని రామకృష్ణ అన్నారు. తక్షణమే రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులు ,జిల్లా కలెక్టర్, స్థానిక రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టి నక్కపల్లి డిగ్రీ కళాశాల కోసం ఏ స్థలం అయితే గుర్తించారో ఆ స్థలం కు సంబంధించిన పూర్తిస్థాయి ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాలకు పూర్తిస్థాయి భవనాలు లేక రోజంతా తరగతులు జరగాల్సిందే జరగలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా రోజంతా తరగతులు జరగక ఒక పూటే జరగడం వలన వారి కూడా ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే డిగ్రీ కళాశాలకు గుర్తించిన స్థలాన్ని కేటాయించాలని కోరారు. డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు వస్తే ఇప్పటివరకు 200 మంది విద్యార్థులు తో నడుస్తున్న డిగ్రీ కళాశాల పాయకరావుపేట నుంచి ఇటు ఎస్. రాయవరం మండలం వరకు అత్యధికంగా పేద విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం ఉంటాదని రామకృష్ణ అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మాణం కోసం మంజూరైన నిధులు వెనుకకు పోకుండా స్థలాన్ని తక్షణమే గుర్తించి పనులు చేపట్టాలని కోరారు. ఆయనతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్ల గోవిందు, వంకా కృష్ణ ,సూరకాసుల గోవిందు, గంట తిరుపతిరావు, ఏల్లేటి సత్యనారాయణ, తల్లా భార్గవ్, కొప్పిశెట్టి హరిబాబు, ముద్ద శ్రీను, గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు తదితరులు ఉన్నారు.

## గ్రామసచివాల యఎఎన్ఎం పోస్టులు గిరిజనులతో భర్తీ చేయాలి

**పాడేరు, నవంబర్ 21, ప్రభాతవార్త**



గ్రామసచివాలయంలో 88 ఎఎన్ఎం పోస్టులు పదోన్నతులు కల్పిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు కానీ కేవలం 33 పోస్టులు మాత్రమే మా గిరిజన ఉద్యోగులతో భర్తీ చేసి మిగిలిన 55 పోస్టులను అనకాపల్లి జిల్లా మైదాన ప్రాంతంలో ఉన్న అభ్యర్థులతో పదోన్నతి కల్పించే ప్రయత్నం విరమించుకోవాలని లేని పక్షాన గ్రామ సచివాలయ ఆదివాసి రాష్ట్ర ఉద్యోగుల సంఘం న్యాయపోరా టం చేయడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామ సచివాలయ ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పూజారి సింహాచలం పేర్కొన్నారు. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 342 అనుసరించి అప్పటి గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా జిఓ నంబర్ 110 ప్రకారం 100 శాతం పోస్టులు గిరిజన అభ్యర్థుల చేతనే భర్తీ చేయడం జరిగిందని అయన గుర్తు చేసారు. గత రెండు రోజుల నుండి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తున్నటువంటి అధికారులు జీవో ఎంఎస్ నెంబర్ 68 అనుసరించి 88 పోస్టులకు కూడా స్థానిక ఆదివాసి ఎంప్లాయిస్ తోనే పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర కమిటీ సభ్యులు పూజారి సింహాచలం డిమాండ్ చేశారు.

## వార్డెన్‌లను సస్పెండ్ చేస్తే సమస్య పరిష్కారం కాదు

**కొయ్యూరు నవంబర్ 21 ప్రభాతవార్త**



వార్డెన్‌లను సస్పెండ్ చేస్తే సమస్య పరిష్కారం కాదని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. శుక్రవారం ఆయన రాజేంద్ర పాలెం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను సందర్శించి, పిల్లల్ని ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకొని, జాగ్రత్తగా ఉండాలని,మంచి నీళ్లు బాగా తాగాలని, ఆరోగ్యం బాగుండేటట్లు చూసుకోవాలని,బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కిచెన్ పరిసరాలు పరిశీలించి,కిచెన్ నుండి వచ్చే మురికి నీరు బయటకు వెళ్ళడానికి అవకాశం లేదని గమనించారు.ఆ మురికి నీరు పోవాలంటే రైతుల పట్టా స్థలం అడ్డంగా ఉందని హెచ్ ఎం గోపాలం తెలిపారు .ఆ రైతులతో మాట్లాడి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేస్తే గానీ ఆ సమస్య పరిష్కారం కాదని,ఈ ఆశ్రమ పాఠశాలలోనే కాదు చాలా ఆశ్రమ పాఠశాలలో ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయని,ప్రభుత్వం పట్టించుకోకుండా ఉన్నతాధికారులు సంబంధిత వార్డెన్ లను ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం సరికాదని,దాంతో సమస్యలు పరిష్కారం కావని,ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలలో ఉపాధ్యాయులు అత్యధికంగా విధులు నిర్వహిస్తున్నారని, ఏమైనా సంఘటనలు జరిగితే వేటు వీరి పైనే పడుతుందని,పాఠశాలలలో వీరికి కనీస సౌకర్యాలు కల్పించడం లేదని,హస్టల్లో పిల్లలకు ఏమైనా జరిగితే వార్డెన్ లను,ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేసి, కంటి తుడుపు చర్యలు చేపట్టడం వల్ల ఉపయోగం లేదని ప్రతి ఆశ్రమ పాఠశాలలో సమస్యలు ఉన్నాయని,వాటి పరిష్కారం కోసం అధికారులు,పాలకులు ఆలోచించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాపారావు మాష్టారు, సూరిబాబు పాల్గొన్నారు.

## గన్నెల, సుంకరమెట్ట పిహెచ్‌సిలు ఆకస్మిక తనిఖీ

**- విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు, డాక్టర్ బి కృష్ణమూర్తి**

**అరకు రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త**



అరుకువేలి మండలం పరిధి గన్నెల, సుంకరమెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసినట్టు డియంహెచ్ఓ డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలిపారు. ముందుగా గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మాదెల పంచాయితి ములియగలుంగు గ్రామంలో శిశు మరణం జరిగిన విషయమై తమ దృష్టికి రావడంతో సందర్శించడం జరిగింది. మృత శిశువు తల్లిదండ్రులు అయిన బెబోర్త సంగీత, అప్పలరాజు దంపతుల 49 రోజుల ఆడ శిశువు ఈనెల 19న మృతి చెందిన విషయమై ప్రాథమిక విచారణ చేపట్టడం జరిగిందన్నారు, గ్రామంలో ఇంటింటికి సందర్శించి గర్భిణిలను బాలింతలను, శిశువు లను పరిశీలించారు. వారియొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి చికిత్సలు అందించాలని వైద్యాధికారికి ఆదేశించడం జరిగింది. న్యూమోనియా వ్యాధి ముఖ్య లక్షణాలు జ్వరం, దగ్గు, శ్వాసలో ఇబ్బంది, ఆయాసం, ఛాతీ నొప్పి, శరీరం నీలం రంగులోకి మారడం, పిల్లలలో మగత, ఆకలి లేకపోవడం వంటి మున్నగు వ్యాధి లక్షణాలు ఉంటాయని తెలిపారు. వ్యాధితో బాదపడుతున్న రోగులకు సకాలంలో చికిత్స అందించడం ద్వారా న్యూమోనియా వ్యాధి నుంచి కోలుకోవచ్చునని అన్నారు. పి.హెచ్.సిల పరిధి వైద్య సిబ్బంది ఏ.ఎన్.ఏంలు, సి.హెచ్.ఓలు మరియు ఆశ కార్యకర్తలతో టీమ్ లను ఏర్పాటుచేసి ఇతర శాఖల సమన్వయంతో ఫిబ్రవరి 2026 వరకు విస్తృతంగా న్యూమోనియా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాదికారులకు ఆదేశించడం జరిగిందని అన్నారు. అనంతరం సుంకరమెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి అన్ని వార్డులను, ప్రసూతి గదిని పరిశీలించడం జరిగింది. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారి మరియు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలపై వైద్య సిబ్బంది మరియు వైద్యాధికారుల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని అప్పుడే మాత్రు, శిశు మరణాలను అరికట్టవచ్చని అన్నారు. ఈ సందర్భనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్, పి.హెచ్.సి వైద్యాధికారులు డా. జే కే నాయుడు, కే ఉపేంద్ర, డా. ఎస్ ఉదయ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గున్నారు.

## కొండపల్లిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

**రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త**



కొండపల్లి గ్రామంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు పర్యవేక్షణలో సర్పంచ్ కుంజం జగన్నాధం ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం మండలంలో 19 పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లుతో జరిగింది. ఆదర్శ పంచాయితీగా కొండపల్లి పంచాయితీ ఎంపిక కావడం జరిగిందన్నారు. ప్రతీ ఇంటి వద్ద చెత్త లేకుండా ప్రజలు కూడా సహకారం అవసరమని ఎంపిడిఓ అన్నారు. చెత్త సంపద కేంద్రాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మండల పరిషత్ వద్ద పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ జరిగింది.

## వినాయకాలయ స్థలవివాద రస రాజకీయం...!

**- టిడిపి వర్సెస్ వైసీపీగా రాజకీయ రంగు పులుముకున్న వైనం**

**కొయ్యూరు, నవంబర్ 21, ప్రభాతవార్త**



ఓ చిన్న స్థల వివాదం చిలికి చిలికి రాజకీయ రంగు పులుముకుని, టిడిపి వర్సెస్ వైసిపిగా రూపుదిద్దుకొని రస రాజకీయంగా మారిన వైనమిది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని చీడిపాలెం పంచాయతీ, కాకరపాడు గ్రామంలో సర్వేనెంబర్ 59/1లో 24 సెంట్లు ప్రభుత్వ స్థలం ఉండగా, అందులో 10 సెంట్లు విస్తీర్ణంలో ఇప్పటికే గృహాలు నిర్మింపబడ్డాయి. ఇంకా 14 సెంట్లు ఖాళీగా ఉండగా, ఇటీవల హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా వినాయక గుడి తొలగింపబడడంతో, మరలా ఆ గుడిని ఖాళీగా ఉన్న ఈ ప్రభుత్వ స్థలంలోని రెండు సెంట్లులో వినాయక గుడిని నిర్మించడానికి కాకరపాడు గ్రామంలో ఒక వర్గం ప్రయత్నించగా, వినాయక గుడి నిర్మించ తలపెట్టిన ఆ స్థలం గత కొన్ని ఏళ్లుగా తన ఆధీనంలో ఉన్నదంటూ గ్రామస్తుడు ఒకరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం మొదలైంది. దీనితో ఆలయం అదే స్థానంలో నిర్మించాలని పట్టుబట్టిన ఒక వర్గం సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ను కలవడం, ఆ స్థలాన్ని వినాయక గుడి నిర్మాణానికి కేటాయించాలని కోరడం, అనుమతి తెచ్చుకోవడం జరగగా, మరొక వర్గం కూడా జిల్లా కలెక్టర్‌ను కలిసి ఆ అనుమతిని తాత్కాలికంగా నిలుపుదల చేయించడం ఆసక్తిగా మారింది. రెండు వర్గాలు కూడా స్థానిక పోలీసులను కూడా ఆశ్రయించడం జరగగా, ఆ స్థలంలోనే వినాయక గుడి నిర్మించాలని ఒక వర్గం పట్టుబట్టగా, మరొక వర్గం తరఫున పంచాయతీ ప్రతినిధి కలుగజేసుకొని, ప్రత్యమ్నాయ స్థలంలో గుడిని నిర్మించాలని, ఆ స్థలంలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న వ్యక్తికే ఆ స్థలం కేటాయించాలని కోరడం మరికొంత ఆసక్తిగా మారింది. అయితే గుడి ఆ స్థలంలో నిర్మించాలన్న వర్గానికి టిడిపి మద్దతు పలకడం, ఆ స్థలంలో గుడి వద్దని అభ్యంతరం వ్యక్తం చేస్తున్న వర్గానికి వైసిపి వత్తాసు పలకడం తో ఈ వివాదం కాస్తా, ఆసక్తికర రసమయ రాజకీయంగా మారి, రాజకీయ రంగు పులుముకోవడంతో, అంతా ఇదే విషయంపై ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

## గల్లంతైన యువకుడు మృతదేహం లభ్యం

**మోతుగూడెం ప్రభాతవార్త**



రెండు రోజుల క్రితం అనగా బుధవారం విహరయాత్రకోసం స్నేహితులతో పోరుబాయి జలాశయం పుష్పా బ్రిడ్జి సమిపా కెనాలు వద్దకు వచ్చిన యువకుల బృందం స్నానలకోసం కాలువలోకి దిగటం తో నీటి ప్రవాహతాకిడికి గనిశెట్టి జగదీశ్వరరావు (వయసు 26 సంవత్సరాలు) కొట్టుకుపోయాడు.పోలీసులకు సమాచారం అందించటం తో స్దానిక ఎస్సై సాధిక్ మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని గత రెండు రోజులుగా పోలీసు సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం మధ్యహన్నం రిజర్వాయర్ సమిపంలొ యువకుడి మృతదేహం బయటపడిందన్నారు.నీటిఒడ్డుకు బాడిని తీసుకొచ్చి అనంతరం పోస్ట్ మార్టం నిర్వహించి కుటుంబ సబ్యులకు అప్పగించామన్నారు. పర్యటక పరిసర ప్రాంతాలకు ప్రజల వాగులు నదులు, కాలువలు వాటర్‌ఫాల్స్, ముఖ్యంగా సీలేరు వాగు సోకులేరు వాగు ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఎప్పటికప్పుడు హెచ్చుతగ్గులు అవుతున్నవి ఇటువంటి ప్రమాదకర ప్రవాహ ప్రాంతాల్లో ఈత స్నానం విహారయాత్రలు చేయడం అత్యంత ప్రమాదకరం అని అన్నారు.మీ ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకొని నీటిలోకి దిగే చర్యలకు దూరంగా ఉండాలని ఎస్సై సాదిక్ పోలీస్ శాఖ తరపున పర్యాటకులకు విజ్ఞప్తి చేస్తు హెచ్చరించారు.

## మ్రత్స్య సంపద యోజన పధకాన్ని వినియోగించు కోవాలి

**రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త**



ప్రధానమంతి మత్స్య సంపద యోజన పథకాన్ని సొసైటీలో ఉన్న గిరిజనులు ఉపయోగించుకొని లబ్దిని పొందాలని జిల్లా మత్య శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం రంపచోడవరం మత్య శాఖ కార్యాలయం వద్ద ప్రపంచ మత్స్య దినోత్సవ కార్యక్రమం మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఏ. అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా డా. శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన మత్స్య సొసైటీ సభ్యులకు తొంబై శాతం సబ్సిడీపై వలలు, మోటార్ సైకిల్స్ సబ్సిటీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, రంపచోడవరం మత్స్య శాఖ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్, సచివాలయాల మత్స్య శాఖ సహాయకులు సత్యనారాయణ, సత్యవతి, శివసాయి, శ్రీనుబాబు, రామకృష్ణ, కుమారి, రైతులు పాల్గొన్నారు.

## రావణాపల్లిలో థీమ్ శిక్షణ, విజువల్లి క్లీన్డ్ విలేజ్..!

**కొయ్యూరు, నవంబర్ 21 ప్రభాతవార్త**



మండలంలోని రావణపల్లి గ్రామంలో సంపద కేంద్రం వద్ద ఎంపీడీవో జీడివి ప్రసాదరావు , డిప్యూటీ ఎంపీడీవో, రావణాపల్లి సర్పంచ్ కాకూరు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, థీమ్ 5 శిక్షణ నిమిత్తం ప్రతి రోజూ క్లాప్ మిత్రాలు చేయాల్సిన పనులు, అనంతర కార్యకలాపాలుపై వివరిస్తూ ప్రత్యేక చర్యలు, దాని సమీక్ష నిర్వహించారు. రావణాపల్లి గ్రామంలో విజువల్లి క్లీన్డ్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని నాలుగు వీధుల్లో పారిశుధ్యం, చెత్త తొలగింపు, రోజువారి చెత్త సేకరణ లో పాటించాల్సిన పద్ధతులుపై అన్ని గ్రామాల నుండి పాల్గొన్న క్లాప్ మిత్రాలకి ప్రజలకి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## అసరాడ గ్రామంలో ఎఫ్‌పీసీ వైద్య శిబిరం

**గూడెం కొత్త వీధి, నవంబర్ 21, ప్రభాతవార్త**



జీకే వీధి పీహెచ్‌సీ పరిధిలోని రింతాడ-1 సచివాలయం మరియు అసరాడ గ్రామంలో ఎఫ్‌పీసీ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఒక నెలపాటు సరిపడే మందులు అందజేశారు.గర్భిణీలకు బీపీ, హెచ్‌బీ పరీక్షలు చేసి, అవసరమైన మందులు ఇచ్చారు. ప్రతి గర్భిణి తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని, ప్రసవ తేదీకి వారం ముందు బర్త్‌హోమ్‌లో చేరాలని వైద్య సిబ్బంది సూచించారు. ప్రతి నెల 9, 10 తేదీల్లో జరుగు పీఎంఎస్ఎంఎ కార్యక్రమానికి హాజరై డాక్టర్ వద్ద రెండు సార్లు పరీక్షలు చేయించుకోవాలని, అదనంగా టిపిఏ స్క్రీనింగ్, అల్ట్రాస్కానింగ్ తదితర పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాల్సిందిగా సూచించారు.ఎల్ సీడీసీ సర్వేలో భాగంగా ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని వైద్యులు వివరించారు. ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి గ్రామస్తులు పూర్తిగా సహకరించాలని కోరారు. మలేరియా పరీక్షలు నిర్వహించగా ఎవరికీ పాజిటివ్ రాలేదని తెలిపారు. సాధారణ జ్వరాల కోసం మందులు ఇచ్చి వాటిని విధిగా వాడాలని సూచించారు. శీతాకాలంలో చిన్నపిల్లల్లో శ్వాసకోశ వ్యాధులు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కాచిన నీరు తాగడం, దోమతెరలు వాడడం, పరిసరాలు శుభ్రంగా ఉంచడం, చలి నుండి రక్షణ కోసం వేడి దుస్తులు ధరించాల్సిందిగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నిర్మల, హెల్త్ అసిస్టెంట్ ఎం. సత్యనారాయణ,ఏఎన్ఎం యోగిత, 104 అంబులెన్స్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## మార్చి 26వ తేదీ నుండి టెన్త్ పబ్లిక్ పరీక్షలు

**- అల్లూరి జిల్లా వ్యాప్తంగా 12,101 మంది టెన్త్ విద్యార్థులు**

**- జిల్లా విద్యాశాఖ అధికారి పీ.బ్రహ్మాజీరావు**

**పాడేరు, నవంబర్ 21, ప్రభాతవార్త**



2025 2026 సంవత్సరం 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 వ తేదీ నుంచి ఏప్రిల్ నెల 1వ తేదీ వరకు జరగనున్నాయని అల్లూరిసీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి పీ.బ్రహ్మాజీరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.10 వ తరగతి పరీక్షలు అల్లూరి జిల్లా వ్యాప్తంగా సుమారు 12,101 మంది విద్యార్థినీ విద్యార్దులు 268 స్కూల్స్ నుంచి పరీక్షలు రాయనున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రాహ్మజీరావు తెలిపారు.అన్ని పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం12.45 నిమిషాల వరకూ జరగనున్నాయన్నారు.ఫస్ట్ ల్యాన్వేజ్ 2(కాంపోసిట్ కోర్సు) ఉదయం 9.30 నుండి 11.15 గంటల వరకు జరగ నున్నాయనిఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ మరియు ఒకేషనల్ సైన్స్ ఉదయం 9.30 గంటల నుండి 11.30 వరకూ పరీక్షలు జరగనున్నాయని డీఈఓ బ్రహ్మజీరావు తెలియజేసారు. పదవ తరగతి పరీక్షల టైం టేబుల్ ను అంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్ష విభాగం (ఎస్ ఎస్ సి బోర్డు విడుదల చేసినట్టు డి ఇ ఓ బ్రహ్మజీరావు తెలిపారు.



## పంచాయతీలో పారిశుద్ధ్య వర్కర్స్ జీతాలు పెంచాలి

సాలూరు నవంబర్ 21 ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపాల్టీ పారిశుధ్య కార్మికులతో సమానంగా పని చేస్తున్న గ్రామీణ ప్రాంత పంచాయతీ కార్మికులకు కూడా కనీస వేతనం 21 వేలు చెల్లించాలని ఏపీ గ్రామపంచాయతీ ఇంకా గ్రీన్ అంబాసిడర్ వర్కర్ల సంఘం సిఐటియు అను బంధం కూటమి సర్కార్‌కు డిమాండ్ చేసింది. శుక్రవారం మండలంలో సమస్యలతో కూడిన వినతి పత్రం ఎంపీడిఓ గొల్లపల్లి పార్వతికి అందించడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు మాట్లాడుతు చాలీచాలని జీతాలతో పంచాయతీ కార్మికులు ఇంకా గ్రీన్ అంబాసిడర్లు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. అలాగే ప్రభుత్వం చెల్లిస్తున్న 6 వేలు కూడా ప్రతి నెల చెల్లించ కుండా నిధులు లేవనే కారణంతో నెలల తరబడి బకాయిలు ఉంచుతు న్నారనిఆరోపించారు. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మర్రిశ్రీను, సత్యనారాయణ, తవిటయ్య, అప్పలస్వామి పాల్గొన్నారు.

## అర్జీలను బుట్టదాఖలు చేస్తే సహించేది లేదు - అధికారులకు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు స్పష్టమైన ఆదేశాలు

చీపురుపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త

ప్రజా దర్బార్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకు వస్తున్న సమస్యల ను ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తే సహించేది లేదంటూ చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. శుక్రవారం చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఆయన హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా స్థానిక పార్టీ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరతపై ప్రజలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు వినతులు సమర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లికి నాయుడు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, ముల్లు రమణ, చీపురుపల్లి గరివిడి మెరకముడుదాం మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సహకారంతోనే నేరాల అదుపు.. భద్రత సాధ్యపడుతుంది : డీఎస్పీ రాఘవులు

చీపురుపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త



ప్రజల సహకారంతోనే సమాజంలో నేరాలను అదుపు చేయడంతో పాటు ప్రజలకు మరింత భద్రత సాధ్యపడుతుందని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో బంగారం వ్యాపారులకు డి.ఎస్.పి సూచనలు ఆదేశాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో చోరీల నివారణ, మోసపూరిత లావాదేవీల నియంత్రణ, నేర నివారణ పై ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. ప్రత్యేకించి బంగారు నగల దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు 24 గంటలు రికార్డింగ్ మోడ్‌లో ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసుల నుండి ఎటువంటి సహకారం కావాలన్నా నిత్యం తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా వ్యాపారులకు ఆయన సూచించారు. సిఐ జి శంకర్రావు ఎస్ఐ ఎల్ దామోదర్ రావు చీపురుపల్లి పట్టణ పరిధిలోని పలువురు బంగారు షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి నుండి 50 కుటుంబాలు దేశంలో చేరిక

చీపురుపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం జరుపుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ వాటిని మరింత బలోపేతం చేయుట కొరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి శుక్రవారం మెరక ముడిదం మండలంలోని 50 కుటుంబాలు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు సారధలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మెరకముడిదం మండలం కొర్లం పంచాయితీకి చెందిన 50 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరడం పట్ల ఆ పార్టీ నాయకులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నరకముడిదం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలిపాడ్యమి పర్వదినం

గరుగుబిల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త



శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ కోదండ రామ స్వామి దేవాల యములు పోలిపాడ్యమి పర్వదినం సందర్భంగా భక్తులు పవిత్ర నాగావళి నదిలో (దీపములు) వదులు కార్యక్రమం అత్యంత ఘనముగా జరిగినది. తెల్లవారు జాము 2 గంటల నుండి భక్తులు నాగావళి నదికి చేరుకొని నదిలో దీపములు వదిలి శ్రీ స్వామి వారి దర్శనం చేసుకున్నారు. తెల్లవారు జాము 3 గంటలకు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నాగావళి నదికి పంచ హారతులు ఇవ్వుట జరిగినది.టి.టి.డి.ఎస్.ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేయడం జరిగినది.

## శివ్వాం దళితుల భూసమస్యలను పరిష్కరించండి : ఛైర్మన్ కెఎస్ జవహర్



గరుగుబిల్లి, నవంబర్ 21,ప్రభాతవార్త

గరుగుబిల్లి మండలం శివ్వాం గ్రామదళితుల భూ సమస్య పరిష్కారం చేయండి నవంబర్ 21న ఆరోజు పురం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమీషన్- ఛైర్మన్ కె.యస్.జవహర్ వారికి కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం, గ్రామ దళితులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ వారికి సమస్యని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు యమ్మల మన్మధరావు, నారాయణస్వామి, దళితులు వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తే 06.03.1970 దీన అప్పటి శ్రీకాకుళం జిల్లా, నేడు పార్వతీపురం మన్యం జిల్లాలో గల గరుగుబిల్లి మండలం, శివ్వాం గ్రామంలో 14మంది దళితులకు ఎ.22.80 సెంట్లు భూమికి డిపట్టాలు ఇచ్చియున్నారు. దీనిని భూస్వాములు ఆ భూమి కాదని కోర్టుకు వెళ్లారు. కోర్టు ఇంజక్షన్ ఇవ్వడం జరిగింది. కోర్టులో ఇంజక్షన్ ఇచ్చిన హద్దులలో భూమి ఉన్నా ఇతర బినీలు మాత్రము సాగు చేసుకోడానికి అధికారులు అనుమతి ఇవ్వుట్లారు. దీనితో మా సమస్యను పరిష్కరించని అన్యాయం అయిపోతున్న మాకు మా భూములు దళిల పదేలా చర్యలు తీసుకుంటూ తక్షణమే అన్ని హక్కులు కలిగిన మా భూములు వ్యవసాయ సేద్యం చేయుటకు అనుమతులు ఇప్పించవలసినదిగా మా దళితులము కోరుకుంటున్నామన్నారు షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కెఎస్ జవహర్ 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. మచ్చ పటేరమ్మ, తెల్గింగి లక్ష్మణరావు, రేగిడి ఎల్లయ్య, పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమం

విజయనగరం, నవంబర్ 21, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని తమ పిర్యాదులను తెలియజేయ వచ్చని తెలిపారు. రేపు అనగా 22 నవంబర్ 2025 (శనివారం) సాయంత్రం నాలుగు గంటలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో అందుబాటులో ఉండి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలియజేశారు. జిల్లాలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు ఈ ప్రజా పిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని మంత్రి కార్యాలయం నుండి వెలువడిన ప్రకటనలో తెలియజేశారు.

## నగర పంచాయతీ కమిషనర్‌గా జనార్దన రావు

నెల్లిమర్ల, నవంబర్ 21, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్‌గా ఎస్ జనార్దన రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖపట్నం నగర పాలక సంస్థలో సానిటరీ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తూ ఇక్కడకు కమిషనర్‌గా వచ్చారు. ఎంతవరకు ఇన్చార్జి కమిషనర్ గా వ్యవహరిస్తున్న కార్యాలయ మేనేజర్ టీ జై రామ్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు. నూతన కమిషనర్ జనార్ధన రావు నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని ని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణ రావు లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## పరిశుభ్రత, పచ్చదనం కలిగిన గ్రామపంచాయతీలపై దృష్టి

బాడంగి,నవంబర్ 21, ప్రభాతవార్త



పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ స్థానికరించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రాధాన్యంగా తీసుకుని ముఖ్యంగా థీమ్ -5 పరిశుభ్రత, పచ్చదనం కలిగిన గ్రామపంచాయతీలపై దృష్టి సారిస్తోంది. వెత్తతో సంపద గ్రామాల పరిశుభ్రత తద్వారా పర్యావరణ స్థిరత్వాన్ని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయడం లక్ష్యంగా ఉంది. రాష్ట్రస్థాయిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ, సామర్థ్యం పెంపు, నైపుణ్యంతో శిక్షణ ఇస్తూ ప్రభుత్వ ప్రాధాన్యతలను గ్రామస్థాయిలో కార్యరూపంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను గ్రామ స్థాయిలో కార్యరూపంలోకి తీసుకొని వచ్చే క్రమంలో పంచాయతీరాజ్ వ్యవస్థలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సిబ్బంది, కమ్యూనిటీ ఆధార్య సంస్థల మెదడైన వారికి గ్రామీణ సేవల్లో అవసరమైన జ్ఞానం మరియు అవగాహన నైపుణ్యాలను అందించడం ద్వారా సామాజిక పరివర్తనకే కృషి చేస్తుంది.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి :ఆర్జెడి విజయభాస్కర్

గజపతినగరం, నవంబర్ 21 (ప్రభాతవార్త)



పదో తరగతిలో బాగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యాశాఖ విశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జెడి) విజయ భాస్కర్ అన్నారు. శుక్రవారం గజపతినగరం మండలంలోని పురిటిపెంట జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎస్.సి. ఎం. స్కూల్లో నియోజకవర్గ పరిధిలోని గల నాలుగు మండలాల హై స్కూళ్ళ 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే.మోహన్‌రావు, మండల విద్యాశాఖ అధికారులు ఎస్. విమలమ్మ, బి.సాయి చక్రధర్, అల్లు వెంకటరమణ, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సన్యాసిరాజు పాల్గొన్నారు.

## కార్మికులకు రావలసిన బకాయిలను యాజమాన్యం చెల్లించాలి : శ్రామిక సంఘం అధ్యక్షుడు గోవిందరావు



నెల్లిమర్ల, నవంబర్ 21, ప్రభాతవార్త

నెల్లిమర్ల జూట్ మిల్ కార్మికులకు 2018 నుండి 2022 వరకు ఉన్న పిఎఫ్ బకాయిలను మిల్లు యాజమాన్యం వెంటనే పిఎఫ్ శాఖకు చెల్లింపు చేయాలని జూట్ మిల్ శ్రామిక సంఘం అధ్యక్షుడు చిక్కాల వెంకట గోవిందరావు డిమాండ్ చేశారు. కార్మికులకు సంబంధించి పది సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం యాజమాన్య ప్రతినిధులకు అందజేశారు. అనంతరం కార్మికుల ను ఉద్దేశించి సమావేశంలో మాట్లాడారు. 2023, 24, 25 సంవత్సరాల్లో ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు తక్షణమే మీల్ యాజమాన్యం పిఎఫ్ గ్రాడ్యుటి చెల్లింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గోవిందరావుతోపాటు సంఘం కార్యదర్శి బేతా అప్పారావు, సంఘం ప్రతినిధులు జీ ప్రసాద్, రెడ్డి సన్యాసినాయుడు, సముద్రపు అప్పారావు, పి గోవింద్, బి రామ్‌నాయుడు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్ జగన్నాధరావుకు తీవ్ర అస్వస్థత.. విశాఖ ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు

నెల్లిమర్ల, నవంబర్ 21, ప్రభాతవార్త

నెల్లిమర్ల మండల ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్, ఇంచార్జ్ హెచ్. డి.టి వివిఆర్ జగన్నాధ రావు శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కార్యాలయానికి విధులకు హాజరైన ఆయన కొద్దిసేపటికే తీవ్ర తలనొప్పితో బాధపడుతూ కుర్చీలోనే కుప్పకూలిపోయారు. ఆ సమయంలో కార్యాలయంలోనే ఉన్న తహసిల్దారు కే. శ్రీకాంత్ వెంటనే స్పందించి సిబ్బంది సహకారంతో తన కారులోనే సమీపంలో ఉన్న మిమ్స్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. మెదడులో నరాలు చీలినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న కుటుంబీకులు ఆస్పత్రికి చేరుకున్నారు. మెరుగైన వైద్యం కోసం కుటుంబీకులు విశాఖపట్నంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. డిప్యూటీ తాసిల్దార్ జగన్నాధరావు విధుల్లో ఉండగానే తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కార్యాలయ సిబ్బంది తీవ్ర ఆందోళన చెందారు. మిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నంతసేపు తాసిల్దార్ శ్రీకాంత్ తో పాటు డిప్యూటీ తాసిల్దార్ లో శంకర్రావు, సత్యనారాయణ, వీఆర్వోలు ఆసుపత్రి వద్దనే ఉన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ మిమ్స్ ఆసుపత్రికి చేరుకుని వైద్యులతోను, జగన్నాధ రావు కుటుంబీకులతో మాట్లాడారు.

## చెరుకు పంటని పరిశీలించిన ప్రభుత్వ విప్

కురుపాం, నవంబర్ 21ప్రభాతవార్త



అగ్నికి ఆహుతి అయిన చెరుకు రైతులకు ఆదుకుంటానని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం, చినకుదమ గ్రామంలో ఇటీవల దాదాపు 35 ఎకరాల చెరుకు పంట అగ్నికి ఆహుతయ్యింది. ఈ విషయం తెలుసుకొన్న ఆమె అగ్నికి ఆహుతి అయిన చెరుకు పంటపొలాలని పరిశీలించి రైతులకు అండగా నిలబడి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తాననిన్నారు. ఆమెతో పాటు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, కూటమి కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



## 48 గంటల్లోపు ధాన్యం డబ్బులు జమ చేస్తాం..

దత్తిరాజేరు, నవంబరు 21, ప్రభాతవార్త

రైతులు అమ్మిన ధాన్యం డబ్బులు 48 గంటల్లోపు వారి ఖాతాల్లోకి జమవుతాయని వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షురాలు వంగపండు అలివేణి అన్నారు దత్తిరాజేరు రైతు సేవ కేంద్రం వద్ద మండల అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామన్నారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేస్తామన్నారు 11 రైతు సేవ కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తారని 4 రైతు భరోసా కేంద్రం వద్ద మహిళా సంఘాలు ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులు వీటిని వినియోగించుకోవాలన్నారు తాసిల్దార్ హరి కిరణ్ వ్యవసాయ అధికారి అనురాధ సిఎస్‌డిటి సత్యనారాయణ కోపరేటివ్ సీఈఓ బలరాం టిడిపి క్లస్టర్ ఇంచార్జీలు బోర్ సింగి సత్తిబాబు మిత్తి రెడ్డిఈశ్వరరావు బండి కృష్ణ గౌరీ నాయుడు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ధాన్యం కొనుగోలు

### కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జెసి సేధు మాధవన్

రామభద్రాపురం, నవంబరు 21, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాధవన్ అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఆయన శుక్రవారం బొబ్బిలి, రామభద్రాపురం మండలాల్లో పర్యటించారు. బొబ్బిలి మండలం మెట్టవలస, రామభద్ర పురం మండలం రొంపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్లు ఎం.శ్రీను, రఫీజాన్, డిటీ సాయికృష్ణ, మండల వ్యవసాయాధికారులు ఎం.శ్యాంసుందర్, ఎ.శివ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:ఎంపీ ఎం శ్రీ భరత్



వేపాడ, నవంబరు 21 ,ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని సమానంగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి సహకరించాలని విశాఖ ఎంపీ ఎం శ్రీ భరత్ కోరారు. శుక్రవారం శృంగవరపుకోట నియోజకవర్గంలో రూ.6 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపారు. వేపాడ మండలం ముకుందపురం గ్రామంలో 30లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్ట్ బ్రిడ్జిని ప్రారంభోత్సవం చేశారు. కరకవలస గ్రామంలో 32 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకట రావు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్ కార్మికులను ఆదుకోవాలి

కొమరాడ, నవంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో పనిచేయుచున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు అన్ని విధాల ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి కోరారు. ఆయన శుక్రవారం కొమరాడలో మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ కార్మికులు ఉదయం ఆరు గంటల నుండి పనిచేస్తున్న కార్మికులకు గాను కనీస వేతనం లేదు. పనిచేసేటప్పుడు కార్మికులకు రక్షణ కల్పించే పరికరాలను కల్పించడం లేదన్నారు. గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు కార్మికులకు 6000 రూపాయల జీతంతో పాటు 4000 రూపాయల హెల్త్ అలవెన్స్ గా మొత్తం 10,000 చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ క్రింది స్థాయి అధికారులు అమలు చేయకపోవడం చాలా అన్యాయమన్నారు.కాబట్టి వెంటనే కమిషనర్ జారీ చేసిన లెటర్ ప్రాప్తికి గ్రీన్ అంబాసిడర్ ర్లకు పదివేల రూపాయలు వెంటనేఅమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది :ఎంపీ భరత్

శృంగవరపుకోట,నవంబర్21,ప్రభాతవార్త



రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలిపారు. శుక్రవారం మండలంలోని శివరామరాజుపేట గ్రామానికి వేళ్ళే తారు రోడ్డు పున నిర్మాణానికి సంభందించి 90లక్షల నాబార్డు నిధులతో చేపడుతున్న నిర్మాణానికి అదేవిధంగా ఎస్.కోటలో ఎస్సీ హస్టల్ భవన నిర్మాణం,తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎంఆర్సీ భవన నిర్మాణానికి ఎంపీ భరత్ శంఖుస్థాపన చేశారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఎన్నికల్లో హమీలు ఇచ్చిన ప్రతీ ఒక్కటి కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన హమీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి,డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ,ఎస్.కోట సొసైటీ చైర్మన్ జీఎస్ నాయుడు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో బయట మందులు కొనిపిస్తే చర్యలు తప్పు : డిసిహెచ్



బొబ్బిలి నవంబరు 21 ప్రభాతవార్త

కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులు కావలసిన మందులు ఉన్నాయని వీటిని బయట నుంచి కొని తెచ్చుకోమంటే సంబంధిత అడ్మిన్‌పై చర్యలు తీసుకుంటామని జిల్లా కమిటీ ఆసుపత్రుల కోఆర్డినేటర్ పద్మశ్రీ రాణి అన్నారు. శుక్రవారం బొబ్బిలి ఇందిరమ్మ కాలనీ ఆసుపత్రి సాయి నగర్ సచివాలయం ఆమె ఉన్న రిజిస్టర్ తనిఖీ చేశారు. ఐదవ వార్డ్ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారాలు అందజేయడంలో అంగన్వాడీ కార్యకర్తలు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఐసిడిఎస్ వివో విజయలక్ష్మి కార్యకర్త పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు 'సాయి గౌతమి' విద్యార్థులు..

గజపతినగరం, నవంబర్ 21, ప్రభాతవార్త



స్థానిక సాయి గౌతమి హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి స్విమ్మిం గ్ పోటీలకు ఎంపికైనట్లు హైస్కూల్ ప్రిన్సిపల్ ఎస్.ఎస్. నాయుడు శుక్రవారం తెలిపారు. విజయనగరం ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ -17 స్విమ్మింగ్ పోటీల్లో ఎల్. సోహిల్, మోడ్రన్ పెంటాథ్లాన్‌లో బి. సాయికుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించ నున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.ఎస్. నాయుడు తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## కూటమి పాలనలో దగా పడ్డ రైతులు

### మొక్కజొన్నకు గిట్టుబాటు ధరలేదు...ఎరువులకి సబ్సిడీ లేదు : శాసనమండలి విపక్ష నేత బొత్స ఆక్షేపణ



గరివిడి నవంబర్,21 ప్రభాతవార్త

రాష్ట్రంలో రైతులు దగాపడ్డారు. కూటమి పాలనలో అన్నదాతలు అవస్థలు అనుభవిస్తున్నారు.మొక్క జొన్నకు గిట్టుబాటు ధర లేదు. సబ్సిడీ విత్తనాలు లేవు, రాయితీ పురుగు మందులు అందడం లేదు. కూటమి సర్కారు మాటలు చెప్పడం తప్ప,చేతల్లో వైఫల్యం చెందిందని శాసనమండలి విపక్ష నేత, మాజీమంత్రి బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైకాపా నాయకులు కె వి సూర్యనారాయణ రాజు, మీసాల విశ్వేశ్వర రావు,వాకాడ శ్రీను, ఇప్పిలి అనంత్, కోట్ల విశ్వేశ్వర రావు, కొనిసి కృష్ణం నాయుడు, పి.కుమార్, వలిరెడ్డి లక్షణ రావు, లెంక శ్రీరాములు నాయుడు, బొత్స అనూష, బొత్స సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రతే ప్రభుత్వ లక్ష్యం

దత్తరాచారు, నవంబర్ 21, ప్రభాతవార్త



గ్రామాలు పరిశుభ్రంగాఉంచడమే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి టి విమల రాణి అన్నారు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చుక్కపేట గ్రామంలో, గ్రీన్ అంబాసిడర్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు గ్రామమంతా పరిశుభ్రం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు పచ్చదనం పరిశుభ్రంగా ఉండాలన్నారు గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ ఎంపీడీవో కిషోర్ కుమార్ పంచాయతీ అభివృద్ధి అధికారి శివాజీ పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణ ప్రతిమ సీనియర్ సహాయకులు నాగేశ్వరరావు క్లాప్ మిత్రలు గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.

## ఎల్ కోట చేరుకున్న ఏంటి డ్రగ్స్ సంకల్ప ప్రచార సైకిల్ యాత్ర ..ఎల్.కోట ర్యాలీలో పాల్గొన్న డిఎస్‌పి



లక్కవరపుకోట,నవంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్రంలో యువత మాదకద్రవ్యాలు బారిన పడి జీవితాలను నాశనం చేసుకోకుండా అవగాహన కల్పించే ఉద్దేశంతో విశాఖ రేంజ్ డీఐజీ గోపి నాథ్ ఆదేశాల మేరకు 25 మంది కానిస్టేబుల్స్ పాయకరావుపేట నుంచి ఇచ్చాపురం వరకు చేపట్టిన యాంటీ డ్రగ్స్ సంకల్ప ప్రచార సైకిల్ యాత్ర శుక్రవారం ఎల్ కోట చేరుకుంది. ఈ సైకిల్ యాత్రకు ఎస్.కోట రూరల్ సిఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో అన్ని మండలాల పోలీస్ అధికారులు స్వాగతం పలికారు. ఎల్. కోట మోడల్ స్కూల్‌లో జరిగిన అవగాహనా కార్యక్రమంలో విజయనగరం డిఎస్‌పి ఆర్ గోవిందరావు ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. డ్రగ్స్ జోలికి ఎవరూ పోవద్దని గంజాయి, మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని హరించి జీవితాలను నాశనం చేస్తాయి అని మంచి మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలు అందుకోవాలని సూచించారు. ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ జామి వేపాడ ఎస్ఐలు సిబ్బంది ఈగల్ సిబ్బంది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ విదర్దులు పాల్గొన్నారు సైకిల్ యాత్రలో పాల్గొన్న పోలీస్ లకు శ్రీ రాంపురంలో గల స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ యాజమాన్యం మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేసి వారు చేస్తున్న మంచి పనిని ప్రోత్సాహించారు. కంపెనీ వైస్‌ప్రెసిడెంట్ బాలకృష్ణ సైకిల్ యాత్రలో పాల్గొన్న పోలీసులను అభినందించారు.

## సైబర్ క్రైమ్‌ల్లో మహిళలు అప్రమత్తంగా ఉండాలి : రూరల్ ఎస్.ఐ.

సాలూరు నవంబర్ 21 ప్రభాతవార్త



సాలూరు పట్టణ డ్వాక్రా గ్రూపు మహిళలకు సైబర్ క్రైమ్ అలాగే డ్రగ్స్ నియంత్రణపై రూరల్ ఎస్.ఐ. నరసింహమూర్తి అవగాహన కల్పించారు. శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతు మహిళలపై జరుగుతున్న అకృత్యాల ను ధైర్యంగా ఎదుర్కోవాలని అలాగే పోలీస్ హెల్ప్ లైన్ ద్వారా సమాచారం అందించి వారు రక్షణ పొందాలని పలు సూచనలు చేశారు. ఈమధ్య డ్రంక్ అండ్ డ్రైవ్ 11 కేసులు నమోదు చేశామని అలాగే కోర్టులో హాజరుపరచగా లక్షా 10 వేలు ఫైన్ వేశారని తెలిపారు.ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి, మహిళలు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు పారిశుధ్యంపై శిక్షణ

పాచిపెంట, నవంబర్ 21 ప్రభాతవార్త

క్లాప్ మిత్రలకు శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో బి వి జె పాత్రో మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికులు పారిశుధ్యంపై దృష్టి పెట్టి పొడి చెత్త తడి చెత్తపై కార్మికులకు వివరించారు. ఉదయం 6 గంటలకు మండలంలోని అందరు క్లాప్ మిత్రలను రప్పించి ఆరు టీములుగా విభజన చేసి, ఒక్కొక్కటి టీం కొన్ని యాక్టివిటీస్ చేసే ఏర్పాటు చేశారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఉన్న చెత్తను సిగ్రిగేషన్ చేసి ఐటమ్ వారీగా విడదీయడం సెంటర్ను నీటుగా తయారు చేయడం టీం 2ఇప్పటికే తయారు చేసి ఉన్న ఆయిల్ బాల్స్‌ను డ్రైన్లు వద్ద దోమలు గుడ్లు పెట్టుటకు ఎక్కడైతే అవకాశం ఉంటాదో.. వాటిని గుర్తించి, గ్రామస్తులకు తెలియజేసి వారితోనే ఆయిల్ బాల్స్ వేలాడదీయడం ,ప్రతి ఇంటి దగ్గర బాటిల్‌ను ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టారు. చెత్త నుండి సంప్రదాయ కేంద్రానికి తరలింపు సంపద తయారీ విధానం గ్రామాలు విజిబుల్ క్లీన్‌గా ఉండేందుకు అవసరమైన చర్యల గురించి శిక్షణ ఇచ్చారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష..10 వేల జరిమానా

లక్కవరపుకోట, నవంబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని రంగరాయపురం గ్రామం కి చెందిన రామారావు అనే వ్యక్తి మద్యం తాగి వాహనం నడిపి కారణంగా ఎల్ కోట పోలీస్‌లు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయగా ఆ వ్యక్తికి కొత్తవలస కోర్టు మెజిస్ట్రేట్ విజయ్ చంద్ర వారం రోజులు జైలు శిక్ష అలానే పదివేలు జరిమానా విధించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ నవీన్ పడాల్ మాట్లాడుతు ఎవరైనా సరే మద్యం సేవించి వాహనాలు గాని నడిపిన యెడల వారి పైన కూడా ఇదేవిధంగా పోలీసు వారు, కోర్టు వారు కఠిన చర్యలు తీసుకుంటారని కాబట్టి మద్యం సేవించి వాహనాన్ని నడిపిన అనవసరంగా జైలు పాలు కావద్దని మద్యం ప్రియులకు హెచ్చరించారు

## అంగన్వాడీ కేంద్రం ప్రారంబోత్సవంలో పాల్గొన్న శ్రీ భరత్‌కి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

లక్కవరపు కోట నవంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని రంగ రాయపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమం లో విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ శుక్రవారం పాల్గొన్నారు. మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్థులు శ్రీ భరత్‌కి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిలకు ఘన స్వాగతం పలికారు దారి పొడవునా స్వాగత కట్ అవుట్‌లు మేళ తాళాలు మహిళల పూలజల్లులతో ఎంపీ ఎమ్మెల్యేలను గ్రామంలోకి ఆహ్వానించారు. టీడీపీ నాయకులు గండి బాబ్జి గొంప కృష్ణ మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి ఏ ఏం సి చైర్మన్ మల్లు నాయుడు గవర కోర్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ జనసేన మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఎంపీటీసీ జగ్గన్న దొర సర్పంచ్ రామ లక్ష్మి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీలో మద్యం తాగిపట్టుబడిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

దత్తరాజేరు, నవంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని పెదమానాపురం ఎస్ బూర్జువలస పోలీస్ స్టేషన్ ఎస్సైలు జయంతి రాజేష్ జిల్లా ఎస్పీ ఆదేశాలుతో శుక్రవారం గర్భం రోడ్డు జంక్షన్ వద్ద సిబ్బందితోవాహన తనిఖీలు చేపట్టగా ముగ్గురు వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు కొలుసు అప్పన్న బుగ్గ చిన్న పెంట రఘు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కొండ గౌరై ధర్మారావు బలుసుకు సలియా ఐదుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి పైన కేసు నమోదు చేయడం జరిగిందని జెఎఫ్ సీఎం కోర్టు గజపతినగరం వారి ముందు హాజరు పరచగా వారికీ న్యాయ మూర్తి ఏడు రోజులు సాధారణ జైలు శిక్ష విధిస్తూ సబ్ జైలు విజయనగరం తరలించడం జరిగిందన్నారు.

## రెజ్లింగ్ సీనియర్స్ క్రీడాకారుల ఎంపిక 23న

నెల్లిమర్ల, నవంబర్ 21, ప్రభాతవార్త

ఈ నెల 23వ తేదీ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు నెల్లిమర్లలోని థామస్ పేట ఫుట్బాల్ మైదానంలో జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్ విభాగం జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి.లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు వెంకటరమణ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డులతో ఎంపిక పోటీలకు హాజరు కావాలని వారు సూచించారు.

## బొలేరా డ్రైవర్ అరెస్ట్..మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

గరివిడి నవంబర్,21 ప్రభాత వార్త



మండలంలోని బొర్రావాని గొల్లలపాలెం వద్ద రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణానికి కారకునిగా నిలిచిన బొలేరా డ్రైవర్ పైలా మహేష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు చీపురుపల్లి డీఎస్పీ సూరాడ రాఘవులు వెల్లడించారు. చీపురుపల్లి సిఐ శంకరరావు, గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వర రావు మాట్లాడుతూ బి.జె.పాలెంవద్ద జరిగిన ప్రమాదం ఉద్దేశపూర్వకంగా జరిగిన ప్రమాదంగా కేసు నమోదు చేసి ముద్దాయికి నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశామన్నారు.

## మంత్రి అచ్చెన్నాయుడుకు ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు



వీరఘట్టం, నవంబర్ 21 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు మండల కేంద్రం వీరఘట్టంలో శుక్రవారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయన జిల్లా కేంద్రం పార్వతీపురంలో జిల్లా సమీక్షా సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తుండగా వీరఘట్టంలో ఆయన కాన్వాయ్‌కు ఎదురెళ్లి కూటమి నాయకులు అందరూ కలిసికట్టుగా మంత్రిని ఘనంగా సత్కరించారు. తమ ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కూటమి నాయకులు ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి నిమ్మక పాండురంగ, తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ ప్రతినిధి, మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల టీడీపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ తూముల రమేష్, నీటి సంఘ అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, గొర్లె గౌరునాయుడు, జంపు శేఖర్, మత్స వెంకటరమణ, లింగాల చంటి, చుక్కా శ్రీను, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు



వీరఘట్టం, నవంబర్ 21 ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఈ నెల 23న జిల్లా కేంద్రం పార్వతీపురంలోని వేదాంత జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సార్తి మహేశ్వరరావు, కొండపల్లి గౌరునాయుడు లు శుక్రవారం విలేకరులకు తెలిపారు. నవంబరు 4న మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాల్లో విజేతలైన 17 ప్రభుత్వ పాఠశాలలు మరియు 7 ప్రైవేటు పాఠశాలల నుండి 72 మంది విద్యార్థులు ఈ సంబరాల్లో పాల్గొంటారని వారు తెలిపారు. జిల్లా సైన్సు సంబరాల్లో మ్యాజిక్ షో మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు మండల స్థాయి మరియు జిల్లా స్థాయి విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందని వారు వివరించారు. జిల్లాస్థాయి సంబరాల్లో విజేతలుగా నిలిచిన వారు డిసెంబరు 21,22,23 తేదీలలో కాకినాడ జేఎన్టీయూలో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొనడానికి అర్హత సాధిస్తారని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## ఐతం ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకుల అవగాహన కార్యక్రమం



టెక్కలి, నవంబర్ 21 ప్రభాతవార్త

టెక్కలి సమీపంలోని ఐతం ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకుల కోసం కౌన్సిలింగ్, స్ట్రెస్‌ఫ్రీ బోధనా అవగాహనా కార్యక్రమం నిర్వహించబడిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సుప్రీం కోర్ట్ ఆదేశాలతో, ఎఐసిటిఈ మార్గదర్శకాలు అనుసరించి నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వారణాసి చిన్మయ్ రిసోర్స్ పర్సన్‌గా, డా. ఆర్.శాంతికుమార్, డీన్ స్టూడెంట్ అఫైర్స్, కన్వీనర్‌గా వ్యవహరించారన్నారు. అతిథి చిన్మయ్ మాట్లాడుతూ విద్యార్థులపై ఒత్తిడి లేకుండా బోధించే పద్ధతులు, తరగతి గదిలో సానుకూల వాతావరణం సృష్టించాల్సిన పద్ధతులు, విద్యార్థుల సమస్యలను ఎలా అర్థం చేసుకోవాలి వంటి అంశాలతో పాటు, విద్యార్థులు బలవన్మరణాలు వంటి ఆలోచనల నుండి బయటపడేందుకు అధ్యాపకులు తీసుకోవలసిన ముందస్తు చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్. శ్రీనివాసరావు, విభాగాధిపతులు డా. రత్నమణి, డా. రమణయ్య మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా అర్థ ఏకాహ మహోత్సవం



నరసన్నపేట, నవంబర్ 21 ప్రభాతవార్త

నరసన్నపేట స్థానిక పసారువీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం నందు కార్తీకానంతర బహుళ పాద్యమి పురస్కరించుకొని, ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్థ ఏకాహంను పలు భజన బృందాలచే చేపట్టిన భజన కార్యక్రమం పలువురు భక్తులను ఆకట్టుకుంది. ఆలయ నిర్వాహకులు అర్చక బృందం భక్తులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలిపాడ్యమి రోజున ఘనంగా వనమహోత్సవం



నరసన్నపేట, నవంబర్ 21 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం నడగాం గ్రామం నరసింహస్వామి భజన మండలి వారిచే భగవద్గీత 18 అధ్యాయాలు పరిపూర్ణంగా పఠించి, కార్తీక మాసం పోలిపాడ్యమి రోజున అసిరి తల్లి దేవాలయం వద్ద ఘనంగా వనభోజనం మహోత్సవం నిర్వహించారు. నరసింహ స్వామి భజన మండల వారికి భక్తులు లుకులాపు త్రినాధరావు, దొంపాక విశ్వేశ్వరరావు, గొట్ట విశ్వేశ్వరరావు గొట్ట ధర్మారావు దుశ్శాలువలతో, పూలదండలతో సన్మానం చేశారు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంచి ఆరోగ్యానికి మత్స్య మాంసం ఎంతో అవసరం



పాతపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త :

మంచి ఆరోగ్యానికి మత్స్య మాంసం ఎంతో అవసరమని, అం దుకు మత్స్యజాతుల పరిరక్షణ జరగాలని పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వైకుంఠరావు అన్నారు. శుక్రవారం పాఠశాలలో నల్ల తారక రామారావు ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ మత్స్య దినోత్సవంను నిర్వహించారు. ప్రపంచ ఆహార భద్రత, ఆరోగ్య భద్రత, సుస్థిరాభివృద్ధి, మత్సకారుల భద్రత, వేట పద్ధతులు, చేపల పెంపకం, ప్రజనన పద్ధతులు, వాతావరణ మార్పులు, మార్కెట్ డిమాండ్ మొదలైన అంశాలపై మత్స్యకారుల్లో అవగాహన కల్పించడం కోసం ప్రతి ఏటా నవంబర్ 21వ తేదీన ప్రపంచ మత్స్యదినోత్సవంను జరుపుకుంటారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బి.రమ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీని కించపరిచే వ్యక్తికి రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యుని పదవా..?

### -ఆ పదవిలో విద్యావేత్తకు అవకాశం కల్పించాలి -తెదేపా దళిత సంఘ నాయకులు డిమాండ్



రణస్థలం, నవంబర్ 21 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీని కించపరిచి తీవ్రంగా ఆరోపణలు చేసిన ముక్కు ఆదినారాయణకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యునిగా ప్రభుత్వం అవకాశం కల్పించడమేమిటని ఎచ్చెర్ల తెదేపా దళిత నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యుని పదవి నుంచి ఎచెర్ల నియోజకవర్గానికి చెందిన ముక్కు ఆదినారాయణను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎంతో మంది విద్యావంతులు తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీకి సేవలు అందిస్తున్నారని అటువంటి వారికి ఆ పదవిలో అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యునిగా నియమించిన ముక్కు ఆదినారాయణ జూలై 7న తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారని వారు గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ, విలువలతో కూడిన పార్టీ అని అటువంటి పార్టీని పత్రిక సమావేశాలు ఏర్పాటు చేసి దూషించడమే కాకుండా ఆ పార్టీకి చెందిన నాయకులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కించపరిచేలా విమర్శలు చేసిన వ్యక్తిని కమిషన్ సభ్యునిగా నియమించడం వలన పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తుందని వారన్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యునిగా ప్రభుత్వం నియమించిన ఆదినారాయణ ఎటువంటి విద్యా అర్హత లేని నిరక్షరాస్యుడని ఆ పదవికి ఆయన ఏవిధమైన న్యాయం చేయలేడని అందువలన ఆపదవి నుంచి ఆయనను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ముక్కు ఆదినారాయణకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యునిగా నియమించడం పట్ల ఉత్తరాంధ్రలో తెదేపా దళిత నాయకులంతా ఆ పార్టీపై తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు వారు తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ పార్టీ కోసం పనిచేసే దళిత నాయకులు, విద్యావంతులకు రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యునిగా అవకాశం కల్పిస్తే ప్రభుత్వానికి, పార్టీకి, ఎస్సీ కులానికి మేలు జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశం పై ఆలోచన చేసి తెలుగుదేశం పార్టీకి మంచి పేరు వచ్చేలా ఆ పదవిలో విద్యావంతుడికి అవకాశం కల్పించాలని వారు కోరారు. నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షుడు డొంక సవరయ్య, రణస్థలం మండలం ఎస్సీసెల్ అధ్యక్షుడు దుంగ వెంకటరమణ, సంఘ నాయకులు లింగాల రామకృష్ణ, నిడిగింట్ల రమణ, దువ్వాన సంతోష్, కేత రామకృష్ణ, కుప్పిలి పోలయ్య, గండి సురేష్ పాల్గొన్నారు.

## ఆకతాయిలకు కౌన్సెలింగ్



రణస్థలం, నవంబర్ 21 ప్రభాతవార్త

కళాశాలలు, జంక్షన్ వద్ద జులాయి తిరుగుతున్న కొంతమంది యువకులను జేఆర్ పురం పోలీసులు అదుపులోకి తీసుకొని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం యువకులను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.



అమరావతిలో ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ప్రివిలేజ్ కమిటీ సమావేశంలో సహచర మెంబర్లతో కలిసి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు.
ప్రభాతవార్త-పాతపట్నం

## సెల్ టవర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ అధికారులకు వినతి



రణస్థలం, నవంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రం జే ఆర్ పురం డబ్ల్యు ఎం ఈ చర్చ్ సమీపంలో జనావాసాల మధ్య ఎయిర్‌టెల్ సెల్ టవర్ ఏర్పాటును మండల కేంద్రం జే ఆర్ పురం 6వ వార్డు కాలనీ వాసులంతా వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉప తహసీల్దార్ దర్భముళ్ల నారాయణమూర్తి, డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్, రణస్థలం పంచాయతీ కార్యదర్శి మురళికి వినతి పత్రాలు అందించారు. జనావాసాల మధ్య సెల్ టవర్‌ను ఏర్పాటు చేస్తే తద్వారా వచ్చే రేడియేషన్ కారణంగా ప్రజలు ప్రాణాంతక వ్యాధులు బారిన పడే అవకాశం ఉందని అందువలన సెల్ టవర్‌ను ఏర్పాటు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఏడు కిలోల గంజాయితో ఇద్దరు అరెస్ట్



ఇచ్ఛాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త

స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో 7.120 కిలోల గంజాయితో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. ఆర్.సువాని గ్రామానికి చెందిన బాబూజీ సుబుద్ధి, కె.సువాని గ్రామానికి చెందిన మిథున్ బెహరాలు గంజాయిను మోటార్ బైక్‌పై తీసుకు వస్తుండగా టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు అరెస్ట్ చేసి గంజాయిని, బైక్‌ను సీజ్ చేసినట్లు చెప్పారు.

## శబరి కొండకు పయనమైన స్వాములు



కంచిలి, నవంబర్ 21 ప్రభాతవార్త

అయ్యప్ప స్వామి భక్తులు 41 రోజులు దీక్ష చేపట్టి శబరి కొండకు పయనమయ్యారు. శుక్రవారం ఉదయం 30 మంది స్వాములు ఇరుముడితో శరణు ఘోష చేస్తూ ఊరేగింపుగా శబరి కొండకు బయలుదేరారు. 41 రోజులు పాటు నియమనిష్టలతో దీక్ష చేపట్టి పూజలు చేసి అయ్యప్ప స్వామిని కొలిచారు.

## వేలంపాట ఖరారు కాకపోవడంతో వెనుదిరిగిన టెండర్‌దారులు



ఆమదాలవలస, నవంబర్ 21 (ప్రభాతవార్త)

ఆమదాలవలస మున్సిపాలిటీలో గతంలో పాడైపోయిన ఇనుము, వాహనాల యొక్క విడిభాగాలు టెండర్ వేయడానికి గతంలో మున్సిపల్ అధికారులు ప్రకటన వేశారు. మున్సిపల్ అధికారులే ప్రకటన విడుదల అయిందని వేలం పాటకి రావాలని వారికి తెలిసిన గుత్తేదారులకు సమాచారం ఇచ్చారు. శుక్రవారం కమిషనర్ రవి అధ్యక్షతన బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ టెండర్‌లో సుమారు 13 మంది వేలం పాటదారులు పాల్గొన్నారు. గుత్తేదారులందరూ సిండికేట్‌గా ఏర్పడి పాటని దక్కించుకోవాలని ఒక తాటిపై వచ్చారు. సుమారు ఐదు టన్నుల నుండి ఆరు టన్నుల వరకు ఉండే ముడి సరుకు (ఇనుము) మున్సిపల్ అధికారులు వేలం పాటలో దేవుడు పాట ఇంత అని ఖరారు చేయకపోవడంతో వేలంలో పాట పాడడానికి వచ్చిన గుత్తేదారులు తెల్ల మొఖం వేసుకొని వెనుదిరిగారు. కనీసం దేవుడు పాట కూడా నిర్ణయించకుండా వేలంపాటకు ఎందుకు రమ్మన్నారని అధికారులను ప్రశ్నించి వెనుదిరిగారు. విశాఖపట్నం నుండి వేలంపాట పాడడానికి 8 మంది వచ్చారు. అంత దూరం నుండి వచ్చినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని పాటదారులు అధికారులను విమర్శించుకుంటూ వెళ్లిపోయారు. రెండు పర్యాయాలు వాయిదా ప్రకటన విడుదల చేసినప్పటికీ, అధికారులు ముడి సరుకు అంచనా వేయకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ఎమ్మెల్యే కూన రవికుమార్ మున్సిపాలిటీపై దృష్టి పెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పచ్చదనం పరిశుభ్రతపై దృష్టి సారించండి



వీరఘట్టం, నవంబర్ 21 ప్రభాతవార్త

ప్రతి గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఆ దిశలోనే సంబంధిత శాఖ సిబ్బంది ముందుకు వెళ్లాలని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌డబ్ల్యుపిసిలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. మండలంలో వున్న 34 గ్రామ పంచాయతీలలో పని చేయుచున్న గ్రీన్ అంబాసిడర్లు మరియు గ్రీన్ గార్డుల ఇందుకు తగిన కృషి చేయాలని ఆయన సూచించారు ప్రతి గ్రామం పచ్చదనంతో మెరిసిపోవాలని అలాగే పరిశుభ్రతకు కేరాఫ్‌గా నిలవాలని అన్నారు. ఇందుకు ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది దృష్టి సారించాలని ఆయన చెబుతూ పరిసరాల పరిశుభ్రత విషయంలో వీరఘట్టం మండలం ముందంజలో ఉండాలని ఇందులో ఎటువంటి రాజీలేదని ఆయన స్పష్టం చేశారు. కార్యదర్శులు అంబాసిడర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ సాఫ్ట్ బాల్ దినోత్సవం



శ్రీకాకుళం, నవంబర్ 21 ప్రభాతవార్త

స్థానిక స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యాలయంలో జాతీయ సాఫ్ట్ బాల్ దినోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇందుకోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. మరో అతిథి నెహ్రూ యువక కేంద్రం కోఆర్డినేటర్ వెంకట ఉజ్వల్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిల్లాలో సాఫ్ట్ బాల్ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. క్రీడాకారుల కోసం త్వరలో సాఫ్ట్ బాల్ క్రీడా పరికరాలను అందజేస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ ఎంవి రమణ మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పీఏసీ చైర్మన్ కూన రవికుమార్ సహకారంతో రాష్ట్రంలో సాఫ్ట్ బాల్ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అసోసియేషన్ నాయకులు మెట్ట తిరుపతిరావు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బివి రమణ, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రాప్ మిత్రలను ఒక్క రోజు శిక్షణ

కోటబొమ్మాళి, నవంబర్ 21 ప్రభాతవార్త:

మండలంలోని అన్ని పంచాయతీల నుంచి వచ్చిన క్రాప్ మిత్రలు మరియు కమ్యూనిటి రిసోర్సు పర్సన్‌లకు శుక్రవారం ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ అన్నారు. చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం వద్ద నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో పచ్చని మరియు పరిశుభ్రమైన గ్రామాలు అనే అంశంపై శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. చెత్తసేకరణ, తడి, పొడి చెత్తను వేరువేరుగా ఇళ్ల వద్ద నుంచి సేకరించటం, చెత్తనుంచి సంపద తయారు కేంద్రాలలో వేయటం, చిన్నచిన్న కుంటల్లో తడి చెత్తనుంచి కంపోర్టు తయారీ, వర్మీ కంపోస్టు తయారీ పొడి చెత్త నుంచి వేరు చేసిన ప్లాస్టిక్ మరియు ఇతర వస్తువులు అమ్మకం ద్వారా ఆదాయం సమకూర్చుకోవటం వంటి అంశాలుపై శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు, క్లాప్ మిత్రలు, కమ్యూనిటి రిసోర్సు పర్సన్‌లు పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతుల గూర్చి రైతులకు శిక్షణ

కోటబొమ్మాళి, నవంబర్ 21 ప్రభాతవార్త:

మండలంలోని చిట్టివలస గ్రామంలో ఆత్మపథకంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం శ్రీకాకుళం వారి 2025-26 సీజన్‌లో రబీలో అపరాలు, వేరుశెనగ, మొక్కజొన్న పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు గూర్చి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే అవే పంటల్లో కలుపు యాజమాన్యం, ఎరువులు యాజమాన్యం పెరుగు, తెగులు యాజమాన్యం గూర్చి రైతులకు తెలియజేశారు. రైతులు యొక్క సాగు సమస్యలకు శాస్త్రవేత్తలు పరిష్కారం చెప్పారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఏడీవో కె.జగన్మోహన్‌రావు, కృషి విజ్ఞాన కేంద్రం ఆమదాలవలస శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్‌కుమార్, జిల్లా వనరులు కేంద్రం వ్యవసాయాధికారి వై.సురేష్, మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, వీఏఏ సత్యరాజు, శ్రావణి, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## పి.కొజ్జీరియా వద్ద కొత్త రైల్వే స్టేషన్, పాసింజర్ హాల్టులకు ప్రతిపాదనలు



కవిటి, నవంబర్ 21 ప్రభాతవార్త

పి.కొజ్జీరియా (గుడ్డి భద్ర) వద్ద ఈస్ట్ కోస్ట్ రైల్వే అధికారులు కొత్త స్టేషన్, పాసింజర్ హాల్టులు, ప్లాట్ ఫారంలు నిర్మించడానికి ప్రతిపాదనలకు ఖుర్దా డివిజన్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ అజయ్ కుమార్, ఐఓడబ్ల్యు (జేఈ) మహంతిలు పాల్గొన్నారు. ఈ ప్రాంతానికి ఒరిస్సా ఆంధ్ర సరిహద్దు గ్రామాలకు రైలు సౌకర్యం కోసం చీకటి ఎమ్మెల్యే మనోరంజన్ ధ్యాన సామంతరాయ్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ల సిఫార్సుల మేరకు ప్రతిపాదనలు తయారు చేసి ఇక్కడ ప్రజల, ప్రయాణికుల డిమాండ్ రైల్వే బోర్డుకి మంజూరు గూర్చి ప్రతిపాదనలు పంపుతారని శ్రీనివాస్ రౌళో, జెడ్ఆర్‌యుసిసి సభ్యులు తెలియజేశారు. స్థానిక సర్పంచ్ ఉప్పాడ నీలవేణి పద్మనాభం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై శిక్షణ



కవిటి, నవంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో జరుగు క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా, కవిటి పంచాయతీలో మండలంలో గల అందరూ క్లాప్ మిత్రలు పాల్గొని కవిటి గ్రామంలో అన్ని హేమ్లట్ గ్రామాల్లో క్లీనింగ్ కార్యక్రమంను నిర్వహించడం జరిగినది. అలాగే అందరూ క్లాప్ మిత్రలకు తడి చెత్త పొడి చెత్తను ఎలా వేరు చెయ్యలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద అవగాహన కల్పించడం జరిగినది. అలాగే తడి చెత్త పొడి చెత్తపై ఇంటి ఇంట కి వెళ్ళి అవగాహన కల్పించడం జరిగినది. ఎంపీడీవో ఎల్.త్రినాధ్ మాట్లాడుతూ చెత్త సేకరణలో క్లాప్ మిత్రలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగినది. అందరూ పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్స్, క్లాప్ మిత్రలు, డిప్యూటీ ఎంపిడిఓ వరప్రసాద్, ఏవోలు పాల్గొని వివిధ కార్యక్రమాలపైన అవగాహన కల్పించారు.

## ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి



రాజాం, నవంబర్ 21 ప్రభాతవార్త

రాజాం మండలం పెనుబాక సమీపంలో భర్త భార్యలిద్దరు కలిసి స్కూటీపై వెళుతుండగా టాక్టర్ ఢీకొని జోగివలస గ్రామానికి చెందిన జగదీశ్వరి అక్కడికక్కడే మృతి చెందింది. అది గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ అక్కడ నుంచి పరారయ్యారు. అకస్మాత్తుగా భార్య మృతి చెందడంతో భర్త ఇతర బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# శ్రీకాకుళం వార్త



## డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలకళాశాల ఆకస్మిక తనిఖీ



కంచిలి, నవంబర్ 21 ప్రభాతవార్త:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)ను ఏపీఈడబ్ల్యుఐడీసీ డైరెక్టర్ పి.ఎం.జె.బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ బి.శ్రీరాములు, ఏఈ ఎ.సునీల్, జిల్లా గురుకులాల సమన్వయాధికారిణి వై.యశోదలక్ష్మి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. శాశ్వత ప్రాతిపదికన వసతి నిర్మాణం కోసం ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. అర్థాంతరంగా ఆగిపోయిన తరగతి గదుల నిర్మాణాలను వేగవంతం చేయడానికి డీఈ, ఏఈలకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పిల్లల భోజనాలు పర్యవేక్షించి పిల్లలతో పాటు భోజనాలు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వాలీబాల్ కోర్టు నిర్మాణ పనులు, ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ పనులు పరిశీలించారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు చక్కని సూచనలను ఇస్తూ ప్రత్యేక తరగతుల నిర్వహణలో మరింత శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్కూల్ ప్రాంగణమంతా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు తెలిపారు.

## బోరుభద్రలో కార్తీక వనభోజనాలు



సంతబొమ్మాళి, నవంబర్ 21 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో కార్తీక మాసం పూర్తయిన సందర్భంగా పాడ్యమి రోజున భక్తులు వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు అందరూ కలసి సంఘటితంగా భారీస్థాయిలో అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. శ్రీరామ సేవాసంఘం, పాలపోలమ్మ వీధి వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వనభోజనాలలో గ్రామస్తులు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్ 35 వినతులు



సీతంపేట, నవంబర్ 21 ప్రభాతవార్త :

ఐటీడీఏ ఎస్సార్ శంకరం సమావేశ మందిరంలో ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించే ప్రజా గ్రీవెన్స్‌కు 35 వినతులు వచ్చినట్లు ఏపీవో వెంకట గణేష్. డిడి అన్నదొర తెలిపారు. భామిని మండలం చింతలగూడ గ్రామానికి చెందిన ఊయక బుచ్చిబాబు పవర్ టిల్లర్ మంజూరు చేయాలని, కొత్తూరు మండలం చీపురుపల్లి గ్రామానికి చెందిన సవర రవికుమార్ మేకల లోన్ మంజూరు చేయాలని, సీతంపేట మండలం వెంకటిగూడ గ్రామానికి చెందిన గిరిబాబు పౌల్ట్రీ యూనిట్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. సీతంపేట మండలం చీడిమానుగూడ గ్రామానికి చెందిన సవర సింహాచలం టాటా మ్యాజిక్ వాహనం మంజూరు చేయాలని, రామానగరం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు ఆటో లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కిల్లాడ గ్రామానికి చెందిన బాలచంద్ర నాటు కోళ్ల ఫారం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఐటీడీఏ ఉప వైద్యాధికారి డాక్టర్ విజయ పార్వతి. ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



ఇచ్ఛాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త

మండలం తేలుకుంచి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు బెండి గోవిందరావు, బత్తుల శివ, కూన రామస్వామి, బోడ రాజ్యలక్ష్మి, పి.సాయిరాం, చచ్చుబుడ్ల వెంకటరమణ, కొల్ల మల్లేష్‌లను మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావు, ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.

## సముద్ర తీరంపై హక్కులు కల్పించాలి

సంతబొమ్మాళి, నవంబర్ 21 ప్రభాతవార్త



సముద్రతీరంపై మత్స్యకారులకు హక్కులు కల్పించా లని ఫిష్ కాన్ రాష్ట్ర అధ్యక్షుడు సూరాడ రాజారావు అన్నారు. మండలం ఎం.సున్నాపల్లి సముద్ర తీరాన ఫిష్ కాన్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ కాలుష్య కోరల నుండి సముద్రాన్ని పరిరక్షించాలని, చేపల వృత్తికి ఆటంకం కలగకుండా విషవాయువులు సముద్రంలో కలవకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మత్స్యకారులకు ప్రమాద బీమా 20 లక్షల రూపాయల వరకు పొడిగించాలని, 45 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలం జగన్నాధపురంలో జట్టీని నిర్మించాలని కోరారు. అనంతరం మేళ తాళాలతో మురాటాలతో సముద్ర తీరానికి మత్స్యకార మహిళలు వచ్చి గంగమ్మ తల్లికి పూజలు చేసి తమ మొక్కులను చెల్లించుకున్నారు. మత్స్యకారులకు వేటకు వెళ్ళిన ప్రతిసారి మత్స్య సంపద సమృద్ధిగా దొరకాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. మత్స్యకార నాయకులు బైపిల్లి మోహన్ రావు, గంగ నరసింహమూర్తి, మైలపిల్లి గోవర్ధన్, చెక్క కుమార్, జి.అనంతరాజు, మోసా గిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు పేరిట మోసం చేసి డబ్బు తీసుకున్న కేసులో వ్యక్తి అరెస్ట్



పాతపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త:

ఒడిస్సా రాష్ట్రం గుమ్మ బ్లాకు జొల్ల గ్రామస్తుడైన గంట ప్రదీప్ అనే వ్యక్తికి సంబంధించిన ముగ్గురు వ్యక్తులకు ఉద్యోగాలు వేయిస్తానని వారి వద్ద నుండి ఒడిస్సా రాష్ట్రం ఉప్పలాడ గ్రామానికి చెందిన గుంపు మణి అనే ఆవిడ పాతపట్నం సహారా వీధిలో నివాసం ఉంటూ నాలుగు లక్షల యాభై వేల రూపాయలు తీసుకొని వాళ్లని మోసం చేసి నకిలీ జాయినింగ్ లెటర్స్ ఇవ్వగా ఈ విషయంపై బాధితులు ఇచ్చిన రిపోర్టు పైన పాతపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి గుంపు మణిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశ పెట్టినట్లు ఎస్ఐ కె.మధుసూదనరావు మీడియాకి తెలిపారు. ఈ విధంగా ఎవరైనా వ్యక్తులు ఉద్యోగాల పేరిట మరియు భూదందాల పేరిట మోసాలకు పాల్పడినట్లైతే వారి పైన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు.

## హెల్మెట్ ధరించండి... ప్రాణాలను కాపాడుకోండి

రాజాం, నవంబర్ 21 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాలు మేరకు రాజాం పట్టణంలో చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు ఆధ్వర్యంలో రాజాం పోలీసులు వినూత్న రీతిలో హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా బొబ్బిలి రోడ్డులో ఉన్న పోలిపల్లి పైడితల్లి దేవాలయం నుంచి అంబేద్కర్ కూడలి మీదుగా పాలకొండ రోడ్‌లో ఉన్న జిఎంఆర్ ఐటి కొరకు మరల అక్కడ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాఘవులు మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి అనే నినాదంతో ప్రజల్లో వెళ్లి వాళ్ళని చైతన్యపర్చడం కోసం ఈ ర్యాలీని నిర్వహించామని తెలిపారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికమై ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నెలకొంటున్నాయని చెప్పారు. ముఖ్యంగా యువత హెల్మెట్ వాడకం అలవాటు తప్పని సరిగా చేసుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలకు ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాఘవులతో పాటు పట్టణ సీఐ అశోక్ కుమార్, ఎస్సై రవి కిరణ్, మిగతా పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## మృతురాలిది హత్యగా కేసు నమోదు.....

### ఎస్ఐ నారాయణ స్వామి

సంతబొమ్మాళి, నవంబర్ 21,ప్రభాతవార్త

సంతబొమ్మాలి మండలం నౌపడలో గుర్తు తెలియని వివాహిత మృతి పై హత్యగా కేసు నమోదు చేసినట్లు నౌపడ ఎస్సై నారాయణస్వామి శుక్రవారం తెలిపారు. అనుమానితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. మృతురాలిది టెక్కలి మండలం కొండభీంపురం గ్రామానికి చెందిన దాసరి పుష్పలతగా గుర్తించారు. మృతికి గల కారణాలను తెలుసుకోవడానికి పోలీసులు మృతురాలు భర్త దాసరి బాలకృష్ణ అదుపులోకి తీసుకొని శుక్రవారం విచారణ చేస్తున్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో ఆరు నెలలుగా వేరుగా ఉంటున్నారు. గ్రామ పెద్దలు సమక్షంలో పలుమార్లు పంచాయతీలు జరిగాయి. ఈ తరుణంలో మృతురాలు పుష్పలతను భర్త బాలకృష్ణ హత్య చేశారని సమాచారం. అయితే అధికారికంగా పోలీసులు ప్రకటన చేయవలసి ఉంది. హత్య జరిగితే వీటిలో ఎంతమంది ప్రమేయం ఉన్నదన్నది తెలియవలసి ఉంది.